# ప్రధానమంత్రి
# జన్-ధన్ యోజన

ఆర్థిక సమ్మిళితత్వ జాతీయ ఉద్యమం

ఆర్థిక సేవల శాఖ
ఆర్థికమంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
www.financialservices.gov.in



దేశ ఆర్థిక వనరులను పేదల సంక్షేమానికి ఉపయోగించాలి.
మార్పు ఇక్కడి నుంచే మొదలవుతుంది.

**శ్రీ నరేంద్ర మోదీ**
భారతదేశ ప్రధానమంత్రి

# సందేశం



**ప్రధానమంత్రి జన్–ధన్ యోజన** పుస్తకాన్ని ఆవిష్కరించడం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది.

కలిసి పెరగడం – **"సబ్ కా సాథ్ సబ్ కా వికాస్"** మన అభివృద్ధి తాత్వికతకు కేంద్ర బిందువు. పట్టణ గ్రామీణ కుటుంబాలన్నిటికీ సులభంగా, సార్వత్రికంగా ఆర్థిక సేవలు అందించడానికి ఈ మిషన్ దోహదం చేస్తుంది. బ్యాంకింగు వ్యవస్థలోకి ప్రజలను చేర్చుకోలేకపోతే ఆధునిక ఆర్థిక వ్యవస్థ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రజలకు అందవు. ఈ మిషన్లో ప్రతివారికీ బ్యాంకు ఖాతా ఉంటుంది. దేశీయమైన రుపే డెబిట్ కార్డులుంటాయి. ఆర్థిక కార్యకలాపాలకు వారి సామాజిక భద్రతకు బీమా, పెన్షన్ సేవలు అందుబాటులో కొస్తాయి. ఈ మిషన్ సాంకేతిక నైపుణ్యం ఉపయోగించడం పైన బాగా దృష్టి పెట్టడమే కాకుండా ఇంతకుముందు చేసిన కృషి ద్వారా నేర్చుకొన్న విషయలను కూడా తనలో చేర్చుకొనడం నాకు సంతోషాన్నిస్తున్నది.

ఈ బృహత్తర కార్యాన్ని చేపట్టి, విశిష్టంగా కృషి చేస్తున్నందుకు ఆర్థిక మంత్రిగారిని, వారి బృందాన్ని నేను అభినందిస్తు న్నాను.

వారి ప్రయత్నం సఫలం కావాలని కోరుతూ...

**శ్రీ నరేంద్ర మోదీ**
భారత ప్రధానమంత్రి

22. ఆగస్టు 2014

# సందేశం



**ప్రధానమంత్రి జన్-ధన్ యోజనను** ఆర్థికంగా అందరినీ కలుపుకొనే జాతీయ కార్యక్రమంగా చేపట్టినందుకు సంతోషిస్తున్నాను. అందరికీ ఆర్థిక సేవలు అందించడం, ప్రత్యేకించి సమాజంలోని బలహీనవర్గాలు, స్త్రీలు, చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ, పట్టణ కార్మికులు అందరినీ ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 67 సంవత్సరాలు గడిచినా దేశంలో 2/3 వంతుల కుటుంబాలకు కూడా బ్యాంకింగు సేవలు అందుబాటులో లేవని గ్రహించి ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిన ఆవశ్యకతను గుర్తించడం జరిగింది. ఈ మిషన్ దేశంలోని గ్రామీణ, పట్టణ కుటుంబాలన్నిటికీ ఆర్థిక సేవలు అందించాలని తలపెట్టింది. 'రుపే' డెబిట్ కార్డుతో బ్యాంకు ఖాతా, క్రెడిట్ ఇవ్వడం, బీమా, పెన్షన్‌లు వెయ్యడం వంటి సేవలు అందిస్తుంది. సమ్మిళితం కాని వర్గాలను ఈ మిషన్ ఆర్థిక ప్రధాన స్రవంతిలోకి తేవడమే కాకుండా, వారికి ప్రభుత్వ సబ్సిడీ పథకాల ప్రయోజనాలను మరింత సమర్థవంతగా అందేలా చేస్తుంది.

ఈ మిషన్ ఉద్దేశ్యాలు నెరవేరడానికి బ్యాంకింగు, ఇతర ఆర్థిక సంస్థలు, ప్రయివేటు సేవలందించేవారు, వీటన్నిటినీ మించి పౌరుల సహకారం ఎంతో అవసరం. మనందరం కలిసి మన దేశంలోని బడుగులు, పేదల ఆర్థిక స్థాయిని మెరుగుపరచగలమని నేను విశ్వసిస్తున్నాను.

**శ్రీ అరుణ్ జైట్లీ**

ఆర్థిక, కార్పొరేటు వ్యవహారాలు, రక్షణ మంత్రి

# సందేశం



ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్-ధన్ యోజనలో క్రియాశీల పాత్ర నిర్వహించడం నాకు అత్యంత ఆనందాన్ని కలిగిస్తోంది. గౌరవనీయులైన ప్రధానమంత్రి చేపట్టిన ఆర్థిక సమ్మిళితత్వానికి సంబంధించిన జాతీయ ఉద్యమం ఇది.

సమ్మిళితాభివృద్ధికి ముఖ్యమైన ప్రాధాన్యతతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఆర్థిక సమ్మిళితత్వం. ప్రతి కుటుంబానికి కనీసం ఒక బ్యాంకు ఖాతాతో సార్వత్రికంగా బ్యాంకింగు సౌకర్యాలు అందించడం ఈ పథకం ముఖ్యోద్దేశం.

ఆర్థికాభివృద్ధి నిలకడగా ఉండడానికి సమ్మిళితాభివృద్ధి కీలకమని నేను ధృఢంగా విశ్వసిస్తున్నాను. దేశవ్యాప్తంగా సంపూర్ణ ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించడానికి ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఈ ప్రయత్నంలో మనం విజయం సాధిస్తామని నా నమ్మకం.

**శ్రీమతి నిర్మలా సీతారామన్**
వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి
ఆర్థిక కార్పొరేటు వ్యవహారాల ఉపమంత్రి

# ముందుమాట

సమ్మిళితాభివృద్ధికి ఆర్థిక సమ్మిళితత్వం దోహదం చేస్తుంది. కనుక ప్రభుత్వం దీనికి జాతీయ ప్రాధాన్యమిచ్చింది. ఆర్థిక సమ్మిళితత్వం వల్ల బీదలు తాము దాచుకున్న ధనాన్ని నియమితమైన ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురాగలుగుతారు. వడ్డీ వ్యాపారుల కోరల్లోంచి తమ కుటుంబాలను రక్షించుకొనడానికి, డబ్బు దాచుకొనడానికి వారికి ఒక మార్గం దొరుకుతుంది. సమాజంలో ఆర్థికాభివృద్ధి ప్రక్రియకు దూరంగా ఉన్న వారిని కలుపుకొని పోవడానికి భారతదేశంలో జరుగుతున్న ఈ ప్రయత్నాలు ఇప్పుడు కొత్తగా చేపట్టినవి కావు. భారత ప్రభుత్వం 2011లో చేపట్టిన ప్రచారోద్యమం ద్వారా 2000 మందికి పైగా జనాభా (2001 జనాభా లెక్కల ప్రకారం) ఉన్న 74,000 గ్రామాలకు బ్యాంకింగు సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.

ఇంతకుముందు చేపట్టిన కార్యక్రమం అందుబాటు, చేరిక (కవరేజ్)లలో పరిమిత దృష్టి కలిగినది. బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆన్‌లైన్‌లో నగదు తీసుకోగలగడం, సూక్ష్మరుణాలు పొందడం, బీమా, పింఛను వంటి సమగ్ర ఆర్థిక సమ్మిళితత్వ దృక్పథం కొరవడింది. ఈ ప్రచారోద్యమం 2000 మందికి పైగా జనాభా ఉన్న గ్రామాల్లోనే బ్యాంకు సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టింది. పూర్తిగా అన్ని ప్రాంతాలనూ లక్ష్యంగా పెట్టుకోలేదు. కుటుంబాలపై శ్రద్ధ పెట్టలేదు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రచారోద్యమం ముందుకు సాగలేకపోయింది. ఫలితంగా అనుకున్న ప్రయోజనాలు కలుగలేదు. చాలా ఎక్కువ ఖాతాలు లావాదేవీలు లేకుండా ఉండిపోయాయి. ఈ ఖాతాల్లో లావాదేవీలు జరిపేలా, వాటిని ఉపాధికి దోహదం చేసే ఆర్థిక కార్యక్రమాలకు సాధనాలుగా చేయడానికి సమగ్ర ప్రణాళిక అవసరం. అత్యవసరమైన ఈ పనికోసం 'ప్రధానమంత్రి జన్-ధన్ యోజన' అనే ముఖ్యమైన కార్యక్రమాన్ని మాన్యశ్రీ ప్రధానమంత్రి 2014 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రకటించారు. దేశంలోని అన్ని కుటుంబాలకు ఆర్థిక సమ్మిళితత్వం కల్పించే సమగ్రమైన, సమీకృత దృక్పథంతో కూడిన జాతీయ ఉద్యమం ఇది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి కనీసం ఒక బ్యాంకు ఖాతా ఉండేలా అందరికీ బ్యాంకింగు సేవలు అందుబాటులోకి వస్తాయి. ఆర్థిక అక్షరాస్యత, రుణాలు పొందే అవకాశం, బీమా, పింఛను సౌకర్యం లభిస్తాయి. అదనంగా లబ్ధిదారులకు 1 లక్ష రూపాయల ప్రమాద బీమా ఉండే రుపే డెబిట్ కార్డు లభిస్తుంది. ప్రభుత్వమిచ్చే అన్ని ప్రయోజనాలను (కేంద్రం/ రాష్ట్రం / స్థానిక సంస్థ) లబ్ధిదారుల ఖాతాలకు ఈ పథకం ద్వారా అందించే వీలుంటుంది. అంతేగాక కేంద్ర ప్రభుత్వ 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ' ('డిబిటి') పథకం కింద లబ్ధిదారుల ఖాతాలకు ప్రయోజనాలను నేరుగా జమ చేయడం జరుగుతుంది. కనెక్టివిటీ లేకపోవడం, ఆన్‌లైన్ లావాదేవీల సమస్యలు వంటి సాంకేతిక సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. టెలికాం ఆపరేటర్లు, వారి కేంద్రాలను క్యాష్ ఔట్ పాయింట్లలా ఈ పథకం కింద ఆర్థిక సమ్మిళితత్వం కోసం వాడుకోవాలని భావించడం జరిగింది. ఈ మిషన్ విధాన (Mission Mode) కార్యక్రమంలో ఈ దేశ యువతను కూడా భాగస్వాములను చేయాలని ప్రయత్నించడం జరుగుతూ ఉంది.

ఈ పథకానికి పూర్తిగా మద్దతునివ్వడమే కాకుండా ఈ పథకాన్ని మరింత అర్థవంతంగా, సమ్మిళితంగా చేసేందుకు తోడ్పడిన మాన్యశ్రీ ప్రధానమంత్రి గారికి మా కృతజ్ఞతలు. ఈ పథక రచనకు నిరంతర మార్గదర్శకత్వాన్ని, మద్దతును ఇచ్చిన మాన్యులు ఆర్థికమంత్రిగారికి మా కృతజ్ఞతలు. మాన్యులు ఆర్థికశాఖ ఉపమంత్రి గారికి ఈ పథకానికి తుది రూపునివ్వడంలోను, రాష్ట్రాల మద్దతు కూడగట్టడంలోను సహకరించినందుకు మా ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి క్రియాశీలకంగా సహకరించిన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖకు, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు, పోస్టల్ శాఖకు, కార్మిక మంత్రిత్వ శాఖకు, ఇతర మంత్రిత్వ శాఖలకు మా అభినందనలు. ఈ పథకాన్ని రూపొందించడానికి హృదయపూర్వకంగా సహకరించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ **(ఐబిఏ)** వివిధ బ్యాంకులు/ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీలకు, బీమా కంపెనీలకు మా కృతజ్ఞతలు తప్పనిసరిగా చెప్పాల్సి ఉంది. ఈ పథకం అమలుకు తమ సంపూర్ణ మద్దతునందించిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మా కృతజ్ఞతలు. చివరిగా, ముఖ్యంగా ఆర్థిక సేవల విభాగంలో పనిచేస్తున్న సంబంధిత అధికారులకు కొత్త ప్రభుత్వం కోరిన విధంగా కొత్త కార్యక్రమాన్ని రూపొందించడానికి అవిశ్రాంతంగా కృషి చేసినందుకు మా ధన్యవాదాలు. ఈ ప్రస్తుత పథకంలో కనిపించే ముఖ్యలక్షణమేమిటంటే దీనిని మిషన్ విధానంలో అమలు చేస్తారు. ఈ మిషన్ కోసం వెబ్ ఆధారిత పర్యవేక్షణ ఉపకరణాన్ని తయారుచేయడం జరిగింది.

ఈ పథకానికి తమ సూచనలు, సలహాలు ఇచ్చిన ప్రభుత్వ సభ్యులకు, వివిధ సంస్థల కార్యవర్గాలకు నా కృతజ్ఞతలు చెబుతున్నాను. ఈ పథకం పేరు, లోగో డిజైన్, టాగ్‌లైన్‌లను క్రౌడ్ సోర్సింగ్ (crowd sourcing) ద్వారా వచ్చిన సలహాల ఆధారంగా ఎంపిక చేశాం. లబ్ధిదారులందరి సహకారంతో, ఆర్థికంగా బలంగా, సుసంపన్న దేశంగా ఉండేందుకు కృషి చేయాలనే జాతీయ ఆశయాలను నెరవేర్చే దిశలో ఈ పథకాన్ని విజయవంతం చేస్తామని విశ్వసిస్తున్నాను.

**డా. గురుదయాళ్ సింగ్**

కార్యదర్శి

ఆర్థిక సేవా విభాగం

ఆర్థిక మంత్రిత్వ విభాగం

భారత ప్రభుత్వం



# విషయసూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పుటలు |
|---|---|---|---|
| | కార్యనిర్వాహక సారాంశం | | i |
| 1. | పరిచయం | | 1 |
| 2. | ఆర్థిక సమ్మిళితత్వం – నేపథ్యం | | 5 |
| 3. | ఆర్థిక సమ్మిళితత్వం : భారతదేశంలో ప్రస్తుత పరిస్థితి | | 7 |
| 4. | మిషన్ ప్రధాన లక్ష్యాలు (6 స్తంభాలు) | | 11 |
| 5. | ఆర్థిక సమ్మిళితత్వ ప్రణాళికకు కాలవ్యవధి | | 13 |
| 6. | లక్ష్యసాధనా వ్యూహం | | 15 |
| 7. | ప్రధానమంత్రి జన్–ధన్ యోజన (**పిఎంజెడివై**)ను మిషన్ విధానంలో అమలు చేయడం. | | |
| | 7.1. | నెట్‌వర్క్ విస్తరణ, భౌగోళికంగా అన్ని చోట్ల బ్యాంకులు ఉండేలా చూడటం | 17 |
| | 7.2. | ప్రతి వయోజనుడైన పౌరునికి మౌలిక పొదుపు ఖాతా తెరవడం | 20 |
| | 7.3. | ఆర్థిక సాక్షరత, రుణ సలహాలు (ఎఫ్ఎల్‌సిసి) – తగినన్ని ఆర్థిక సాక్షరతా కేంద్రాలు నెలకొల్పడం (ఎఫ్ఎల్‌సి) మరియు ఆర్థికంగా సమ్మిళితం కాని వారిలో ఆర్థిక అక్షరాస్యతను పెంచే యంత్రాంగాన్ని తయారుచేయడం | 23 |
| | 7.4. | రుణ హామీ నిధి | 25 |
| | 7.5. | లఘు బీమా పథకాలు | 26 |
| | 7.6. | అవ్యవస్థిత రంగ పింఛను పథకం | 27 |
| 8. | ఆర్థిక సమ్మిళితత్వంలో సాంకేతిక విజ్ఞానం పాత్ర | | 30 |
| 9. | పర్యవేక్షణకు పరిపాలనా వ్యవస్థ | | 36 |
| 10. | పర్యవేక్షణకు యంత్రాంగం / ఎంఐఎస్ | | 38 |
| 11. | ప్రసార మాధ్యమాలు, ప్రచారం | | 40 |
| 12. | మిషన్ అమలులో గుర్తించిన సవాళ్ళు | | 42 |
| 13. | ప్రధాన భాగస్వాముల పాత్ర | | 44 |
| 14. | ఆరంభోత్సవం | | 48 |
| 15. | అమలు చేసే కాలవ్యవధి | | 48 |

**అనుబంధం–1** 49
2000 పైగా జనాభా ఉన్న బ్యాంకులు లేని గ్రామాల్లో స్వాభిమాన్ ఉద్యమంలో భాగంగా బ్యాంకింగు సౌకర్యాలు కల్పించిన గ్రామాలు రాష్ట్రాల వారీగా

**అనుబంధం–2** 50
కుటుంబాలపై ఆర్థిక సమ్మిళితత్వ ప్రభావం

**అనుబంధం–3** 51
బ్యాంకు మిత్ర ఉన్న స్థానం నుంచి సేవలందించే విధానాన్ని చూపే బొమ్మ

**అనుబంధం–4** 52
దశల వారీగా బిజినెస్ కరస్పాండెంట్ల సేవల లక్ష్యం

**అనుబంధం–5**
31.05.2014 నాటికి కేటాయించిన గ్రామాలు, ఎస్ఎస్ఏలు, కుటుంబాలు 53

**అనుబంధం–6** 54
కేంద్ర రంగ / కేంద్ర ప్రాయోజిత పథకాల పట్టిక

**అనుబంధం–7**
బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్లు)కు ఆర్థిక సాయం అందించే పథకం 55

**అనుబంధం–8** 57
వ్యక్తుల ఆర్థిక సమ్మిళితత్వం, ఓవర్‌డ్రాఫ్టు ఖాతా తెరిచే దరఖాస్తు

**అనుబంధం–9** 59
మిషన్ విధాన ప్రణాళికలో ఆర్థిక సమ్మిళితత్వం పర్యవేక్షణకు, పని ప్రగతి పరిశీలనకు నియమితులైన ప్రభుత్వ రంగ బ్యాంకుల నోడల్ అధికారుల పేర్లు

* * *

# కార్య నిర్వాహక సారాంశం

**1. దేశంలో ఆర్థిక సమ్మిళితత్వం ప్రస్తుత స్థాయి:**

- ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించడానికి **ఆర్.బి.ఐ./** భారత ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టాయి – అవి బ్యాంకుల జాతీయీకరణ, బ్యాంకు శాఖల నెట్ వర్క్ విస్తరణ, సహకార మరియు ఆర్ఆర్బిల వ్యవస్థాపన & విస్తరణ, ప్రాధాన్యతారంగ రుణాలు ప్రవేశ పెట్టడం, లీడ్ బ్యాంక్ పథకం, స్వయం సహాయక సంఘాలు **(ఎస్హెచ్జిలు)** ఏర్పాటు చేయడం, **ఎస్.ఎల్.బి.సి.** రూపొందించిన విధంగా ఒక్కో రాష్ట్రానికి నిర్దిష్ట విధానంలో ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు అందించడం వంటివి.
- 2005-2006లో వార్షిక విధాన ప్రకటన మధ్య కాలిక సమీక్షలో ఆర్బిఐ, ఆర్థిక సమ్మిళితత్వానికి దోహదం చేసే విధంగా బ్యాంకులు తమ విధానాలు రూపొందించుకోవాలని చెప్పింది. బ్యాంకులు నగదు నిల్వ లేకుండాను, కనీస నగదు నిల్వతోను మౌలిక మైన **'నోఫ్రిల్స్'** ఖాతాను తెరిచే సదుపాయం కల్పించాలని, జనాభాలోని వర్గాలన్నిటికి అతి తక్కువ రుసుముతో ఖాతాలు అందుబాటులో ఉండేలా చేయాలని సూచించింది. అంతేకాకుండా, ఆర్థిక సేవలు గ్రామీణులు, పేదవర్గాల్లోని ఎక్కువమందిని చేర్చుకునే విధంగా విస్తరింపజేయాలని, మారుమూల ప్రాంతాలకు వెళ్ళాలని **ఆర్బిఐ** నొక్కి చెప్పింది.
- 2006లో మరింత ఆర్థిక సమ్మిళితత్వం, బ్యాంకింగు రంగాన్ని మరింత విస్తరించి అందుబాటులోకి తేవడం కోసం, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా బ్యాంకులు, ఎన్జీవోలు /ఎస్హెచ్జిల సేవలను వినియోగించుకొనే విధంగా నిర్ణయం తీసుకొన్నది. బిజినెస్ ఫెసిలిటేటర్ (వ్యాపార సదుపాయకర్త) మరియు బిజినెస్ కరస్పాండెంట్ మోడల్ (వ్యాపార కరస్పాండెంట్ నమూనా)ను ఉపయోగించి ఆర్థిక, బ్యాంకింగు సేవలను అందించాలని నిర్ణయించింది.



- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలోని 24.67 కోట్ల కుటుంబాలలో, 14.48కోట్ల కుటుంబాలకు (58.7%) బ్యాంకింగు సేవలు అందుబాటులో ఉన్నాయి. 16.78 కోట్ల గ్రామీణ కుటుంబాలలో 9.14 కోట్ల (54.46%) కుటుంబాలు బ్యాంకింగు సేవలను ఉపయోగించుకుంటున్నాయి. 7.89 కోట్ల పట్టణ కుటుంబాలలో 5.34 కోట్ల (67.8%) కుటుంబాలు బ్యాంకింగు సేవలను ఉపయోగించు కుంటున్నాయి.
- 2011లో బ్యాంకులు 2,000 మందికి (2001 జనాభా లెక్కల ప్రకారం) పైగా జనాభా ఉన్న 74,351 గ్రామాల్లో "స్వాభిమాన్" ప్రచారంలో భాగంగా బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా బ్యాంకింగు సౌకర్యాలను అందించాయి. అయితే ఈ కార్యక్రమం కొద్దిమందికే అందుబాటులోకి వచ్చింది. ప్రభావం కూడా అంతగా లేదు.
- ప్రస్తుతం (31.03.2014) దేశంలో బ్యాంకు శాఖల నెట్వర్క్ 1,15,082, ఎటిఎం నెట్వర్క్ 1,60,055 ఉంది. వీటిలో 43,962 శాఖలు, (38.2%), 23,334 ఎటిఎంలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంతేకాక, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు చెందిన బిజినెస్ కరస్పాండెంట్లు **(బిసిలు)** 1.4 లక్షల మంది గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. బిసిలు మౌలికమైన బ్యాంకింగు సేవలను అందించే ప్రతినిధులు అంటే బ్యాంకు ఖాతాలు తెరవడం, నగదు వెయ్యడం, తియ్యడం, నగదు బదిలీ, నిల్వ విచారణలు, చిన్న స్టేట్మెంట్లు ఇవ్వడం వంటి సేవలు అందిస్తారు.

అయితే క్షేత్రస్థాయి అనుభవం వీరిలో చాలామంది బిసిలు అంత ప్రయోజనాత్మకంగా లేరని తెలుపు తున్నది.

- ఆర్ఆర్‌బిలతో కలిసి ప్రభుత్వ రంగ బ్యాంకులు **(పిఎస్‌బిలు)** 31.05.2014 నాటికి తమకు కేటాయించిన 13.14 కోట్ల గ్రామీణ కుటుంబాలలో 7.22 కోట్ల కుటుంబాలకు సేవలందించగలిగాయి –(5.94 కోట్ల కుటుంబాలకు అందించలేక పోయాయి). ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో 6 కోట్ల కుటుంబాలకు, పట్టణ ప్రాంతాల్లో 1.5 కోట్ల కుటుంబాలకు సేవలందించ వలసి ఉంది.

**2. ప్రస్తుత లక్ష్యం :**

- దేశంలోని ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతాను ఏర్పాటు చెయ్యడం, బ్యాంకింగు మౌలిక సౌకర్యాలను అందుబాటులోకి తేవడం. అంటే (i) 'రుపే' డెబిట్ కార్డు మరియు మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యంతో బ్యాంకు ఖాతాను తెరవడం (ii) నగదు తియ్యడం, వెయ్యడం (iii) నగదు బదిలీ (iv) నగదు నిల్వ తెలుసుకొనడం & (v) మిని స్టేట్‌మెంటు తీసుకోవడం. ఆర్థిక సాక్షరతతోపాటు అందుబాటులో ఉన్న ఆర్థిక సేవలను పౌరులు గరిష్ఠంగా ఉపయోగించుకొనేలా నిర్ణీత కాలవ్యవధులను నిర్ణయించుకొని కాలక్రమంలో అందుబాటులోకి తేవడం. ఈ బ్యాంకింగు సేవలను అందించటానికి ప్రతి గ్రామానికీ 5 కి.మీ. దూరంలోపు బ్యాంకింగు ఔట్‌లెట్లు ఏర్పాటు చెయ్యడం. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం. ఖాతాను తెరవడానికి ఇ–కెవైసి, నగదు తీసుకొనడానికి, **యుఐడిఏఐ** డేటా ఆధారంగా బయోమెట్రిక్ ధ్రువీకరణతో నగదు తీసుకొనడానికి **ఎఇపిఎస్.**
- **పిఎస్‌బిలు, ఆర్ఆర్‌బి**ల సంఖ్యను కలిపి చూస్తే ఇంకా 5.92 కోట్ల గ్రామీణ కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందవలసి ఉంది. క్షేత్రస్థాయి డేటా కొన్ని సార్లు వ్యత్యాసంగా ఉంటుందని భావిస్తే ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో 6 కోట్ల కుటుంబాలకు సేవలు అందవలసి ఉంటుంది.
- ఒక కుటుంబానికి కనీసం ఒక ఖాతా అనుకుంటే, గ్రామాల్లో 6 కోట్ల ఖాతాలు తెరవాలి.
- అదనంగా పట్టణ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాలు లేని కుటుంబాలకు కూడా ఖాతాలు తెరవాల్సి ఉంటుంది. ఇవి 2011 జనాభా లెక్కల ప్రకారం 2.55 కోట్లు ఉన్నాయని అంచనా. అయితే, బ్యాంకు ఖాతాలు లేని కుటుంబాల ఖచ్చితమైన సంఖ్య అందుబాటులో లేదు. 1.5 కోట్లు ఉంటాయని అంచనా. అంటే పట్టణ ప్రాంతాల్లో 1.5 కోట్ల ఖాతాలు తెరవాలి.

**3. ప్రస్తుత ప్రణాళిక :**

అరు స్తంభాల ఆధారంగా సమగ్ర ఆర్థిక సమ్మిళితత్వం **(ఎఫ్ఐ)** సాధించడం ఇలా:

**మొదటి దశ (2014 ఆగస్టు 15 నుంచి 2015 ఆగస్టు 14 వరకు)**

- బ్యాంకింగు సౌకర్యాలు అందరికీ అందుబాటులోకి తేవడం
- మౌలికమైన బ్యాంకు ఖాతాల ద్వారా పొదుపులు, చెల్లింపుల సౌకర్యం మరియు 1 లక్ష రూపాయల ప్రమాద బీమాతో కూడిన 'రుపే' డెబిట్ కార్డు జారీచేయడం.
- ఆర్థిక సాక్షరతా కార్యక్రమం.

**రెండవ దశ (2015 ఆగస్టు 15 – 2018 ఆగస్టు 15)**

- పొదుపు, రుణ చరిత్ర సంతృప్తికరంగా ఉంటే ఆరు నెలల తరువాత రూ. 5,000/– వరకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం.
- ఓవర్ డ్రాఫ్టు ఖాతాలలో బకాయిలపై బ్యాంకులకు రక్షణ కొరకు అప్పు హామీ నిధి (Credit Guarantee Fund) ఏర్పాటు చెయ్యడం.
- లఘు బీమా పథకాలు
- స్వావలంబన్ వంటి అనియతరంగ పింఛను పథకాలు.
- అదనంగా, ఈ దశలో కొండప్రాంతాలు, గిరిజన మరియు సమస్యాత్మక ప్రాంతాలలో నివసించే కుటుంబాలకు సేవలందించే చర్యలు తీసుకొనడం, అంతేకాకుండా ఈ దశలో కుటుంబాలలో మిగిలిన పెద్దలు, విద్యార్థుల పేరున ఖాతాలు తెరవడం.
- దేశంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలను 1000–1500 కుటుంబాలతో సగటున 3–4 గ్రామాలకు విస్తరించిన 'ఉప సేవా ప్రాంతాలు' (సబ్ సర్వీసు ఏరియా / **ఎస్ఎస్ఏలు**)గా గుర్తించాలని

నిర్ణయించారు. ఈ ప్రక్రియలో ఈశాన్యరాష్ట్రాలు, కొండ ప్రాంతాలకు కొన్ని సడలింపులుంటాయి.

- స్వాభిమాన్ కార్యక్రమంలో భాగంగా బిజినెస్ కరస్పాండెంట్లు పనిచేస్తున్న 2000కు పైగా జనాభా ఉన్న 74,000 గ్రామాల్లోని సేవా కేంద్రాలను 1+1/1+2 సిబ్బందితో రాబోయే మూడు నుంచి అయిదేళ్ళలో పూర్తిస్థాయి శాఖలుగా ఏర్పాటు చెయ్యాలని ప్రతిపాదించారు.
- ప్రతి బ్యాంకు సబ్ సర్వీసు ఏరియా (ఉప సేవా ప్రాంతం)కు బ్యాంకింగ్ సేవలందేలా దేశంలో ఉన్న 6 లక్షల గ్రామాలను గుర్తించి కనీసం ఒక్కోదానికి నిర్దిష్ట ప్రదేశంలో 1000 నుంచి 1500 కుటుంబాలకు ఒక బ్యాంకింగు ఔట్‌లెట్‌ను ఏర్పరచాలి. బ్యాంకు శాఖల ద్వారా ప్రత్యక్ష సేవలు మరియు ఇతర బ్యాంకింగ్ సాధనాల ద్వారా అన్ని ఎస్.ఎస్.ఎ. లకు బ్యాంకింగ్ సౌకర్యం కల్పించాలి.

శాఖా బ్యాంకింగు అంటే సాంప్రదాయిక పూర్తి స్థాయి శాఖలు. శాఖా రహిత బ్యాంకింగులో నిర్దిష్ట ప్రదేశంలో కరస్పాండెంటు ఏజెంట్లు ఉంటారు. వీరు మౌలిక మైన బ్యాంకింగు సేవలను అందించే బ్యాంకు ప్రతినిధులు.

- ఇప్పుడున్న బ్యాంకింగు మౌలిక వసతులను వినియోగించుకుంటూ, వాటిని అన్ని కుటుంబాలకు వర్తించేలా విస్తరింపజేయడం. ఇప్పుడున్న బ్యాంకింగు నెట్‌వర్క్‌తో ఖాతాలు లేని గ్రామీణ, పట్టణ కుటుంబాల కన్నిటికీ బ్యాంకు ఖాతాలు తెరవడమే కాక, మొదటి దశలో అదనంగా 50,000 మంది బిజినెస్ కరస్పాండెంట్లను (**బిసిలు**) నియమించుకొనడం, 7,000 బ్యాంకు శాఖలకు పైగా ఏర్పాటు చేయడం, 20,000 కొత్త **ఏటిఎం**లను ఏర్పాటు చేయడం చేస్తుంది.
- గతంలో చాలా ఖాతాల్లో లావాదేవీలు లేకుండా



ఉండిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని, బ్యాంకులకు ఎక్కువ ఖర్చు కాకుండా, లబ్ధిదారులకుప్రయోజనం సమకూరేలా సమగ్ర ప్రణాళిక అవసరం.

- కేంద్ర/ రాష్ట్ర / స్థానిక ప్రభుత్వ సంస్థలు ఇచ్చే అన్ని రకాల ప్రయోజనాలను లబ్ధిదారుల ప్రాథమిక బ్యాంకు ఖాతాలలో జమచేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ' (డిబిటి) పథకాన్ని "డిబిటి–ఎల్పిజి" పథకంతో సహా పునః ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ (MORD, GOI) ప్రాయోజితం చేసిన **ఎంజిఎన్ఆర్ఇజిఎస్**ను కూడా నేరుగా 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ' పథకంలో చేర్చడం జరగవచ్చు.
- కష్టసాధ్యమైన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, మొదటి దశలో, ప్రణాళిక 2014 ఆగస్టు 15 నుంచి మొదలు పెట్టి మొదటి సంవత్సరంలో మొదటి మూడు ప్రధానాంశాలపై ప్రణాళిక దృష్టి కేంద్రీక రిస్తుంది.
- టెలికం కనెక్టివిటీకి ఉన్న పరిమితుల దృష్ట్యా అదనంగా 50,000 **బిసి**లను ఏర్పాటు చేయాలనే లక్ష్యం పూర్తి చేయడం సవాలుతో కూడుకున్నది.
- ఈ ప్రణాళికను విజయవంతం చేయడానికి, దశల వారీగా, రాష్ట్రాల వారీగా బ్యాంకులకు 2014 ఆగస్టు 15 నుంచి 2015 ఆగస్టు 14 వరకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది.
- మౌలిక బ్యాంకింగు సేవలకు తగినంత డిమాండు సాధించుటకు **బిసి కేంద్రాలలో అనేక బ్యాంకింగు సేవలు అందిస్తూ 'రుపే' కార్డులను** అందుబాటులోకి తీసుకువచ్చే 'బిజినెస్ కరస్పాండెంట్' నమూనాకు విస్తృతస్థాయి అవగాహన కల్పించడం అవసరం. బ్యాంకులతో సంప్రదించి దీనికోసం ఒక ప్రసార మాధ్యమ ప్రణాళిక తయారుచేయబడుతున్నది.
- ఈ ప్రణాళికను ఆచరణలో పెట్టటానికి ఒక ప్రాజెక్టు మేనేజ్మెంట్ కన్సల్టెంటునుగాని, సమూహాన్నిగాని ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- ఈ కార్యక్రమాన్ని ఒకే సమయంలో జాతీయ స్థాయిలో ఢిల్లీలోను, రాష్ట్ర రాజధానులన్నిటిలోను, జిల్లా ముఖ్య పట్టణాలలోను అమలు చేయాలని ప్రతిపాదించడం జరిగింది.
- ప్రగతిని నివేదించడానికి / పర్యవేక్షణకు ఒక వెబ్ –పోర్టల్ను ఏర్పాటు చేస్తారు.
- వివిధ భాగస్వాములైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధిత విభాగాలు, **ఆర్బిఐ, నాబార్డ్, ఎన్పిసిఐ, యుఐడిఎఐ** మొదలైన అందరికీ వారు నిర్వహించ వలసిన పాత్రను సూచించడం జరిగింది.
- గ్రామీణప్రాంతాల్లో 'గ్రామ డాక్ సేవక్'లను బిజినెస్ కరస్పాండెంట్లుగా నియమిస్తారు.
- కనెక్టివిటీ లేకపోవడం లేదా కనెక్టివిటీలో సమస్యలు లేకుండా చూడాలని టెలికాం శాఖను కోరడమైంది. దేశంలో జనావాసం ఉన్న 5.93 లక్షల గ్రామాల్లో (2011 జనాభా లెక్కలు) 50,000 గ్రామాలకు టెలిఫోను సేవలు అందుబాటులో లేవని టెలికాం శాఖ తెలిపింది.
- ఇటీవల కొన్నాళ్ళ కిందట బ్యాంకులు **సిబిఎస్**ను ఉపయోగించుతూ సాంకేతికంగా మెరుగుపడ్డాయి. ఎలక్ట్రానిక్ చెల్లింపు, నెఫ్ట్ (NEFT) **ఆర్టిజిఎస్,** మొబైల్ బ్యాంకింగు, ఇంటర్నెట్, **ఐఎంపిఎస్** మొదలగు సౌకర్యాలు కల్పించాయి. ఆధార్ వచ్చిన తర్వాత ఇ–కెవైసి ద్వారా ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా చెల్లింపు (AEPS), సూక్ష్మ– **ఎటిఎం**లు, **యుఐడిఎఐ** డేటాబేస్లోని బయోమెట్రిక్ ఆనవాళ్ళ ఆధారంతో వినియోగదారుని గుర్తించి, ఆధార్ ఆధారిత రుణ వితరణ చేయడం వంటి సౌకర్యాలు అందుబాటులోకొచ్చాయి. అదేవిధంగా **ఎన్పిసిఐ** కొత్త సేవలను అందిస్తోంది. **యుఎస్ఎస్డి** ఆధారిత మొబైల్ బ్యాంకింగు, **ఐఎంపిఎస్** మొదలైనవి. వీటికి ఆర్థిక సమ్మిళితత్వ ప్రయత్నాన్ని సాకారం చేసే శక్తి ఉంది. ఇప్పటివరకు సమ్మిళితం కాని వర్గాలకు ఈ సేవలను ఉపయోగించి నిర్దిష్ట కాలవ్యవధిలో సమ్మిళితం చేయుటపై దృష్టి సారిస్తారు.
- ప్రస్తుత ప్రణాళిక గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సంపూర్ణ దృక్పథాన్ని వ్యక్తీకరిస్తోంది. భారతదేశ పౌరులందరికీ ఆర్థిక భద్రత కలిగేలా అనేక ఆర్థిక సేవలను అందించాలని ఈ విధానం తలపెడుతోంది. దృక్పథంలో వచ్చిన మార్పును పక్కన ఇచ్చాం.

## గత ప్రచారం నుంచి నేర్చుకొని దృక్పథాన్ని మార్చుకొనడం

| క్ర.సం. | ఇంతకుముందున్న దృక్పథం (స్వాభిమాన్) | కొత్త దృక్పథం |
|---|---|---|
| 1. | 2000 మందికి పైగా జనాభా ఉన్న గ్రామాలకు వర్తించేది. అందువల్ల పరిమితమైన భౌగోళిక ప్రాంతానికి వర్తింపు. | కుటుంబాలపై దృష్టి; దేశమంతటికీ వర్తించేలా ఉప సేవా ప్రాంతం **(ఎస్ఎస్ఎ)** |
| 2. | గ్రామాలకు మాత్రమే | గ్రామాలు, పట్టణాలు రెండింటికీ |
| 3. | నిర్దిష్ట దినాలలోనే బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు) వస్తారు. | 1000–1500 కుటుంబాలున్న **ఎస్ఎస్ఎ**లో నిర్దిష్ట ప్రదేశంలో బ్యాంకు మిత్ర ఉంటారు (సగటున 3 నుంచి 4 గ్రామాలు). ఇతర గ్రామాలను నిర్దిష్ట దినాలలో సందర్శిస్తారు. |
| 4. | ఆఫ్‌లైన్ ఖాతాలు తెరవడం సేవల విక్రయదారులతో సాంకేతిక ప్రతిష్టంభన | బ్యాంకు **సిబిఎస్**లో ఆన్‌లైన్ ఖాతాలు మాత్రమే |
| 5. | ఖాతాలు తెరవడం పైనే దృష్టి. ఖాతాలు పెద్దసంఖ్యలో లావాదేవీలు లేకుండా ఉండిపోయాయి. | ఖాతాలు తెరిచే ప్రక్రియను **డిబిటి**, రుణాలు, బీమా, పింఛనుతో సమీకృతం చెయ్యడం |
| 6. | ఇతర విధాలుగా ఖాతాలను ఉపయోగించలేరు | రుపే డెబిట్ కార్డు, **ఎఇపిఎస్**ల కోసం ఉపయోగించుకోవచ్చు |
| 7. | మొబైల్ బ్యాంకింగు ఉపయోగించడం కుదరదు. | మొబైల్ వాలెట్, **యుఎస్ఎస్‌డి** ఆధారిత మొబైల్ బ్యాంకింగునుపయోగించుకొనవచ్చు. |
| 8. | క్లిష్టమైన 'కెవైసి' నిబంధనలు | **ఆర్‌బిఐ** మార్గదర్శకాల ప్రకారం సరళీకృతమైన కెవైసి / ఇ–కెవైసి. |
| 9. | బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) పారితోషికంపై మార్గదర్శకాలు లేవు. బ్యాంకులు అతి తక్కువ ఖర్చయ్యే కార్పొరేటు **బిసి**ల విధానం అవలంబించాయి | బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) కనీస పారితోషికం రూ. 5,000/– (నిర్ధారితం+ మార్పులుండవచ్చు) |
| 10. | ఇటీవల **ఆర్‌బిఐ** చేసిన అధ్యయనంలో 47% బ్యాంకుమిత్రలు ఎక్కడున్నారో తెలియదు. | బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు)ను నిలకడగా కొనసాగించడం కీలకంగా గుర్తించడం జరిగింది. |
| 11. | పర్యవేక్షణ బ్యాంకులకు వదిలివెయ్యడం జరిగింది. | మిషన్ విధానంలో జరిగే ఆర్థిక సమ్మిళితత్వ ప్రచారంలో కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పర్యవేక్షణ యంత్రాంగం ఉంటుంది. |
| 12. | ఆర్థిక సాక్షరతపై దృష్టి కేంద్రీకరించలేదు. | గ్రామీణ బ్యాంకు శాఖలకు అంకితభావంతో పనిచేసే ఆర్థిక సాక్షరతా విభాగాలు |
| 13. | రాష్ట్రాలు / జిల్లాలు క్రియాశీలకంగా పాల్గొనలేదు | రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తారు. |
| 14. | కార్యక్రమానికిగాని, బ్యాంకు మిత్రకు (బిజినెస్ కరస్పాండెంట్) గాని బ్రాండు ప్రదర్శనీయత లేదు. | కార్యక్రమానికి, బ్యాంక్ మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)కు బ్రాండు ప్రదర్శనీయత ప్రతిపాదించబడింది. |
| 15. | రుణ సౌకర్యాల ఏర్పాటును ప్రోత్సహించలేదు | ఖాతాను సంతృప్తికరంగా ఉపయోగించుకున్నపుడు / ఆరు నెలల రుణ చరిత్రను చూసి ఓవర్‌డ్రాఫ్ట్ (OD) పరిమితి |
| 16. | ఇబ్బందులు తీర్చే యంత్రాంగం లేదు. | సంబంధిత రాష్ట్రాల్లో **ఎస్ఎల్‌బిసి** స్థాయిలో ఇబ్బందులు తీర్చడం |



# పరిచయం

ప్రాథమికమైన పొదుపు ఖాతా, ఆర్థిక సేవలు అందుబాటులో లేని బలహీనవర్గాలకు, తక్కువ ఆదాయ వర్గాలకు అవసరం మేరకు రుణం, నగదు చెల్లింపు సౌకర్యం, బీమా, పింఛను వంటి వివిధ ఆర్థిక సేవలను అందుబాటులోకి తేవడం ప్రధానమంత్రి జన్–ధన్ యోజన **(పిఎంజెడివై)** లక్ష్యం.

సాంకేతిక నైపుణ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటేనే తక్కువ ఖర్చుతో మూలాలకు వెళ్ళి పనిచేయడం సాధ్యం.

మాన్యశ్రీ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీగారు 2014 ఆగస్టు 15వ తేదీన **"ప్రధానమంత్రి జన్-ధన్ యోజన" (పిఎంజెడివై)**" పథకాన్ని ప్రకటించారు. ఇది ఆర్థిక సమ్మిళితత్వానికి ఉద్దేశించిన జాతీయ మిషన్. ఈ లక్ష్యం బృహత్తరమైంది, జాతీయ ప్రాధాన్యం కలిగింది.

ఈ జాతీయ మిషన్ దేశంలోని అన్ని కుటుంబాలకు బ్యాంకింగు సౌకర్యాలు అందించే లక్ష్యంతోను, ప్రతి కుటుంబానికి ఒక బ్యాంకు ఖాతా తెరవడం లక్ష్యంగా చేసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలనే బృహత్తర ఆశయం కలిగినది. ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన స్రవంతికి దూరంగా ఉన్న ప్రజలను దానిలో చేర్చడం ముఖ్యమని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

ప్రధానమంత్రి జన్-ధన్ యోజనను దేశవ్యాప్తంగా ఒకే సమయంలో 2014 ఆగస్టు 28వ తేదీన ఆరంభించడం జరుగుతుంది. లాంఛనంగా దీనిని ఢిల్లీలో ఆరంభిస్తారు. రాష్ట్రస్థాయి, జిల్లా, ఉప-జిల్లా స్థాయిలలో కూడా అదే సమయంలో ఆరంభిస్తారు. శాఖాస్థాయిలో శిబిరాలను కూడా నిర్వహిస్తారు. "సబ్ కా సాథ్ సబ్ కా వికాస్" (అందరి సహకారంతో అందరి వికాసం) అనే ప్రధానమైన అభివృద్ధి తాత్త్వికత ప్రధానమంత్రి జన్-ధన్ యోజనకు మూలం.

బ్యాంకు ఖాతా ఉంటే బ్యాంకింగు, రుణ సౌకర్యాలు ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటాయి. దీనివల్ల వారు వడ్డీ వ్యాపారుల చేతిలో బందీలు కారు, అత్యవసరమైన ఆర్థిక సంక్షోభాలుండవు, మరీ ముఖ్యంగా పలు ఆర్థిక సేవల నుంచి ప్రయోజనం పొందగలుగుతారు. మొదటి దశలో, ప్రతి ఖాతాదారుకు రుపే డెబిట్ కార్డు, ₹1,00,000/-లకు ప్రమాద బీమా లభిస్తుంది. తరువాత వారికి బీమా, పింఛను సేవలు లభిస్తాయి. 7.50 కోట్ల కుటుంబాలకు పైగా నమోదు చేసి, వారికి ఖాతాలు తెరవాల్సిన అవసరం ఉంది.

గతంలో భారత ప్రభుత్వం ఆర్థిక సమ్మిళితత్వం కోసం డా. సి. రంగరాజన్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ 2008 ఆరంభంలో తన నివేదికను పూర్తి చేసింది. ఈ నివేదిక ప్రవేశికను చూస్తే, ఆర్థిక సమ్మిళితత్వాన్ని సామాజిక పరివర్తనకు ఉపకరణంగా కమిటీ వ్యాఖ్యానించిందని తెలుస్తుంది. "సమ్మిళితాభివృద్ధికి బీదలకు, బలహీనవర్గాలకు, ఆర్థికమైన అందుబాటు అత్యవసరం. వాస్తవానికి బలహీనవర్గాలకు ఆర్థికంగా వెసులుబాటు ఏర్పాటు చేయడం అంటే ఒక రకంగా సాధికారత కలిగించడమే. తక్కువ ఆదాయం కలిగిన వారికి, అవకాశాలు లేని వర్గాల వారికి అందుబాటు ధరలో ఆర్థిక సేవలు అందించడం ఆర్థిక సమ్మిళితత్వం. వివిధ ఆర్థిక సేవలలో రుణం, పొదుపు, బీమా, నగదు చెల్లింపు సౌకర్యాలుంటాయి. తక్కువ ఆదాయ వర్గాల వారిని నియమితమైన ఆర్థిక వ్యవస్థలో కలుపుకొనే విధంగా దాని కార్యకలాపాల పరిధిని విస్తరింపజేయడమే ఆర్థిక సమ్మిళితత్వం ఉద్దేశ్యం. రుణాల స్థాయి పెంచుతూ పేదలు ఒకస్థాయి నుంచి మరోస్థాయికి ఎదుగుతూ బీదరికం నుంచి బయటపడేలా చేయడమే దీని ఉద్దేశ్యం".

భారతదేశంలో, జనాభాలోని కొందరికి దైనందిన బ్యాంకింగు సౌకర్యాలు మరియు పోర్ట్‌ఫోలియో కౌన్సిలింగ్‌తో సహా అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండగా మరి కొంతమంది అవకాశాలు లేనివారికి, తక్కువ ఆదాయ వర్గాల వారికి మౌలిక ఆర్థిక సేవలు పూర్తిగా అందడం లేదు. సమాజంలోని ఎక్కువ మందికి ఆర్థిక సేవలు అందుబాటులో లేకపోతే అది దేశ ఆర్థికాభివృద్ధిని కుంటుపరుస్తుంది. అందువలనే ఆర్థిక సమ్మిళితత్వంపై ప్రపంచమంతా శ్రద్ధ పెడుతోంది. స్వీడన్, ఫ్రాన్స్‌లలో తమ వద్దకు వచ్చిన వారందరికీ చట్టపరంగా బ్యాంకులు తప్పనిసరిగా ఖాతాలు తెరవాల్సిందే. కెనడాలో కెనడా దేశస్థులందరికీ ఖాతాలో కనీస నిల్వ లేకుండా, ఉపాధి / రుణ చరిత్రతో సంబంధం లేకుండా బ్యాంకులో ఖాతాలు తెరవనివ్వాలని చట్టం చెబుతోంది. అమెరికాలో కమ్యూనిటీ రీఇన్వెస్ట్‌మెంట్ చట్టం (1977) డిపాజిటరీ సంస్థలు అవి పనిచేసే చోట తక్కువ మరియు మామూలు ఆదాయ వర్గాలకు, భద్రమైన, పటిష్టమైన లావాదేవీలు నిరంతరంగా ఉంటే గనుక కమ్యూనిటీ రుణావసరాలను తీర్చాలని ప్రోత్సహించడానికి ఉద్దేశించింది.

భారతదేశంలో బ్యాంకింగు పరిశ్రమ నలువైపులా విస్తరించింది కానీ గ్రామీణ ప్రాంతాల్లో అవసరానికి తగినట్టుగా బ్యాంకు శాఖల ఏర్పాటు జరగలేదు.

బ్యాంకుల జాతీయీకరణ జరిగి దశాబ్దాలు గడిచినా, 'ఉన్నతవర్గాల కోసం బ్యాంకింగు' నుంచి 'సామాన్య ప్రజల కోసం బ్యాంకింగు' వైపు దృష్టి మరల్చాల్సి వచ్చినా, ఇంకా మనం గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ మురికి వాడల్లో వడ్డీ వ్యాపారులు బీదలను దోపిడీ చేయడం చూస్తూనే ఉన్నాం. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత జరుగుతున్న అభివృద్ధి ప్రక్రియలో బీదలను చేర్చకుండా దేశం ముందుకు సాగడం కష్టం. బీదల ఆర్థిక సమ్మిళితత్వం వారిని సామాజిక ప్రగతి పథంలోనికి తేవడానికి తోడ్పడడమే కాక, సమ్మిళితాభివృద్ధిలో పాలు పంచుకొనే అవకాశాన్ని ఆర్థిక సంస్థలకు అందిస్తుంది.

భారతదేశంలోను, విదేశాల్లోను కలిగిన అనుభవాల దృష్ట్యా చూస్తే సాంప్రదాయిక బ్యాంకులు బీదలకు ఆర్థిక సేవలందించడానికి సతమతమయ్యాయి. ఈ వాస్తవాన్ని గుర్తించి బ్రెజిల్, ఇండొనేషియా, మలేషియా, మెక్సికో మొదలైనవి బ్యాంకులు కాని సంస్థలకు చెల్లింపులకు, నగదు వెయ్యడం, నగదు తియ్యడం వంటి సేవలకు అనుమతి నిచ్చాయి.

అదేవిధంగా భారతదేశంలో కూడా ఆర్థిక సమీకృత సాధనలో సంస్థల మధ్య పోటీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి.

డిజిటల్ ఆర్థిక సమ్మిళితత్వ సాధనకు అనువైన పరిస్థితులు కల్పించగల పలు కీలక వనరులు భారతదేశంలో ఉన్నాయి.

- ఇ-కుబేర్ (ఆర్‌బిఐకున్న ప్రధాన బ్యాంకింగు టెక్నాలజీ)కి అనుసంధానించబడి ఉన్న బలమైన బ్యాంకింగు నెట్‌వర్క్ (1,15,000 శాఖలు) ఇప్పుడు బ్యాంకులు లేని గ్రామీణ ప్రాంతాలకు వ్యాపిస్తోంది.
- దేశవ్యాప్తంగా నగదు తీయడం / నగదు వెయ్యడం సులభంగా చేయగలిగే ఇండియా పోస్ట్ (1,55,000 ఔట్‌లెట్లు), **పిఒఎస్, ఎటిఎం** టెర్మినల్స్ ఉన్నాయి.
- దేశవ్యాప్తంగా 886 మిలియన్ల మొబైల్ కనెక్షన్లు, 72% మొబైల్ అందుబాటులో ఉన్న టెలికాం నెట్‌వర్క్ ఉంది.
- కంప్యూటర్ ఆధారిత సేవలనందించే బలమైన నెట్‌వర్క్ కలిగిన **ఐటి**శాఖ పెట్టిన కామన్ సర్వీస్ సెంటర్లు **(సిఎస్‌సి)** ఉన్నాయి.
- ఇంటర్ మొబైల్ చెల్లింపుల సేవ / తక్షణ చెల్లింపు వ్యవస్థ **(ఐఎంపిఎస్)**లతో కూడిన బలమైన జాతీయ చెల్లింపుల వనరుల ద్వారా మొబైల్ ఫోనుల నుంచే నిధులు బదిలీ చేయవచ్చు.
- **ప్రపంచ శ్రేణి 'ఐడి'** వ్యవస్థను పెద్దస్థాయిలో ఎక్కువమందికి (650 మిలియన్లు) ఏర్పాటు చేయడం. నెలకు 30 మిలియన్ల పౌరులకు దీనిని విస్తరింపజేయడం.



# ఆర్థిక సమ్మిళితత్వం – నేపథ్యం

## 2. ఆర్థిక సమ్మిళితత్వం – నేపథ్యం

భారతదేశంలో సమాజంలో ఆర్థికంగా నియత ఆర్థిక వ్యవస్థలో చేరని వర్గాలను దీనిలో చేర్చుకోడానికి చేసే ప్రయత్నాలు కొత్తవి కావు. 2005లో మొదటిసారిగా భారత రిజర్వు బ్యాంకు ఈ దృక్పథాన్ని వ్యక్తీకరించింది. శాఖలు లేని బ్యాంకింగును బ్యాంకు మిత్ర అనే బ్యాంకు ఏజెంట్ల (బిజినెస్ కరస్పాండెంట్లు) ద్వారా 2006లో ఆరంభించారు. 2011లో భారత ప్రభుత్వం "స్వాభిమాన్" ఉద్యమం చేపట్టి 2000 మంది జనాభాకు పైగా ఉన్న (2001 జనాభా లెక్కల ప్రకారం) 74,000 గ్రామాల్లో బ్యాంకింగు సౌకర్యాలు కల్పించాలని తలపెట్టింది. రాష్ట్రాల వారీగా ఈ ఉద్యమం కింద సేవలందించిన గ్రామాల సంఖ్య అనుబంధం-1లో ఉంది.

### ఈ ఉద్యమం ద్వారా తెలిసిన విషయాలు

- ఈ ప్రయత్నాలను **పిఎంజెడివై**లోని వివిధ కోణాలకు అంటే సూక్ష్మరుణం, బీమా, పింఛను మొదలైన వాటికి వర్తించేలా చెయ్యాలి.
- ఈ ఉద్యమం 2000 మందికి పైగా జనాభా ఉన్న గ్రామాల్లోనే బ్యాంకింగు ఔట్‌లెట్లను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. మొత్తం భౌగోళిక ప్రాంతాలను పరిగణనలోనికి తీసుకోలేదు.
- గ్రామాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు కాని కుటుంబాలు కాదు.
- బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) పారితోషికం చాలా తక్కువ.
- **మొబైల్ బిసి** పై ఆధారపడడం, నమ్మడం ఎక్కువగా జరగలేదు. చాలామంది **బిసిలు** **ఆఫ్-లైన్**లో పనిచేయడంతో ఒక వినియోగదారుడు ఒక బిసి వద్దకే వెళ్ళాల్సి వచ్చేది. దానితో ఉపయోగానికి పరిమితులు ఏర్పడ్డాయి.
- కొన్ని సాంకేతిక సమస్యల వల్ల ఉద్యమం విస్తరించ లేదు.
- ఈ ఉద్యమం కింద తెరిచిన డిపాజిట్ ఖాతాలలో లావాదేవీలు చాలా తక్కువగా ఉండడం, లేకపోతే అస్సలు లావాదేవీలు లేకపోవడం జరిగింది.
- ఉద్యమంతో సమానంగా రుణసలహాలు, ఆర్థిక అక్షరాస్యత ప్రచారం జరగలేదు.

అందువల్ల కోరుకున్న ప్రయోజనాలు కలగలేదు. ఫలితాలను విశ్లేషించి, సమగ్ర ఆర్థిక సమ్మిళితత్వం తెచ్చే దృక్పథంతో ప్రస్తుత ప్రతిపాదనను రూపొందించడం జరిగింది.


సమగ్ర ఆర్థిక సమ్మిళితత్వం ప్రణాళికను, గత అనుభవాలను, **మిషన్‌పత్రం**లో కార్యనిర్వాహక సారాంశానికి అనుబంధంగా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం దేశంలో ఉన్న 5.92 లక్షల గ్రామాల్లో 0.46 లక్షల గ్రామాల్లోనే బ్యాంకు శాఖలున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో బ్యాంకింగు ఔట్‌లెట్లు పెట్టే విషయంలో – శాఖలు, శాఖారహిత బ్యాంకింగు అనే సంయుక్త పద్ధతిని అవలంబించాలని భావించడం జరిగింది. శాఖారహిత బ్యాంకింగు వ్యూహం ఏమిటంటే మౌలికమైన బ్యాంకింగు సేవలను బ్యాంకు ప్రతినిధులుగా వ్యవహరించే బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు) **ఆన్‌లైన్ ఫిక్స్‌డ్ పాయింట్ల** ద్వారా అందించడం. తక్కువ స్థాయి మొబైల్ ఫోన్లున్న ప్రతి ఖాతాదారుకు **యుఎస్ఎస్‌డి** ఆధారిత మొబైల్ బ్యాంకింగు సౌకర్యాన్ని అందించాలని ప్రతిపాదించడం జరిగింది. ఆర్థిక సమ్మిళితత్వాన్ని దృఢం చేసేందుకు మొబైల్ వాలెట్లను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది.



# ఆర్థిక సమ్మిళితత్వం
# భారతదేశంలో ప్రస్తుత పరిస్థితి

### 3. ఆర్థిక సమ్మిళితత్వం : భారతదేశంలో ప్రస్తుత పరిస్థితి

- భారతదేశానికి ఆరు దశాబ్దాల క్రితమే ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినా, సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఆర్థిక సమ్మిళితత్వానికి ఎన్ని చర్యలు చేపట్టినా పేదరికం, ఆర్థికంగా సమ్మిళితత్వం లేకపోవడం ఇంకా ఎక్కువగానే ఉంది. 1991 తర్వాత స్వేచ్ఛా వాణిజ్య శకంలో ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన ప్రగతి కనిపించినా, దాని ప్రభావం సమాజంలోని అన్ని వర్గాలకూ ఇంకా చేరవలసి ఉంది. ప్రపంచ పేదలలో 1/3 వంతుల మంది ఇంకా భారతదేశంలోనే ఉన్నారు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం కేవలం 58.7% కుటుంబాలకే బ్యాంకింగు సేవలు అందుబాటులో ఉన్నాయి.
- భారతదేశంలో ప్రస్తుతం (31.03.2014 నాటికి) బ్యాంకింగు నెట్‌వర్క్‌లో 1,15,082 బ్యాంకు శాఖల నెట్‌వర్క్, 1,60,055 ఎటిఎంల నెట్‌వర్క్ ఉంది. వీటిలో 43,962 శాఖలు (38.2%), 23,334 ఎటిఎంలు (14.58%) గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి.




**ఎ) అయిదేళ్ళ వ్యవధిలో ఆర్థిక సమ్మిళితత్వం – ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్‌బిలు)తో సహా అన్ని బ్యాంకుల ప్రగతి సారాంశం.**

| వివరాలు | 2010 ఏడాది ముగింపు | 2011 ఏడాది ముగింపు | 2012 ఏడాది ముగింపు | 2013 ఏడాది ముగింపు | 2014 ఏడాది ముగింపు |
|---|---|---|---|---|---|
| గ్రామాల్లో బ్యాంకింగు ఔట్‌లెట్లు | | | | | |
| ఎ) శాఖలు | 33,378 | 34,811 | 37,471 | 40,837 | 46,126 |
| బి) బిసిలు ఉన్న గ్రామాలు | 34,174 | 80,802 | 1,41,136 | 2,21,341 | 3,37,678 |
| సి) ఇతర విధాలు | 142 | 595 | 3,146 | 6,276 | -- |
| **డి) మొత్తం** | **67,674** | **1,16,208** | **1,81,753** | **2,68,454** | **3,83,804** |
| బిసిల ద్వారా పట్టణ ప్రాంతాలు | 447 | 3,771 | 5,891 | 27,143 | 60,730 |
| **బ్యాంకు మౌలిక పొదుపు ఖాతా – శాఖలు** | | | | | |
| ఎ) సంఖ్య మిలియన్లలో | 60.19 | 73.13 | 81.20 | 100.80 | 126.00 |
| బి) మొత్తం బిలియన్లలో | 44.33 | 57.89 | 109.87 | 164.69 | 273.30 |
| **బ్యాంకు మౌలిక పొదుపు ఖాతా – బిసిలు** | | | | | |
| ఎ) సంఖ్య మిలియన్లలో | 13.27 | 31.63 | 57.30 | 81.27 | 116.90 |
| బి) మొత్తం బిలియన్లలో | 10.69 | 18.23 | 10.54 | 18.22 | 39.00 |
| **బిఎస్‌బిడిఎ ఖాతాలలో అందుబాటులో ఉన్న ఓవర్‌డ్రాఫ్ట (OD) సౌకర్యం** | | | | | |
| ఎ) సంఖ్య మిలియన్లలో | 0.18 | 0.61 | 2.71 | 3.92 | 5.90 |
| బి) మొత్తం బిలియన్లలో | 0.10 | 0.26 | 1.08 | 1.55 | 16.00 |
| కెసిసిలు (సంఖ్య మిలియన్లలో) | 24.31 | 27.11 | 30.24 | 33.79 | 39.90 |

*ఆధారం :పట్టిక IV.7.ఆర్‌బిఐ వార్షిక నివేదిక 2013-14*

*ఆధారం ఆర్‌బిఐ. "గ్రామీణ" ప్రాంతాలు అంటే 10,000 కన్న తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలు*

*యుఎస్ఎస్‌డి – అన్‌స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ సర్వీస్ డేటా ఎన్‌పిసిఐ ఆరంభించేది.*

*[2]ఒక బిసి ఒక గ్రామం కన్న ఎక్కువ చోట్ల పనిచేయగలరు.*

బి) గణాంకాలు ఖాతాలు తెరవడంలోను, మౌలికమైన బ్యాంకింగు సేవలు అందించడంలోను ఇటీవలి సంవత్సరాలలో ప్రగతి ఉందని సూచిస్తున్నాయి. ఏది ఏమైనా అన్ని వర్గాలను ఆర్థికంగా సమ్మిళితం చేస్తేనే ఆర్థికస్థిరత్వం, ఆర్థిక సామాజిక వ్యవస్థలు నిలకడగా కొనసాగుతాయి.

సి) ప్రపంచ బ్యాంకు ఫైండెక్స్ అధ్యయనం ప్రకారం (2012) (http://www-wds.worldbank.org/external/default/WDSContentServer/IW3P/1B2012/04/19/000158349_20120419083611/Rendered/PDF/WPS6025.pdf), భారత వయోజనులలో కేవలం 35% మందికి నియతమైన బ్యాంకు ఖాతా ఉంది. గత పన్నెండు నెలల్లో 8% మంది నియతమైన ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకున్నారు. ఈ చిన్నసంఖ్య ఆర్థిక సమ్మిళితత్వ ఎజెండాను మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్ళి అట్టడుగుస్థాయిలో ఉన్న ప్రజలను సైతం నియతమైన ఆర్థిక వ్యవస్థ ప్రధాన స్రవంతిలో కలిసేలా చేయాలని సూచిస్తోంది.

- **ఆర్థిక సమ్మిళితత్వంపై ఇటీవలి ముఖ్య మార్గదర్శకాలు:**
- 2006: జనవరిలో నాన్ ప్రాఫిట్ బ్యాంక్ మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)లను ఆర్థిక సేవలు అందించడానికి 'లాస్ట్–మైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' (Last-mile infrastructure)గా వ్యవహరించడానికి ఏజెంట్లుగా నియమించు కోవడానికి బ్యాంకులకు అనుమతి లభించింది.
- 2008 : ఏప్రిల్‌లో సమీప బ్యాంకు శాఖనుంచి 15కి.మీ మించిన దూరంలో బిసిలను నియమించరాదని నిర్ణయించారు. దీనివల్ల బిసిలను సరిగా పర్యవేక్షించడం వీలవుతుందని భావించడం జరిగింది. ఐతే ఈ నియమం బిసి మోడల్ మరింత విస్తరించకుండా నిలువరించింది.
- 2008: **ఆర్‌బిఐ** మొబైల్ బ్యాంకింగు నిర్వహణ మార్గదర్శకాలు జారీచేసింది. మళ్ళీ వాటిని 2009 డిసెంబరులో లావాదేవీల పరిమితులు, భద్రతా ప్రమాణాల దృష్ట్యా సవరించింది.
- 2009: చిరు వ్యాపార సంస్థలను **బిసి**లుగా ఉంచడానికి అనుమతించారు. వీరిలో కిరాణాస్టోరు, గాస్ స్టేషన్లు, **పిసిఓ**లు మొ။ ఉన్నాయి. తర్వాత సమీప బ్యాంకు శాఖల నుంచి 30 కి.మీ దూరం లోపు పనిచేయడానికి **బిసి**లకు అనుమతి నివ్వడం జరిగింది.
- 2009: **బిసి** మోడల్‌ను కొనసాగించేందుకు వీలుగా ఖాతాదార్లనుంచి 'హేతుబద్ధమైన' సేవా రుసుమును తీసుకోడానికి, బ్యాంకులకు అనుమతి లభించింది. బిసిలను ప్రోత్సహించడానికి 'హేతుబద్ధమైన' కమీషన్/ఫీజును వారికి చెల్లించడానికి బ్యాంకులకు అనుమతి లభించింది.
- 2010 : జూన్‌లో **ఆర్‌బిఐ, ట్రాయ్** (TRAI) రెండూ మొబైల్ బ్యాంకింగు ప్రవేశపెట్టే విషయంలో మౌలికమైన ఒప్పందానికి వచ్చాయి. **ట్రాయ్** ఇంటర్ కనెక్షన్ సమస్యలను, ఆర్‌బిఐ బ్యాంకు సంబంధిత విషయాలను అంటే కెవైసి పరిశీలన, లావాదేవీల పరిమితులు మొ။ పర్యవేక్షించుటకు ఒప్పందం కుదిరింది.
- 2010 : సెప్టెంబరులో కంపెనీల చట్టం (1956) పరిధిలో నమోదైన అన్ని కంపెనీలకు (నాన్ బ్యాంక్ ఫైనాన్స్ కంపెనీలు తప్ప) 'బిసి'లుగా పనిచేయుటకు అనుమతి లభించింది.
- 2010 : బ్యాంకు శాఖ నుంచి 'బిసి'లు ఎంతదూరంలో ఉండాలనే నియమం కూడా రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీల నిర్ణయాన్ని బట్టి కొన్ని సందర్భాల్లో మార్చు కోవడానికి సడలించబడింది.
- అయితే డాక్యుమెంట్ల పరిశీలన బ్యాంకులే చేసి, కెవైసి సూత్రాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించు కోవాలి. దీనివల్ల ఖాతాలు తెరిచే ప్రక్రియ నిదానంగా సాగుతుంది.
- 2011: జనవరిలో ఆర్థికసేవల మొబైల్ రుసుములను ప్రస్తుత మార్కెట్ ధరలను బట్టి తాను నిర్దేశిస్తానని ట్రాయ్ ప్రకటించింది. సేవలందించే సామర్థ్యాన్ని సుస్థిరం చేయాలని దీని ఉద్దేశ్యం.
- 2011: 'ఆధార్'తో బ్యాంకు ఖాతాలు తెరవడానికి **ఆర్‌బిఐ** మార్గదర్శకాలు జారీచేసింది. ఈ ఖాతాలోకి ఎంజిఎన్ఆర్ఇజిఎ వేతనాలు, ఇతర సామాజిక ప్రయోజనాలను **'ఇబిటి'** ద్వారా నేరుగా జమ చేయాలనేది దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం.
- 2012: బ్యాంకు ఖాతాలు తెరవడానికి గుర్తింపు ధృవపత్రంగాను, చిరునామా ధృవపత్రంగాను 'ఆధార్' లేఖను **ఆర్‌బిఐ** అనుమతించింది.
- 2012: బ్యాంకింగు ఔట్‌లెట్లు తెరవడానికి, "ప్రత్యక్ష ప్రయోజన బదిలీ" పథకం అమలు చేయుటకు భారత ప్రభుత్వం ఉప సేవా ప్రాంతం (SSA) విధానాన్ని ప్రవేశపెట్టింది.
- 2012: సామాజిక ప్రయోజనాల ప్రత్యక్ష బదిలీ కోసం "ఆధార్ చెల్లింపుల వంతెన వ్యవస్థ" (APBS) ప్రవేశ పెట్టబడింది.
- భారత ప్రభుత్వం "ప్రత్యక్ష ప్రయోజన బదిలీ" పథకం మార్గదర్శకాలను జారీచేసింది.
- 2013 : ఖాతా తెరిచే ప్రక్రియను సులభం చేయడానికి ఇ–కెవైసి ఉపయోగించడానికి **ఆర్‌బిఐ** అనుమతించింది.
- ట్రాయ్ ఆర్థిక సమ్మిళితత్వానికి **యుఎస్.ఎస్.డి** ఆధారిత మొబైల్ బ్యాంకింగు సేవలకు మార్గదర్శకాలు జారీచేసింది.
- 2014: **ఆర్‌బిఐ బిజినెస్ కరస్పాండెంట్** మోడల్ పరిధిని విస్తృతం చేసే మార్గదర్శకాలు జారీచేసింది.



# మిషన్ విధాన లక్ష్యాలు

## (6 స్తంభాలు)

**4. మిషన్ విధాన లక్ష్యాలు (6 స్తంభాలు):**

**పిఎంజెడివై**ని మిషన్ విధానంలో అమలు చేయడం జరుగుతుంది. తగినంత దూరంలో ఉన్న పౌరులందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆర్థిక సేవలు అందుతాయి. దీనిలో 6 స్తంభాలు (ప్రధానాంశాలు) ఉన్నాయి.

ఎ) **బ్యాంకింగ్ సౌకర్యాల సార్వత్రిక లభ్యత:** ప్రతి జిల్లాను 1000-1500 కుటుంబాలకు సేవలందించే ఉప సేవా ప్రాంతాలుగా (SSA) గుర్తించి, 5 కి.మీ. దూరంలోపు ఉండే ఆవాసాలకు బ్యాంకింగు సేవలను 2015, ఆగస్టు 14 లోపు అందించడం. జమ్ము, కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, వామపక్ష తీవ్రవాద జిల్లాలకు, టెలికం కనెక్టివిటీ, మౌలికవసతుల అవరోధాలున్న ప్రదేశాలకు రెండవ దశలో (2015 ఆగస్టు 15 నుంచి 15, ఆగస్టు 2018) సేవలందించడానికి యత్నించడం జరుగుతుంది.

బి) **ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యంతో మౌలిక బ్యాంకింగు ఖాతాలు, 'రుపే' డెబిట్‌కార్డు అన్ని కుటుంబాలకు అందించడం:** ఆగస్టు 2015 నాటికి ఖాతాలు లేని కుటుంబాలకు బ్యాంకు ఖాతాలు తెరవడానికి ముందుగా కృషి చేయడం జరుగుతుంది. ఖాతా దారుకు 'రుపే' డెబిట్ కార్డు ఇస్తారు. మౌలిక బ్యాంకు ఖాతా ఉన్న వారికి సంతృప్తికరమైన లావాదేవీలు / ఆరునెలల రుణచరిత్ర ఉంటే ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం కల్పిస్తారు.

సి) **ఆర్థిక సాక్షరతా కార్యక్రమం:** ఆర్థిక సాక్షరతా కార్యక్రమం ఈ ఉద్యమంలో అంతర్భాగం. ఖాతా దారులకు అందుబాటులో ఉన్న ఆర్థిక సేవలను వారు వినియోగించుకొనేందుకు ఇది తోడ్పడుతుంది.

డి) **'రుణ హామీ నిధి'ని ఏర్పాటు చెయ్యడం :** ఓవర్‌డ్రాఫ్టు ఖాతాలలో బకాయిలపై బ్యాంకులకు రక్షణ కల్పించడానికి 'రుణహామీ నిధి'ని ఏర్పాటుచేస్తారు.

ఇ) **సూక్ష్మ-బీమా :** ఇష్టమున్న వారందరికి, అర్హులైన వారికి సూక్ష్మ బీమాను 2018, ఆగస్టు 14 లోపు అందించి కొనసాగించడం.

ఎఫ్) **అనియతరంగ పింఛను పథకాలు - (స్వావలంబన్ వంటివి):** 2018, ఆగస్టు 14వ తేదీలోపు, పథకాలు ప్రారంభించడం. ఆ తరువాత కూడా కొనసాగించడం.

**ఈ మిషన్ కింద మొదటి సంవత్సరంలో మొదటి మూడు స్తంభాలపై ఎక్కువ దృష్టి పెట్టడం జరుగుతుంది.**



# ఆర్థిక సమ్మిళితత్వ ప్రణాళికకు కాలవ్యవధి

## 5. ఆర్థిక సమ్మిళితత్వ ప్రణాళికకు కాలవ్యవధి

2018, ఆగస్టు 14వ తేదీ నాటికి సంపూర్ణ ఆర్థిక సమ్మిళితత్వం క్రింద తెల్పిన విధంగా రెండు దశలలో సాధించుటకు ప్రతిపాదించారు:

**ప్రథమ దశ (15 ఆగస్టు, 2014 – 14 ఆగస్టు, 2015)**

- మౌలికవసతులు, కనెక్టివిటీ అవరోధాలున్న ఈశాన్య రాష్ట్రాలు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, 82 వామపక్ష తీవ్రవాద (LWE) జిల్లాలు మినహాయించి మిగిలిన అన్ని ప్రాంతాలలో సార్వత్రిక బ్యాంకింగు సౌకర్యాలు ఏర్పాటు చేయుట.
- ప్రాథమిక బ్యాంకు ఖాతాలు తెరిచి 1 లక్షరూపాయల ప్రమాద బీమాతో కూడిన 'రుపే' డెబిట్ కార్డు జారీచేయుట. 'ఆధార్' సంఖ్యను ఖాతాకు అను సంధానం చేసి ఖాతాలను 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ'కి సిద్ధం చేయుట.
- ఆర్థిక సాక్షరతా కార్యక్రమం

- **ద్వితీయ దశ (15 ఆగస్టు, 2015 –14 ఆగస్టు, 2018)**
- బ్యాంకు ఖాతాలో ఆరునెలలు సంతృప్తికరంగా లావాదేవీలు నిర్వహించితే రూ. 5000/- వరకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం.
- రూ 5000/- ఓవర్‌డ్రాఫ్టు పరిమితి గల ఖాతాల్లోని బకాయిలపై బ్యాంకులకు రక్షణ కల్పించడానికి 'రుణ హామీ నిధి'ని ఏర్పాటు చెయ్యడం.
- లఘు బీమా పథకాలు
- స్వావలంబన్ వంటి అనియత రంగ పింఛను పథకాలు
- రెండవ దశలోని కొన్ని కార్యక్రమాలను ఒకటవ దశలో కూడా చేయడం జరుగుతుంది. అదనంగా, ఈ దశలో కొండప్రాంత, గిరిజన, సమస్యాత్మక ప్రాంతాల్లోని కుటుంబాలకు సేవలందించడం జరుగుతుంది. ఈ దశలో కుటుంబాలలో మిగిలిన పెద్దలు, విద్యార్థులపై దృష్టి కేంద్రీకరించడం జరుగుతుంది.



# లక్ష్యసాధనా వ్యూహం

## 6. లక్ష్యసాధనా వ్యూహాలు

- పై లక్ష్యాలను సాధించడానికి లబ్ధిదారులందరి సహకారంతో వ్యూహరచన చేయాలి. ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యాలను ప్రోత్సహించాలని భావించడం జరిగింది. ఇంకా వివిధ శాఖల మధ్య సమన్వయంతో వాటిని లక్ష్యసాధనకు ఉపయోగించుకొనడం జరుగుతుంది. ప్రస్తుతం 'గ్రామ డాక్ సేవక్'లున్న పోస్టు ఆఫీసుల్లో వారిని బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)గా ఉపయోగించుకొనే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఖాతాదారు ఇంటి పరిసరాల్లో ఆన్‌లైన్లో నిర్దిష్ట ప్రదేశంలో 'బ్యాంకు మిత్ర' మౌలిక బ్యాంకు సేవలను అందించేలా చేయడం కీలక వ్యూహాలలో ఒకటి. 1.26 లక్షల సాధారణ సేవా కేంద్రాలుండగా, వీటిలో కేవలం 12,000 మాత్రమే బ్యాంకుల **బిసి**లు.
- 'బ్యాంకు మిత్ర' నిర్వహణ సరళంగాను, నిలకడగాను ఉండేలా మెరుగుపరుస్తూ 'బ్యాంకు మిత్ర' (బిజినెస్ కరస్పాండెంట్) నమూనాను బ్యాంకు సేవల విషయంలో విస్తరింపచేయడం.
- రుపే కార్డు, మొబైల్ బ్యాంకింగు వంటి సాంకేతిక నూత్న ఆవిష్కరణలను ఉపయోగించడం జరుగుతుంది. గ్రామీణ ఎటిఎంలకు సంబంధించి ఆర్‌బిఐ సబ్సిడీ పథకాన్ని, **సూక్ష్మ ఎటిఎం**ల విషయంలో యుఐడిఎఐ సబ్సిడీ పథకాన్ని బ్యాంకులు ఉపయోగించుకొని గ్రామస్థాయిలో వనరులు పొందవచ్చు.
- ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా తెరుచుటకు గ్రామీణ ప్రాంతాలలో అమలయ్యే జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం **(ఎన్ఆర్ఎల్‌మ్)** మరియు పట్టణ ప్రాంతాలలో అమలయ్యే జాతీయ పట్టణ ఉపాధి కార్యక్రమం **(ఎన్‌యుఎల్ఎం)** రెండింటిని సమన్వయం చేస్తారు. మారుమూల ప్రాంతాలకు టెలికం కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని టెలికాంశాఖ చేస్తున్న విస్తరణ ప్రణాళికలను సమర్థంగా ఉపయోగించుకుంటే ఈ ప్రాంతాల్లో బ్యాంకింగు సౌకర్యాలు అందించవచ్చు. కనెక్టివిటీ సమస్యలకు, మరియు పూర్తిగా కనెక్టివిటీ లేని ప్రాంతాల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని టెలికాం శాఖను కోరడం జరిగింది.



ప్రధానమంత్రి జన్-ధన్ యోజన **(పిఎంజెడివై)**ను
మిషన్ విధానంలో అమలు చేయడం.

## 7. ప్రధానమంత్రి జన్-ధన్ యోజనను (పిఎంజెడివై) మిషన్ విధానంలో అమలు చేయడం

### 7.1 నెట్‌వర్క్ విస్తరణ, భౌగోళికంగా అన్నిచోట్ల బ్యాంకులు ఉండేలా చూడటం-

**పిఎంజెడివై**లో మొదటిది, మౌలికమైన స్తంభం ఆర్థికంగా ప్రధాన స్రవంతిలో సమ్మిళితంకాని జనాభాకు బ్యాంకింగు సేవలు అందజేసేలా దేశంలోని బ్యాంకుల నెట్‌వర్క్‌ను విస్తరించడం.

**7.1.1.బ్యాంకు శాఖలు & ఎటిఎంలు:** 2013-14లో ప్రభుత్వరంగ బ్యాంకులు (పిఎస్‌బిలు) దేశంలో 7,840 శాఖలు ఏర్పాటు చేశాయి. వీటిలో 25% బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. ప్రతి శాఖలోను ఒక **ఎటిఎం** ఏర్పాటు చేస్తామనే 2013-14 బడ్జెట్ ప్రకటన కనుగుణంగా 40,000 **ఎటిఎం**లకు పైగా ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రస్తుత బ్యాంకింగు నెట్‌వర్క్ (31.03.2014)లో 1,15,082 బ్యాంకు శాఖలు, 1,60,055 **ఎటిఎం**లు ఉన్నాయి. వీటిలో 43,962 శాఖలు (38.2%), 23,334 **ఎటిఎం**లు (14.58%) గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. మిగిలినవి పట్టణాల్లోను, మహానగరాల్లోను ఉన్నాయి. 2014-15 లో ప్రభుత్వరంగ బ్యాంకులు 7332 శాఖలు, 20,130 కొత్త **ఎటిఎం**లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. అయితే, బ్యాంకుల్లో, సిబ్బంది కొరత, గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిశాఖల ఏర్పాటుకు ఖర్చు ఎక్కువ అవడం వంటి కారణాల వల్ల బ్యాంకు విస్తరణ డిమాండుకు సరఫరాకు మధ్య అంతరం బాగా ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాలలో సమర్థంగా బ్యాంకు సేవలు అందించాలంటే దేశం మొత్తాన్ని అనేక ఉప సేవా ప్రాంతాలుగా **(ఎస్ఎస్ఎ)**గా గుర్తుంచుకొని, నిర్థిష్ట ప్రదేశాల్లో ఆన్‌లైన్ బ్యాంకు మిత్రుల (బిజినెస్ కరస్పాండెంట్) ఔట్‌లెట్లను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం వల్ల ఈ ప్రక్రియ కొనసాగడానికి అవకాశం ఏర్పడి సేవల సమర్థత, వేగం పెరుగుతాయి.

**7.1.2.స్వాభిమాన్ గ్రామాలు :** 2011-12లో 'స్వాభిమాన్' ప్రచారోద్యమం ద్వారా బ్యాంకులు 2,000 పైగా జనాభా ఉన్న 74,000 గ్రామాల్లో (2001 జనాభా లెక్కల ప్రకారం) బ్యాంకింగు సౌకర్యాలందించాయి. బిసిలు సేవలందిస్తున్న ప్రతి కేంద్రం యొక్క స్వయంభరణశక్తిని దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు కనీస సిబ్బంది 1+1 లేదా 1+2తో 74,351 గ్రామాల్లో, 2000 అంతకు ఎక్కువ జనాభా ఉన్న చోట పూర్తిస్థాయి శాఖను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాయి. ఈ ప్రక్రియను 3 నుంచి 5 ఏళ్ళ కాలంలో దశల వారీగా పూర్తి చేయవచ్చు.

**7.1.3.ఉప సేవా ప్రాంతాల గుర్తింపు (ఎస్ఎస్ఎలు):** ఈ ప్రణాళికలో భాగంగా దేశంలో ఉన్న 6 లక్షల గ్రామాలను ప్రతి బ్యాంకు కింద ఉన్న ఉప సేవా ప్రాంతాలుగా గుర్తించాలి. ఇక్కడ కనీసం 1000 నుంచి 1500 కుటుంబాలకు సేవచేసే బ్యాంకింగ్ ఔట్‌లెట్ నిర్దిష్ట ప్రదేశంలో ఉండాలి. అటువంటి దానిని ఉప సేవా ప్రాంతంగా **(ఎస్ఎస్ఎ)** గుర్తిస్తారు. నోడల్ పాయింట్‌గా పంచాయితీ కార్యాలయాలున్న గ్రామాలను పెట్టవచ్చు. ఈ విధానాన్ని 121 **'డిబిటి'** జిల్లాలలో ప్రయత్నించడం జరిగింది. 30,855 ఉప సేవా ప్రాంతాలను గుర్తించి, ఏర్పాటుచేశారు. 30,751 ఉప సేవా ప్రాంతాల్లో బ్యాంకుసేవలు అందరికీ లభిస్తున్నాయి.

దేశవ్యాప్తంగా ఈ ఉద్యమంలో భాగంగా 1.3 లక్షల **ఎస్ఎస్ఎలు** ఉండవచ్చని, వీటిలో 0.8 లక్షల SSAలకు ఈ దశలోనే బ్యాంకింగు సేవలు అందుబాటులోకి వస్తాయని, 50,000 కొత్త ఎస్ఎస్ఎలలో ఇంకా సేవలందించవలసిన అవసరం ఉందని గుర్తించడం జరిగింది. అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా, గ్రామీణ బ్యాంకుల ద్వారా 1.40 లక్షలమంది **బిసిలు** పనిచేస్తున్నారు.

దేశమంతటా సేవలందించే విధంగా ప్రభుత్వరంగ బ్యాంకులు 31,846 **ఎస్ఎస్ఎ**లను ఏర్పాటు చేయాలని అంచనా వేశాయి. ఇవేకాక, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 14,216 **ఎస్ఎస్ఎ**లు ఏర్పాటు చేసి **ఎస్ఎస్ఎ** లన్నిటికీ సేవలందించాలని అంచనా వేశాయి. అంటే మొత్తం 46, 162 **ఎస్ఎస్ఎ**లకు సేవలందించే లక్ష్యంతో అంచనాలున్నాయి.

క్షేత్రస్థాయిలో అందిన గణాంకాలలో కొన్ని వ్యత్యాసాలుండవచ్చని భావించినా, ప్రస్తుత ఉద్యమంలో భాగంగా 50,000 **ఎస్ఎస్ఏ**లకు సేవలందుతాయని అంచనా. అయితే, వాస్తవిక క్షేత్రస్థాయి అనుభవం ప్రకారం బిసిలలో చాలావరకు సరిగా పనిచేయడం లేదని తెలుస్తోంది. పనిచేయని 75,000మంది బిసిల స్థానంలో కొత్తవారిని నియమించాలని అంచనా. దేశంలో1.26 లక్షల సాధారణ సేవా కేంద్రాల **(సిఎస్‌సి)** నెట్‌వర్క్ ఉంది. వీటిలో 12,284 కేంద్రాలు బ్యాంకింగు బిసి ఔట్‌లెట్లుగా పనిచేస్తున్నాయి. మిగిలిన అన్ని **సిఎస్‌సి**లను బ్యాంకులకు **బిసి**లుగా చేయాలని ప్రతిపాదించడం జరిగింది.

**7.1.4. ఎస్ఎస్ఏల కవరేజ్:** అన్ని రకాల బ్యాంకింగ్ ఔట్‌లెట్ల ద్వారా **ఎస్ఎస్ఏ**లలో సేవలందించాలని ప్రతిపాదించడం జరిగింది. అంటే శాఖా బ్యాంకింగు, శాఖలేని బ్యాంకింగు – శాఖా బ్యాంకింగు అంటే సాంప్రదాయిక పూర్తిస్థాయి శాఖలు. ఈ శాఖలను బ్యాంకు సిబ్బంది నిర్వహిస్తారు. సంపూర్ణంగా బ్యాంకు సేవలు, థర్డ్ పార్టీ చెల్లింపులు, రుణ చెల్లింపు దరఖాస్తుల పరిశీలన వంటి అన్ని పనులూ చేస్తారు. శాఖలేని బ్యాంకింగులో నిర్దిష్ట ప్రదేశంలో బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఉంటాడు. మౌలికమైన బ్యాంకు సేవలందిస్తూ బ్యాంకు ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. బ్యాంకు ఖాతాలు తెరవడం, నగదు వెయ్యడం, నగదు తియ్యడం, నిధుల బదిలీ, నిల్వ ఎంతో చెప్పడం, చిన్న స్టేట్‌మెంట్లు వంటి సేవలందిస్తారు. ఇంతేకాక అదనపు విలువను చేకూర్చే అదనపు సేవలను కూడా వీరు అందిస్తారు. పూర్తిస్థాయి శాఖలు లేని చోట నిర్దిష్ట ప్రదేశంలో బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఔట్‌లెట్లు సేవలందిస్తాయి. పంచాయితి కార్యాలయం/ బస్టాండు/స్థానిక మార్కెట్ మొదలగు చోట్ల నిర్దేశిత రోజులు, మరియు సమయాలలో సేవలందిస్తారు. బ్యాంకు మిత్ర/ బిజినెస్ కరస్పాండెంట్, పొరుగు గ్రామాలలో కూడా సేవలందించవచ్చు. అతను పనిచేసే చోట సందర్శన వేళలను బాగా కనిపించేలా ఉంచాలి. 2015 ఆగస్టు నాటికి ప్రతి ఆవాస ప్రదేశానికి 5 కి.మీ లోపులో బ్యాంకింగు సేవలు అందుబాటులో ఉంటాయి. జమ్ము & కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఈశాన్యరాష్ట్రాలు, వామపక్ష తీవ్రవాదులున్న 82 జిల్లాలలో టెలికాం కనెక్టివిటీ, మౌలిక వసతులులేని కారణంగా ఈ సేవలందించడానికి ఆలస్యం జరుగుతుంది. 2016, మార్చి నాటికి అన్ని గ్రామాలకు సేవలందించాలని ఆర్‌బిఐ అన్ని బ్యాంకులకు నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, ఎడారులు, మారుమూల ప్రాంతాల్లో టెలికాం కనెక్టివిటీ లేనిచోట్ల తప్ప మిగతా చోట్ల ముందుగానే అంటే 2015, ఆగస్టు లోపే సాధించాలని నిర్ణయించారు.

**7.1.5. పట్టణ ఆర్థిక సమ్మిళితత్వం :** 2011, జనాభా లెక్కల ప్రకారం 7.89 కోట్ల పట్టణ కుటుంబాలున్నాయి. వీటిలో 5.34 కోట్ల కుటుంబాలు బ్యాంకింగు సేవలు ఉపయోగించుకుంటున్నాయి. 31, మార్చి 2014 నాటికి బ్యాంకింగు నెట్‌వర్క్‌కు 71,120 శాఖలు, 1,36721 **ఏటిఎం**లు పట్టణాల్లోను, నగరాలు, మహానగరాల్లోను ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో కూడా అవసరమైన చోట్ల బ్యాంకులు బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ని నియమించుకుంటాయి. బ్యాంకింగు సేవలు అందని కుటుంబాల సంఖ్య ఖచ్చితంగా బ్యాంకుల వద్ద ప్రస్తుతం లేదు కాని వీటిసంఖ్య 1.5 కోట్లు ఉండవచ్చని అంచనా. జిల్లాలోని పట్టణ కేంద్రాల్లో, లీడ్ జిల్లా మేనేజర్లు (ఎల్‌డిఎం) కేంద్రంలోని అన్ని బ్యాంకులతోను సహకరించి అన్ని కుటుంబాలకు బ్యాంకు సేవలందించడానికి బాధ్యులుగా ఉంటారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ కేంద్ర కుటుంబాలలో కనీసం 150% ఖతాలను తెరవడం ద్వారా ఈ కేంద్రాలలో గరిష్ఠ స్థాయి ఫలితాలు సాధించినట్లు పరిగణించవచ్చు.

**7.1.6. బ్యాంకు మిత్ర పని (బిజినెస్ కరస్పాండెంట్లు):** బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెట్లు) ఔట్‌లెట్ల (గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో) లో కావలసిన మౌలిక వసతులు – కంప్యూటర్లు, **మైక్రో ఏటిఎం,** బయోమెట్రిక్ స్కానర్లు, ప్రింటర్లు, వెబ్‌కాం, ఇంటర్‌నెట్

సౌకర్యాలు కల్పిస్తారు. బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఆన్‌లైన్ లావాదేవీలు జరపాల్సి ఉంటుంది కనుక ఇంటర్‌నెట్ సౌకర్యం అవసరం. ఏది ఏమైనా, ప్రస్తుతమున్న పరిస్థితిలో కనెక్టివిటీకి సంబంధించిన సమస్యలను ముఖ్యంగా కొండ, గిరిజన ప్రాంతాలలో సత్వరం పరిష్కరించవలసి ఉంది. అందువల్ల **బిఎస్ఎన్ఎల్**తో సహా భాగస్వాము లందరితో సాంకేతిక సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటుచేస్తారు. ప్రతి బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)కు మౌలిక బ్యాంకింగు, బీమా, పింఛను సదుపాయాలు, ఖాతాదారులతో వ్యవహరించడం అనే విషయాలలో శిక్షణనిస్తారు. మారుమూల, సమస్యాత్మక గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరాయంగా సేవలందించే విధంగా అతనికి తగినంత పరిహారం చెల్లిస్తారు. చివరి మైలు వరకూ సేవలందించుటకు బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంటు)కు ప్రతి నెలకు స్థిరవేతనం, అదనపు లావాదేవీ/కార్యకలాపాలకు తగిన పారితోషికం కలిపి కనీసం రూ. 5,000/- చెల్లించాలని సూచించడం జరిగింది. పారితోషికం నిర్ణయించే విషయంలో అద్దె, విద్యుత్తు, ఇంటర్నెట్, ప్రయాణ ఖర్చులు మొదలగు అంశాలను దృష్టిలో ఉంచుకుంటారు.

**7.1.7 బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)కు అర్హత :** నిరుద్యోగులైన యువత, పదవీ విరమణ చేసిన బ్యాంకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ/ మిలిటరీ సిబ్బంది మొదలగువారు, కిరాణా షాపులు, పిడిఎస్, పిసిఒలు, సిఎస్‌సిలు, ఎన్జీవోలు / ఎంఎఫ్ఐలు, సెక్షన్ 25 కంపెనీలు, స్వయం సహాయక బృందాలు (**ఎస్‌హెచ్‌జిలు**), పౌర సమాజ సంస్థలు, భారత ప్రభుత్వ చిన్న మొత్తాల పొదుపు పథకాల ఏజంట్లు, పెట్రోలు పంపు యజమానులు **ఎస్‌హెచ్‌జి** అధీకృత వ్యక్తులు, డిపాజిట్లు స్వీకరించని **ఎన్‌బిఎఫ్‌సి**లు, పోస్టు ఆఫీసులు / పోస్ట్‌మేన్ / గ్రామీణ డాక్ సేవక్, సహకార సంస్థలు లేదా ఎప్పటి కప్పుడు **ఆర్‌బిఐ** అనుమతించిన అర్హులైన ఇతర వ్యక్తులు / సంస్థలను బ్యాంకు మిత్రగా నియమించు కొనవచ్చు. గ్రామాల్లో నిరుద్యోగులుగా ఉన్న అర్హులైన యువతను బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)గా పనిచేయమని ప్రోత్సహించవచ్చు. బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)కు నిర్ణీత రంగులో డ్రెస్ కోడ్ ఉంటుంది. దీనిలో జాకెట్, టోపి, సంచి ఉంటాయి. డ్రెస్ మీద PMJDY చిహ్నం, బ్యాంకు చిహ్నం ఉంటాయి. గ్రామస్థాయిలో బ్యాంకుమిత్ర పని కొనసాగించడానికి కీలకమైనది క్రమం తప్పకుండా వారి సేవలకు పారితోషికం చెల్లించడం.

**7.1.8.** అన్ని బ్యాంకులు బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) పథకానికి కనీసం రూ. 50,000/- యంత్ర పరికరాలకు, రూ. 25,000/- నిర్వహణా ఖర్చులకు, రూ. 50,000/- వాహన రుణం కోసం కేటాయించాలి. దీనికి సంబంధించి 7వ అనుబంధంలో ఒక పథకాన్ని సూచించడం జరిగింది.

**7.1.9.** బ్యాంకు మిత్ర ఏర్పాటుకు సూచించిన వివిధ నమూనాలు:

**7.1.9.1.** బ్యాంకు నేరుగా నియమించిన బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)

**7.1.9.2.** సాధారణ సేవా కేంద్రాల (సిఎస్‌సి) నెట్‌వర్క్‌ను ఉపయోగించడం.

**7.1.9.3.** ప్రయివేటు భాగస్వామ్యంతో అంటే కార్పొరేట్ బిసి కంపెనీల ద్వారా. ఈ విధానంలో పర్యవేక్షణకు బ్యాంకుల కేంద్రీకృత నియంత్రణకు అవకాశ ముండడమే గాక, పలురకాల సమస్యలు రాకుండా రక్షణ కవచంలా కూడా పనిచేస్తుంది. కాని చాలాసార్లు వీరు మారుమూల సేవలందించే ఏజెంట్లను (బ్యాంకు మిత్రలను) దోపిడీ చేయవచ్చు.

**7.1.9.4.** కార్పొరేటు బిసి కంపెనీలను నియమించు కొనేటప్పుడు వారు నియమించిన ఏజెంట్లకు చెల్లించవలసిన పారితోషికం, చెల్లింపు కాల వ్యవధులను ఆయా బ్యాంకులు ముందుగానే చర్చించి నిర్ణయించుకోవాలి.

**7.1.10. మొబైల్ బ్యాంకింగు :** ఒక సమగ్ర చట్రం ద్వారా మౌలిక బ్యాంకింగు సేవలు అందించడానికి ఏర్పాటైన ఇంటర్ - మినిస్టీరియల్ గ్రూప్ మొబైల్ మరియు ఆధార్ అనుసంధానిత ఖాతాలను బ్యాంకులు ఏర్పాటు చెయ్యాలని చెప్పింది. ఈ ఖాతాలలో మౌలిక ఆర్థిక లావాదేవీలు మొబైల్



ఆధారిత పిన్ వ్యవస్థ ద్వారా "మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్"ను ఉపయోగించి చేయవచ్చు. మొబైల్ వాలెట్ ద్వారా మొబైల్ బ్యాంకింగ్‌ను 2012లో ఆరంభించారు. 3 టెల్కోలకు, 5 నాన్ టెల్కోలకు ఈ సాధనం ద్వారా సేవలందించడానికి **ఆర్‌బిఐ** అనుమతినిచ్చింది. మూడు టెల్కోలు ఎయిర్‌టెల్ బ్రాండ్ పేరు 'ఎయిర్ టెల్ మనీ', వొడాఫోన్ బ్రాండ్ పేరు 'వొడాఫోన్ ఎం-పెసా', 'ఐడియా' వారి 'ఐడియా మనీ' పేరుతో క్రియాశీలంగా పనిచేస్తున్నాయి. అవి వరుసగా 80,000, 70,000 మరియు 8000 ఏజంట్లను నియంత్రిస్తున్నాయి. ఈ బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)లలో 60% గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారు. మొబైల్ వాలెట్ సర్వీసును వాణిజ్య బ్యాంకులు అందిస్తున్నాయి. ఉదా: డబ్బు బదిలీ, బిల్లు చెల్లింపు, నగదు తీయడానికి **ఐసిఐసిఐ** 'ఎం-పెసా' సేవను వినియోగిస్తోంది.

ఈ సేవలను పొందే ఖాతాదారులు 70 లక్షల వరకూ ఉన్నారు. ఆర్థిక సమ్మిళితత్వ ఉద్యమం క్రింద మొబైల్ టెలిఫోనీని, ప్రి పెయిడ్ వాలెట్లను కుటుంబాలకు సేవలందించడానికి ఉపయోగించుకోవడం జరుగుతుంది.

**7.1.11. జాతీయ ఏకీకృత యుఎస్ఎస్‌డి వేదిక (ఎన్‌యుయుపి):** యుఎస్ఎస్‌డి ఆధారిత మొబైల్ బ్యాంకింగు అన్ని **జిఎస్ఎం** హాండ్‌సెట్లలో పనిచేస్తుంది (ప్రస్తుతం 900 మిలియన్ ఫోన్లలో 93%). నిల్వ తెలుసుకోవడం, మిని స్టేట్‌మెంటు, నిధుల బదిలీ, యుఎస్ఎస్‌డి ద్వారా మొబైల్ బ్యాంకింగు సేవలు అందిస్తారు. ఒకే ఒక సంక్షిప్త కోడ్ *99#తో బ్యాంకులన్నింటికీ **ఎన్‌పిసిఐ** కనెక్టివిటీ ఇస్తుంది. ప్రస్తుతం స్మార్ట్ సెల్‌ఫోన్‌లన్నీ మొబైల్ బ్యాంకింగు అప్లికేషన్ ఉపయోగించుకోవచ్చు. ఈ వేదిక ఆధారంగా బేసిక్ సెల్‌ఫోన్లు కూడా దీనిని ఉపయోగించేలా ఏర్పాట్లు జరిగాయి. యుఎస్ఎస్‌డి ఆధారిత మొబైల్ బ్యాంకింగు సేవలు 2014 ఆగస్టు 28న ఆవిష్కరించాలని భావించడం జరిగింది. ఈ సేవలను ముందుగా 40 బ్యాంకులకు, తరువాత 100 బ్యాంకులకు అందిస్తారు. ఇప్పటికే టెలికాం సర్వీసు నందించే 11 సంస్థలతో ఒప్పందం జరిగింది.

- **క్రియా సూత్రాల సారాంశం :**
  - దేశం మొత్తాన్ని **ఎస్ఎస్ఏ**లతో గుర్తించాలి: జిల్లా స్థాయి **ఎస్ఎస్ఏ**లను జిల్లాస్థాయి సమన్వయ కమిటీ **(డిఎల్‌సిసి)**ల ద్వారా గుర్తించడం పూర్తయింది.
  - **ఎస్ఎస్ఏ**లను వివిధ బ్యాంకులకు కేటాయించడం జరిగింది.
  - ప్రతి కేంద్రం యొక్క నిర్వహణా సమర్థతను బేరీజు వేసి, బ్యాంకులు పూర్తిస్థాయి శాఖలను 1+1 లేదా 1+2 కనీస సిబ్బందితో 2000, ఆ పైన జనాభా ఉన్న, ప్రస్తుతం 'బిసి'లు పనిచేస్తున్న 74,351 గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తాయి. 3 నుంచి 5 ఏళ్ళ వ్యవధిలో దశలవారీగా దీనిని పూర్తి చేయడం జరుగుతుంది.
  - ఈ **ఎస్ఎస్ఏ**ల ఏర్పాటులో ప్రగతిని తెలుసుకొనడానికి, పర్యవేక్షణకు ఆర్థిక సేవల శాఖ (డిఎఫ్ఎస్) పోర్టల్‌ను ఉపయోగించడం జరుగుతుంది.

**7.2. ప్రతి వయోజనుడైన పౌరునికి మౌలిక పొదుపు ఖాతా తెరవడం:** ఈ ప్రణాళికలో రెండో ప్రధానాంశం అన్ని కుటుంబాలలో వయోజనులైన పౌరులందరికీ మౌలిక బ్యాంకు ఖాతా (నగదు నిల్వ లేకున్నా మౌలిక బ్యాంకు డిపాజిట్ ఖాతా-బిఎస్‌బిడిఎ)ను తెరవడం. గతంలోని ఆర్థిక సమ్మిళితత్వ ఉద్యమం మౌలిక పొదుపు ఖాతాలు తెరవడం లక్ష్యంగా చేసుకుంది. **ఆర్‌బిఐ** అంచనాల ప్రకారం మార్చి 2014 నాటికి 242 మిలియన్ల మౌలిక పొదుపు ఖాతాలు తెరవబడ్డాయి. (http://www.rbi.org./in/scripts/BS_speechesView.aspx?id= 862)

- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ఉన్న 24.67 కోట్ల కుటుంబాలలో 14.48 కోట్ల కుటుం

బాలకు బ్యాంకింగు సేవలు అందుబాటులో ఉన్నాయి. 31.05.2014 నాటికి తమకు కేటాయించిన 9.17 కోట్ల గ్రామీణ కుటుంబాలలో 5.23 కోట్ల కుటుంబాలకు సేవలందాయని ప్రభుత్వ రంగ బ్యాంకులు (**పిఎస్‌బి**లు) అంచనా వేశాయి. (బ్యాంకుల వారీ వివరాలు అనుబంధం-5లో) అంటే పిఎస్‌బిలు ఇంకా 3.94 కోట్ల కుటుంబాలకు సేవలు అందించవలసి ఉంది. ఇంతేకాకుండా, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (**ఆర్‌ఆర్‌బి**లు) తమకు కేటాయించిన 3.97 కోట్ల కుటుంబాలలో 1.99 కోట్ల కుటుంబాలకు సేవలందించాయి. ఇవి ఇంకా 1.98 కోట్ల కుటుంబాలకు సేవలందించవలసి ఉంది.

- **పిఎస్‌బిలు, ఆర్‌ఆర్‌బి**లు ఇంకా పూర్తి చేయవలసిన గ్రామీణ కుటుంబాలు 5.92 కోట్లు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో క్షేత్ర స్థాయి సమాచారంలో ఉండే వ్యత్యాసాలను పరిగణిస్తే, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా 6 కోట్ల కుటుంబాలకు బ్యాంకు సేవలు అందవలసి ఉందని అంచనా.
- అదనంగా పట్టణ ప్రాంతాల్లో బ్యాంకు సేవలు అందని కుటుంబాలకు సేవలు అందించవలసి ఉంది. తక్కువగా అంచనా వేసినా 1.5 కోట్ల కుటుంబాలుంటాయి. పట్టణ ప్రాంతాల్లోని ఈ కుటుంబాలకు బ్యాంకు సేవలు అందించవలసి ఉంది.

ఆధార్ ఏకీకృత చెల్లింపు మౌలిక వసతులపై ఫిబ్రవరి 2014లో నందన్ నీలేకని టాస్క్‌ఫోర్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం : "మరో తరగతి ఖాతాదార్లకు (ఎక్కువగా గ్రామీణ, నిరక్షరాస్యులైన అల్పాదాయ వర్గాలు) స్మార్ట్ కార్డులు జారీచేశారు. ఇవి బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ద్వారా నిర్వహింపబడతాయి. మొట్టమొదటిసారిగా బ్యాంకు సేవలు అందని ప్రాంతాలకు, ప్రజలకు సేవలు అందేలా సాంకేతికత దోహదం చేసింది. అయితే ఈ నూత్న మార్పు సంస్థాపరమైన సాంకేతిక పరిధులను కూడా సృష్టించడంతో, ఇతర ఛానళ్ళ ద్వారా ఖాతాదార్లకు తమ బ్యాంకు ఖాతాలు అందుబాటులో ఉండవు. ఛానెల్ వల్ల కలిగే అసౌకర్యం తరచుగా ఖాతాదార్లు తమ ఖాతా నుంచి మొత్తం డబ్బుని తీసేసుకునేలా చేస్తుంది". ప్రస్తుత మిషన్లో ఇలా జరక్కుండా దేశంలో ఎక్కువ భాగం 'ఆధార్' అందుబాటులోకి వచ్చే కొలదీ డెబిట్ కార్డు తోను, బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఔట్‌లెట్‌లో ఆధార్ అధీకృత చెల్లింపు ద్వారాను చెల్లింపుల సౌకర్యం కలిగించాలి.

గతంలో మనం చూసిన విధంగా, తెరిచిన చాలా ఖాతాల్లో కొనసాగడానికి తగినన్ని లావాదేవీలు జరగలేదు. తగిన అనుసంధానాలు లేకుండా ఈ ఖాతాలు తెరవడమే దీనికి కారణం. ప్రస్తుత ప్రణాళికలో ఆరు స్తంభాల దృక్పథం ద్వారా దీనిని తొలగించాలని ప్రతిపాదించడం జరిగింది. అయితే, సరళతా ప్రయోజనాలు అందేలా ఈ ఖాతాలకు **ఎటిఎం** ఉంటుంది. ఈ స్తంభం కింద వ్యక్తమయ్యే విధానమిలా ఉంటుంది:

7.2.1. పొదుపు ఖాతాను నగదు జమచేయనవసరం లేకుండా (జీరో బ్యాలన్స్) తెరుస్తారు (**బిఎస్‌బిడిఎ**). ఖాతాలు సులభంగా తెరవడానికి బ్యాంకులు ఇ-కెవైసి విధానం పాటించాలి. 'ఇ-కెవైసి' సౌకర్యాలు కల్పిం చని బ్యాంకులు వాటిని ఇప్పుడు **బిసి** స్థాయి వరకు కల్పించవలసి ఉంటుంది.

7.2.2. ఖాతా తెరవడానికి పట్టే సమయాన్ని తగ్గించడానికి, ఈ ప్రచారంలో ఒక పేజీలో దరఖాస్తును రూపొందించడం జరిగింది. దీనిని అనుబంధం-8లో చూడవచ్చు. అన్ని బ్యాంకులు తక్షణమే తమ ఖాతా తెరిచే దరఖాస్తుల్లో తగిన సవరణలు చేయవలసి ఉంటుంది.

7.2.3. ప్రతి పొదుపు ఖాతాదారుకి ఎటిఎం/డెబిట్ (రుపే) కార్డు ఇస్తారు. దేశంలో వ్యవసాయ భూమి ఉన్నవారు 13.8 కోట్ల మంది ఉన్నారు. వీరిలో 10.2 కోట్ల భూయజమానులు, వ్యవసాయదారులకు కిసాన్ క్రెడిట్ కార్డు (కెసిసి) ఉంది. ప్రస్తుత ఉద్యమంలో 'కెసిసి' ఉన్న వారందరికి 'రుపే కెసిసి' కార్డు ఇస్తారు. వ్యవసాయదారులు కానివారికి రుపే డెబిట్ కార్డు ఇస్తారు. కార్డుకి 1 లక్ష రూపాయల ప్రమాద బీమా ఉంటుంది.

7.2.4. జారీచేయవలసిన 'రుపే' కార్డులకు ఉత్పాదక/ నిర్వాహణాత్మక అవరోధాలు లేవని, రోజుకి 18 లక్షల కార్డులు తయారయ్యే సామర్థ్యం ఉందని భారత జాతీయ చెల్లింపుల కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) నిర్ధారించింది. అందుబాటులో ఉన్న పర్సనలైజేషన్ సామర్థ్యం రోజుకి 7.75 లక్షల కార్డులు.

7.2.5. **సిబిఎస్**లో ఉన్న సహకార / పట్టణ సహకార బ్యాంకుల నెట్‌వర్క్‌ను కూడా సేవలందని కుటుంబాలకు ఖాతాలు తెరవడానికి ఉపయోగించుకొనవచ్చు.

7.2.6. ఈ ఖాతాను ఆధార్ సంఖ్యతో అనుసంధానించి, కేంద్ర / రాష్ట్ర / స్థానిక ప్రభుత్వాల నుంచి చెల్లించే ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి)లన్నిటికి ఏకీకృత గ్రహీతగా చేస్తారు. ప్రస్తుతం ఎల్‌పిజి / గ్యాస్ సరఫరా పథకం కింద నేరుగా ప్రయోజనాల బదిలీని ఆపివేశారు. థండె కమిటీని నియమించి ఈ పథకాన్ని అధ్యయనం చేయమన్నారు. ఆ కమిటీ నివేదికను సమర్పించింది. **'డిబిటి'** కింద ఉన్న ప్రభుత్వ ఇతర పథకాలు నడుస్తున్నాయి కాని ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించ వలసిన కమిషన్ ఇంకా చెల్లించాల్సి ఉంది. వ్యయాల శాఖ (**డిఒఇ**) ఎల్‌పిజికి **డిబిటి**లో కమిషన్‌కు ఒప్పుకోలేదు. ఇవి బ్యాంకులు సామాన్యంగా చేసే పనులేనని, ఇతర పథకాల్లో ఇచ్చే 2% కమిషన్ బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)లను నియమించుటకేనని చెప్పింది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్) ఈ విషయాన్ని గురించి **డిఒఇ**తో చర్చించి ఈ పథకాన్ని నిర్వహించడంతో పాటు బ్యాంకులు ఇంకా ఖాతాదారుల ఫిర్యాదుల వంటి మరెన్నో విషయాలను పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపింది కాని ఈ ప్రయత్నాలకు ఫలితం లభించలేదు. **డిబిటి** పథకాన్ని బ్యాంకులు తమంతట తాము ఆసక్తితో నిర్వహించడానికి వీలుగా ఈ క్రమరాహిత్యాన్ని సరిదిద్దాలి. అన్ని **డిబిటి** పథకాలకన్న పెద్దది అయిన **ఎల్‌పిజి** సంబంధిత **'డిబిటి'**ని పునఃప్రారంభించాలి.

7.2.7. ఖాతా తెరిచే సమయంలో ఖాతాదార్లు ఆధార్ సంఖ్యను పొందేలా **యుఐడిఎఐ** ప్రయత్నాలకు బ్యాంకులు సహకరించాలి. ఈ ఉద్యమం సందర్భంగా కొత్తగా ఏర్పడే **ఇఐడి** సంఖ్యలు ఖాతాదార్లు తెరిచిన బ్యాంకు ఖాతాల్లోకి సంగ్రహించబడతాయి. **యుఐడి** సంఖ్యలు రాగానే, **ఇఐడి** సంఖ్య స్థానంలో **యుఐడి** సంఖ్య చేరుతుంది.

7.2.8. ఆర్థిక సమ్మిళితత్వ పథకం విజయవంతం కావాలంటే **డిబిటి-ఎల్‌పిజి**తో సహా **డిబిటి** కొనసాగాలి. **డిబిటి** పథకాల పట్టికను అనుబంధం-6లో ఇచ్చాం.

7.2.9. ప్రతి భారతీయ కుటుంబాన్ని డిజిటల్ చెల్లింపు వ్యవస్థతో అనుసంధానిస్తే, ప్రభుత్వ చెల్లింపులను స్వయంచాలకం చేస్తే ఏటా $22 బిలియన్లు ఖర్చు ఆదా అవుతుంది. దీనిలో లీకేజీలు అరికట్టడం ద్వారా 80% పొదుపు చేయవచ్చు.

7.2.10. ప్రతి ఖాతాదారుకు అతడి / ఆమె ధనాన్ని, రుణ సౌకర్యాలను ఎలా నిర్వహించుకోవాలో ఆర్థిక సాక్షరతా సమావేశాల్లో నేర్పుతారు.

7.2.11. ఖాతాలను అర్హులైన వారందరి పేరున తెరవడానికి నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి శిబిర పద్ధతిలో తెరుస్తారు. తరువాత నుంచి ఖాతాలు తెరిచే ప్రక్రియ మామూలుగానే జరుగుతుంది. స్థానికంగా అందుబాటులో ఉన్న సాధనాల ద్వారా శిబిరం ఏ రోజున, ఏ సమయంలో నిర్వహిస్తారో ముందుగానే ప్రచారం చేయడం జరుగుతుంది. ప్రభుత్వ, బ్యాంకు అధికారుల సమన్వయంతో శిబిరాలు నిర్వహిస్తారు. ప్రతి శిబిరంలోను ఖాతాలు తెరవడానికి తగినన్ని దరఖాస్తులు, ఇతర స్టేషనరీ ఉండే విధంగా బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) & బ్యాంకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలి.

7.2.12. ప్రతి గ్రామంలో 100% పని పూర్తయ్యేవరకు బ్యాంకులు అవసరమైతే ఒక శిబిరం కన్న ఎక్కువ శిబిరాలు నిర్వహించవలసి ఉంటుంది.

7.2.13. స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జి) సభ్యులకు బ్యాంకు ఖాతాలు తెరవడానికి జాతీయ గ్రామీణ ఉపాధి మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) సహకారం తీసుకోవాలి.

7.2.14. భారత ప్రభుత్వ ఆర్థిక సమ్మిళితత్వ విధానంలో ఖాతాల ద్వారా నిధులందించడానికి వీలుగా కేంద్ర భవిష్యనిధి కమిషనర్‌ను (సిపిఎఫ్‌సి) సార్వత్రిక ఖాతా సంఖ్య (**యుఎఎన్**) కోసం **ఇపిఎఫ్ఒ** సభ్యులందరికి ఖాతాలు తెరవమని నిర్దేశించడం జరిగింది. అందుకని సిపిఎఫ్‌సి 2014 ఆగస్టు, సెప్టెంబరు నెలలో తన సభ్యులందరి కోసం బ్యాంకు ఖాతాలు తెరవడానికి ప్రత్యేక కార్యక్రమం చేపడతారు. ఖాతాలు లేని కుటుంబాలకు ప్రధానమంత్రి జన్-ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు తెరవడానికి, ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ)తో

మెరుగైన సమన్వయం కోసం ఎస్ఎల్‌బిసి అదనపు భవిష్యనిధి కమిషనర్‌ను (పిఎఫ్‌సి) / ఆర్‌పిఎఫ్‌సి గ్రేడ్–1ను సభ్యులుగా కో ఆప్ట్ చేసుకొనవచ్చు. లీడ్ బ్యాంక్ మేనేజర్లు కూడ **ఇపిఎఫ్ఒ** ప్రతినిధిని జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సభ్యులుగా కో ఆప్ట్ చేసుకొని భవిష్యనిధి సంస్థల వద్ద శిబిరాలు నిర్వహించవచ్చు.

7.2.15. ఖాతాదారులందరికి ఆరు నెలల పాటు సంతృప్తి కరంగా పొదుపు ఖాతా నిర్వహించిన తర్వాత వారి రుణ చరిత్రను పరిశీలించి రూ. 5,000/- ఓవర్ డ్రాఫ్ట్ (ఒడి)ను ఇస్తారు. ఈ OD రుణాలపై బ్యాంకు లకు ప్రభుత్వం ఏర్పాటు చేసే 'రుణ హామీ నిధి' ద్వారా రక్షణ ఉంటుంది. దీనిని గురించి ఈ పత్రం 7.4 విభాగంలో వివరించడం జరిగింది. ఈ ఖాతాల వడ్డీరేటును బేస్ రేటు + 2% లేదా 12% రెండింటిలో ఏది తక్కువైతే అదిగా ప్రతిపాదించారు (రుణ హామీ నిధికి చెల్లించాల్సిన రుసుముతో సహా). ప్రభుత్వమిచ్చే అన్ని ప్రయోజనాలు ఈ ఖాతాలో చేరతాయి - తద్వారా ODపై వడ్డీ తీర్మానం అవుతుంది. మరియు ఖాతాలలో లావాదేవీలు చురుకుగా సాగుతుంటాయి.

7.2.16. ఈ ఉద్యమం చేపట్టిన మూడు నెలలలోపు బ్యాంకులు గ్రౌండ్ సర్వే నిర్వహించి కుటుంబాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందించడంపై ఖచ్చితమైన నివేదికను అందజేస్తాయి.

7.2.17. జిల్లాలోని అన్ని కుటుంబాలకు బ్యాంకు ఖాతాలు తెరవగానే, జిల్లా మేజిస్ట్రేటు ఈ మేరకు ఒక ధృవపత్రాన్ని జారీచేస్తారు, అప్పుడు జిల్లాలో 100% ఖాతాలు తెరవడం పూర్తయిందని ప్రకటిస్తారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో ఖాతాలు తెరవడం పూర్తయిన రాష్ట్రాలను 100% ఖాతాలు తెరిచిన రాష్ట్రాలుగా ప్రకటిస్తారు.

- **క్రియాసూత్రాల సారాంశం:**
  - గ్రామీణ ప్రాంతాల్లో 6 కోట్ల బ్యాంకు ఖాతాలు తెరవాల్సి ఉంటుంది.
  - అదనంగా, పట్టణ ప్రజల్లో 1.5 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు తెరవాలి.
  - ఏ బ్యాంకులోను ఖాతాలేని ప్రజలను గుర్తించడం.
  - లావాదేవీలు లేని ఖాతాలను పునరుద్ధరించడం.
  - శిబిర పద్ధతిలో గ్రామస్థాయిలో బ్యాంకు ఖాతాలు తెరవడం.
  - శిబిర పద్ధతిలో పట్టణ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాలు తెరవడం.
  - **కెసిసి** ఖాతాలు లేని వారందరికి **'రుపే' డెబిట్ కార్డు** ఇస్తారు. **కెసిసి** లబ్ధిదారులకు చేతిరాత పాస్‌బుక్‌ల స్థానంలో **'రుపే' ఎటిఎం** కార్డులు ఇస్తారు. ఖాతాదారు పేరు మరియు ఆధార్ సంఖ్యతో కూడిన వ్యక్తిగత కార్డు లివ్వడంపై దృష్టి కేంద్రీకరిస్తారు.
  - తక్కువ స్థాయి ఫోన్లను ఉపయోగించి నగదు తీయడం, చెల్లింపులు, బ్యాంకుల ద్వారా నగదు బదిలీ సౌకర్యాలు ఉపయోగించుకొనేలా మొబైల్ బ్యాంకింగును వాడతారు.
  - దీనితోపాటుగా, ఆర్థిక సమ్మిళితత్వాన్ని మరింత విస్తృతం చేసేందుకు మొబైల్ వాలెట్‌ను వాడతారు.

**7.3. ఆర్థిక సాక్షరత, రుణ సలహాలు (ఎఫ్ఎల్‌సిసి)– తగినన్ని ఆర్థిక సాక్షరతా కేంద్రాలు నెలకొల్పడం (ఎఫ్ఎల్‌సి) మరియు ఆర్థికంగా సమ్మిళితం కాని వారిలో ఆర్థిక అక్షరాస్యతను పెంచే యంత్రాంగాన్ని తయారు చేయడం.**

ఈ ముఖ్యమైన స్తంభం ప్రజలు ఆర్థిక ప్రణాళిక తయారుచేసుకోడానికి, రుణం పొందడానికి సరైన అవగాహన ఇచ్చుటపై ముఖ్యంగా దృష్టి పెడుతుంది. ప్రజలు రుణం తీసుకొనడానికి ముందుగానే నియతమైన ఆర్థిక వ్యవస్థను గురించి, పొదుపు, రుణం, సమయం దాటకుండా తిరిగి చెల్లించడం, మంచి రుణ చరిత్రను కలిగి ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకొని ఉండడం మంచిదని సూక్ష్మరుణ సంస్థల, **ఎస్‌హెచ్‌జి**ల అనుభవాలు



తెలుపుతున్నాయి. ఆర్థిక సాక్షరతను వ్యాప్తి చేసే ప్రధాన పద్ధతులలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను **(ఎఫ్ఎల్సిసిలు)** ఏర్పాటు చేయడం ఒకటి. దీనివల్ల ఉచిత ఆర్థిక అక్షరాస్యత / విద్య మరియు రుణ సలహాలు లభిస్తాయి. **ఆర్‌బిఐ** తెల్పిన ప్రకారం, 2013 మార్చి చివరికి 718 ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు (ఎఫ్ఎల్సిలు) ఏర్పాటు చేయబడ్డాయి. 2012-13 మధ్యకాలంలో 2.2 మిలియన్ల మందికి అవగాహనా సదస్సులు, శిక్షణాశిబిరాలు, ఉపన్యాసాల ద్వారా తెలివిడి కలిగించారు. అయితే ఈ **ఎఫ్ఎల్సి** లలో చాలావరకు గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పలేదు. ప్రస్తుత ప్రణాళికలో **ఎఫ్ఎల్సి**లను బ్లాక్ స్థాయిలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. బ్యాంకుల నుంచి రుణం పొందడం, అనియత ఆర్థిక వ్యవస్థ వల్ల జరిగే దోపిడీ నుంచి బయటపడడంపైనే దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుంది.

7.3.1. సమర్థమైన ఆర్థిక సమ్మిళితత్వానికి ఆర్థిక అక్షరాస్యత ముందస్తు అవసరం. దీనివల్ల సమాజంలో ఆర్థిక సేవలు అందని, ఆర్థిక సేవలు అందుకోలేని వర్గాల వారికి ఆర్థిక సేవలు అందుతాయి. వినియోగదారులకు నేడు ఆర్థిక మార్కెట్లు వివిధ రకాల అవకాశాలను ఇస్తున్నాయి. అయితే ఆర్థిక అక్షరాస్యత వల్ల వినియోగదారులు మంచి అవకాశాలను గురించి వివరంగా తెలుసుకోగలరు. అవకాశాలు తెలుసుకోవడం వలన ఆర్థికసేవలకు డిమాండు పెరుగుతుంది.

7.3.2. భారతదేశం వంటి భిన్న సామాజిక, ఆర్థిక స్థితులున్న దేశాల్లో వనరులు లేని బీదలకు, కనాకష్టంగా నిరంతరం ఆర్థిక ఒత్తిళ్ళకు లోబడే వారికి ఆర్థిక అక్షరాస్యత అవసరం. ఆర్థిక జాగృతి వ్యవస్థితంగా లేనప్పుడు బీదలు ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయాల వైపు మొగ్గుతారు.

7.3.3. ఆర్థిక మార్కెట్లకు సంబంధించి సాంకేతికత, నియంత్రణ, బలమైన వ్యవస్థల విషయంలో భారత దేశం ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన దేశాలలో చేరుతుంది. బీదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా సమస్యలతో వర్ధమాన దేశమైన భారత దేశానికి ఆర్థిక సాక్షరత అత్యవసరం. ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఆర్థిక స్థిరత్వానికి ఆర్థిక అక్షరాస్యత ముఖ్యమైన అవసరం. సాక్షరతా స్థాయిలు తక్కువగా ఉండడం, జనాభాలో అత్యధికులు నియత ఆర్థిక వ్యవస్థకు ఇప్పటికీ దూరంగా ఉండడం వల్ల భారతదేశానికి ఆర్థిక సాక్షరత మరింత ముఖ్యం.

7.3.4. మనదేశంలో పొదుపు **జిడిపి** శాతంగా చూస్తే మంచి స్థాయిలో ఉన్నప్పటికీ ఈ పొదుపును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో గమనిస్తే ఆందోళన కలుగుతుంది. ఇంకా, భారతీయులలో కొద్దిమందికి మాత్రమే ఆదిష్ట ప్రభుత్వ సాయంతో నడిచే సామాజిక భద్రతా పథకాలు ఉన్నాయి. పొదుపు బాగా చేసే వారిగా ఉన్న మనదేశ ప్రజలు క్రమేపీ పెట్టుబడి పెట్టే వారిగా మారాలి. ప్రతివారు భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేస్తారు. కాని అదనంగా వున్న డబ్బుని దాయడమే తప్ప కుటుంబ బడ్జెట్, అవసరాల ప్రాధాన్యతలను గమనించి పొదుపు చేయరు.

7.3.5. **ఆర్థిక నిరక్షరాస్యత ప్రభావం :** బీద ప్రజలు తాము తీర్చలేని రుణాలను తీసుకుంటారని సూక్ష్మ రుణాల రంగంలోని ఇటీవలి అనుభవాలు తెలుపుతున్నాయి. రైతులు కూడా చెల్లించలేని రుణాలను తీసుకున్నారు. అప్పుల బాధలతో చాలామంది ఆత్మహత్య చేసుకున్నారు. ఆర్థిక సమ్మిళితత్వంతో పాటుగా, ఆర్థిక అక్షరాస్యత పెరిగితేనే పరిస్థితి మెరుగవుతుంది. లేకపోతే బీదలకు సాయం చేయడానికి బదులుగా వారిని మరిన్ని కష్టాలకు గురి చేసినట్లవుతుంది.

7.3.6. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ **(ఎన్ఐఎస్ఎమ్)** జాతీయ ఆర్థిక విద్యా కేంద్రాన్ని **(ఎన్సిఎఫ్ఇ)** భారతదేశంలో ఆర్థికరంగ నియంత్రణ చేసేవారి మద్దతుతో నెలకొల్పింది. **ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎ, పిఎఫ్ఆర్‌డిఎ, ఎఫ్ఎంసి**ల సహకారంతో భారతదేశంలో ఆర్థిక సమ్మిళితత్వానికి, ఆర్థిక సాక్షరతను ముందుకు తీసుకువెళ్ళడానికి ఇది కృషి చేస్తోంది. ఎన్సిఎఫ్ఇ పాత్ర, పనితీరులను బలోపేతం చేయడం జరుగుతుంది.

7.3.7. **ఆర్‌బిఐ** ద్వారా "డిపాజిటర్ విద్యా జాగృతి నిధి

పథకం 2014" అమలవుతున్నది. పదేళ్ళు, ఆ పైన డిపాజిటర్లు తీసుకోని ధనం నుంచి ఈ నిధి స్థాపించబడింది. ఈ నిధిలో కొంత భాగాన్ని ఆర్థిక సాక్షరతా జాగృతి కోసం ఉపయోగించవచ్చు. ఈ మొత్తాన్ని ఉపయోగించుకొనడానికి ఆర్‌బిఐని సంప్రదించాలి.

7.3.8 గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖలోని జాతీయ గ్రామీణ ఉపాధి మిషన్ (**ఎన్ఆర్ఎల్ఎం**), గృహ నిర్మాణ, పట్టణ పేదరిక నిర్మూలన మంత్రిత్వ శాఖ లోని జాతీయ పట్టణ ఉపాధి మిషన్ (**ఎన్‌యు ఎల్ఎం**) కలిసి పనిచేస్తే ఆర్థిక అక్షరాస్యతను సాధించగలవు. దీనికోసం **ఎన్ఆర్ఎల్ఎం, ఎన్‌యు ఎల్ఎం**లలో పనిచేసే ఎన్జీవోలను ఉపయోగించు కొనవచ్చు.

7.3.9. మౌలిక ఆర్థిక అక్షరాస్యతను కల్పించడంతో పాటు **ఎటిఎం** కార్డు ఉపయోగించడం, ఓవర్‌డ్రాఫ్ట్ బాకీని చెల్లించడం వలన కలిగే ప్రయోజనాలను ఖాతాలు తెరవడానికి పెట్టే శిబిరాలలో ప్రజలకు చెప్పాలి.

7.3.10. గ్రామీణ శాఖలలో ఆర్థిక అక్షరాస్యతా విభాగాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది.

7.3.11. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (**ఐబిఎ**) ఆర్థిక సాక్షరతా సమచారాన్ని ప్రమాణీకరిస్తుంది. దీనిని తరువాత ప్రాంతీయ భాషలలోకి మార్చి వ్యాప్తి చేస్తారు.

7.3.12. ఆర్థిక సాక్షరతా వ్యాప్తిలో **జెఎల్‌జిలు & ఎస్‌హెచ్‌జిలు** సహాయం చేస్తాయి. జెఎల్‌జిలు / ఎస్‌హెచ్‌జిలు చేసే ఆర్థిక సాక్షరతా ప్రచారాన్ని పర్యవేక్షించవలసిన బాధ్యత నాబార్డులోని జిల్లా అభివృద్ధి మేనేజర్ (**డిడిఎం**)ది. రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ బాధ్యత నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్‌ది.

- **క్రియా సూత్రాల సారాంశం:**
  - ఎఫ్ఎల్‌సిసిలను పునర్నవీకరించి బ్లాక్ స్థాయి వరకు వాటి పరిధిని విస్తరించడం.
  - భాగస్వాములందరితో కలిసి సంప్రదించి ఆర్థిక సాక్షరతా బోధనావళికి తుది రూపునివ్వడం.
  - వీడియో సమావేశాల ద్వారా శిక్షణ ఇచ్చుటకు సాంకేతికతను సమర్థంగా ఉపయోగించుట.
  - పర్యవేక్షణ, పని ప్రగతి ఎలా ఉందో గమనించడం.

**7.4. రుణ హామీ నిధి**

ఈ ప్రణాళికలో నాలుగో స్తంభం రుణ హామీ నిధి ఏర్పాటు. దీనిని జాతీయ రుణ హామీ కార్పొరేషన్‌లో స్థాపించాలని ప్రతిపాదించడం జరిగింది. ఆర్‌బిఐ అంచనా ప్రకారం 2014 మార్చి నాటికి, 5.90 మిలియన్ల మౌలిక బ్యాంకింగు ఖాతాలు రూ. 16 బిలియన్ల ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని పొందాయి. (మార్చి 2013 నాటికి ఈ అంకెలు వరుసగా 3.92 మిలియన్లు, 1.55 బిలియన్లు)

అయితే 242 మిలియన్ల ఖాతాలను 2014 మార్చి నాటికి తెరిస్తే వీటిలో అతి తక్కువ ఖాతాలలో మాత్రమే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని ఉపయోగించు కున్నారు. దీనికి కారణాలు :

ఎంపిక చేసిన కొన్ని ఖాతాలలో ప్రతిదానికి రూ. 2500/- హద్దు.

ఈ ఖాతాలలో బకాయిలు పెరగవచ్చున్న భావనతో బ్యాంకులు ఈ రుణాలు ఇవ్వడానికి వెనుకంజ వేయడం.

7.4.1. రూ. 5000/- వరకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం వల్ల పలు రకాల లాభాలున్నాయని చెప్పవచ్చు.

7.4.1.1. ఈ అత్యవసర నిధి ఉంటే అప్పు తీసుకునే బీద వ్యక్తి మౌలిక అవసరాలైన ఆరోగ్యం, పంట వేసుకోవడం వంటివాటికి కష్టపడనవసరం లేదు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వడ్డీ వ్యాపారుల కోరల నుంచి కాపాడడమే దీని ఉద్దేశ్యం.

7.4.1.2. ఈ ఖాతాను సరిగా నిర్వహించడం నేర్చుకొంటే మంచి రుణ చరిత్ర ఏర్పడి, మున్ముందు పెద్ద రుణం తీసుకోడానికి తొలి అడుగు అవుతుంది. బ్యాంకులు కూడా అతడి భవిష్యత్తు అవసరాలను గుర్తించడానికి ఇది తోడ్పడుతుంది.

7.4.1.3. ఖాతాలో 6 నెలల పాటు సంతృప్తికరమైన లావా దేవీల తర్వాత పొదుపు / రుణ చరిత్రలను చూసి రూ. 5000/- వరకు ఓవర్ డ్రాఫ్ట్ ఇస్తారు (ఇది రుణం. గ్రాంటు కాదు).

7.4.1.4. ఒక ఏడాది కన్న ఎక్కువ కాలం మంచి రుణ చరిత్ర ఉన్న వారికి బ్యాంకులు రుణ పరిమితిని ఎక్కువ చేయవచ్చు.

7.4.2. ప్రస్తుత ప్రణాళిక రూ. 1,000కోట్ల మూలధనంతో

'రుణ హామీ నిధి'ని ఏర్పాటు చేసి, మౌలిక బ్యాంకింగు ఖాతాలలో ఓవర్‌డ్రాఫ్ట్‌లలోని బకాయిలకు హామీగా ఉంచాలని ప్రతిపాదిస్తున్నది. 2013 అంచనాల ప్రకారం 18.2 కోట్ల మౌలిక బ్యాంకింగు ఖాతాలున్నాయి. పథకం పూర్తయ్యే నాటికి 7.5 కోట్ల ఖాతాలు అదనంగా చేరతాయి. 25 కోట్ల కుటుంబాలలో 12 కోట్ల మందికి **'కెసిసి'** ఉంది. మిగిలిన 13 కోట్ల కుటుంబాలకు రూ. 5000/- వరకు ఓవర్ డ్రాఫ్ట్ అంటే మొత్తం రూ. 65,000 కోట్లు. 2/3 వంతుల కుటుంబాలు ఓవర్ డ్రాఫ్ట్ తీసుకుంటే మొత్తం రూ. 43000 కోట్లు. 1:10 లివరేజ్ నిష్పత్తి నుపయోగిస్తే మనకు కాలక్రమంలో రూ. 4300 కోట్లు కావాల్సి ఉంటుంది. అందుకని ముందుగా రూ. 1000 కోట్లు మూలధనం ఉండాలని ప్రతిపాదించడం జరిగింది. ఈ మూలధనం భారత ప్రభుత్వ బడ్జెట్‌కు తటస్థంగా ఉంటుంది.

నాబార్డు నిర్వహించే 'ఆర్థిక సమ్మిళితత్వ నిధి' **(ఎఫ్ఐఎఫ్)** దీనికి నిధులను ఇస్తుంది.

- **క్రియా సూత్రాల సారాంశం :**
  - 'రుణ హామీ నిధి'ని ఏర్పాటు చేయడం.

**7.5. లఘు బీమా పథకాలు**

ఈ ప్రణాళికలో అయిదో స్తంభం ప్రజలకు సూక్ష్మ బీమా ఏర్పాటు చేయడం. బీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ **(ఐఆర్‌డిఎ)** సూక్ష్మ బీమా పాలసీలు అనే ప్రత్యేక బీమా పాలసీలు రూపొందించి సమాజంలోని బలహీన వర్గాలను బీమా పరిధిలోకి తెచ్చింది. **ఐఆర్‌డిఎ సూక్ష్మ-బీమా** నిబంధనలు (2005), సూక్ష్మ బీమాను నిర్వచించి సాధికారపరిచింది. సూక్ష్మ బీమా పాలసీ అనేది పాలసీ మొత్తం విలువ రూ. 50,000 లేదా అంతకు తక్కువ కలిగిన సాధారణ లేదా జీవిత బీమా పాలసీ కావచ్చు.

సాధారణ సూక్ష్మ బీమా పాలసీ ఇలా ఉండవచ్చు:

- ఆరోగ్య బీమా ఒప్పందం
- క్రిందివాటికి సంబంధించిన బీమా కావచ్చు:

  1 ఆవాసం (పూరిల్లు)

  2 పశు సంపద

  3 పనిముట్లు / ఉపకరణాలు లేదా

  4. వ్యక్తిగతమైన ప్రమాద బీమా ఒప్పందం.

  ఇవి వ్యక్తిగతంగాను, సామూహికంగాను ఉండవచ్చు.
- జీవిత సూక్ష్మ బీమా పాలసీ
- కాలవ్యవధిగల బీమా ఒప్పందం. దీనికి ప్రీమియం తిరిగి చెల్లించడం గాని, చెల్లించకపోవడం గాని ఉంటుంది.
- ఎండోమెంటు బీమా ఒప్పందం లాంటిది లేదా
- ఆరోగ్య బీమా ఒప్పందం
- ఇవి ప్రమాదబీమాతోగాని, లేకుండాగాని ఉండవచ్చు. వ్యక్తిగతంగాగాని, సమూహానికి గాని ఉండవచ్చు.

7.5.1. కంపెనీల నిబంధనలలో బీమా తీసుకొనే వారికోసం నిబంధనలు సరళంగా ఉన్నాయి. వీరు సంయుక్త బీమా పాలసీలు లేదా ప్యాకేజీ బీమాలు అంటే జీవిత, సాధారణ బీమా రెంటినీ కలిపి తీసుకొనవచ్చు. క్రింద తెల్పిన ఏజంట్ల ద్వారా సూక్ష్మ బీమా వ్యాపారం జరుగుతుంది.

- ప్రభుత్వేతర సంస్థలు
- స్వయం సహాయక సంఘాలు
- సూక్ష్మ రుణ సంస్థలు.

7.5.2. కంపెనీల చట్టం కింద నమోదైన సంస్థలతో సహా **బిసిఎ**లుగా నియమించబడిన అన్ని సంస్థలకూ సూక్ష్మ బీమా ఏజెంట్లుగా సూక్ష్మ బీమా పాలసీలు అమ్మడానికి **ఐఆర్‌డిఎ** అనుమతి ఇచ్చింది.

7.5.3. సూక్ష్మ బీమా కార్యక్రమం నిలకడగా పెరిగింది. చాలామంది జీవిత బీమా చేయించుకున్నవారు సూక్ష్మ బీమా కార్యకలాపాలు నిర్వహించారు. ప్రతి ఏటా కొత్త పాలసీలు ప్రవేశపెడుతున్నారు. పంపిణీ నెట్‌వర్క్ కూడా బాగా బలపడింది. కొత్త వ్యాపారం పరిమాణంలో చిన్నదైనా మంచి ఎదుగుదల కనిపించింది. సూక్ష్మ బీమా వ్యాపారం ఎక్కువగా గ్రూప్ పోర్ట్‌ఫోలియోలా లభిస్తుంది. దీనికి భారత జీవిత బీమా సంస్థ **(ఎల్ఐసి)** ఎక్కువగా దోహదం చేస్తుంది. అంటే పాలసీలు అమ్మడంలోను, సూక్ష్మ బీమా ఏజంట్ల సంఖ్యలోను కూడ.

7.5.4. **ఐఆర్‌డిఎ** (సూక్ష్మ బీమా) నిబంధనలు (2005) ప్రకటించిన తర్వాత, బీదల అవసరాలు తీర్చే బీమా పథకాల రూపకల్పనలో నిలకడైన ఎదుగుదల కనిపించింది. నిబంధనలలోని సరళత్వం వల్ల పాలసీదార్లు సంయుక్త పాలసీలు గాని, ప్యాకేజ్ బీమాలు గాని తీసుకొనవచ్చు.

7.5.5. బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు) యంత్రాంగాన్ని సూక్ష్మ బీమా పాలసీలు అమ్మే విధంగా ప్రోత్సహించి **ఆమ్ ఆద్మీ బీమా యోజన** లాంటి పథకాలను పూర్తిగా వర్తింపజేస్తారు.

- **క్రియా సూత్రాల సారాంశం:**
  - విస్తరణ / పంపిణీ యంత్రాంగానికి సూక్ష్మ బీమా పాలసీలు ఇచ్చేలా సాధికారతనివ్వడం, ఆమ్ ఆద్మీ బీమా యోజన లాంటి పథకం పూర్తిగా వర్తించేలా చేయడం (అంచనా లక్ష్యం 12 కోట్ల కుటుంబాలకు ఇప్పటివరకు 4.6 కోట్లకు పూర్తయింది).
  - 'ఆధార్'తో సూక్ష్మ బీమాను సిఎస్‌సి నుంచి ప్రింటు చేసుకోవచ్చు.

**7.6. అవ్యవస్థిత రంగ పింఛను పథకం – స్వావలంబన్:**

ఈ ప్రణాళికలో ఆరవది, చివరిదైన ఈ స్తంభం, వృద్ధాప్యంలో ఆదాయ భద్రతకు సంబంధించినది. అవ్యవస్థిత రంగంలో దాదాపు 400 మిలియన్లు (భారత జనాభాలో పనిచేసే వారిలో 85% కన్న ఎక్కువ) మంది పనిచేస్తున్నారు. వీరిలో కనీసం 120 మిలియన్ల మహిళలు ఉన్నారు. వీరిలో చాలామందికి వృద్ధాప్యంలో ఆదాయ భద్రత పథకమేదీ అందుబాటులో లేదు. పనిచేసే కాలంలో శ్రామిక మార్కెట్‌లో ఉండడం, నిలకడలేని ఆదాయం, సామాజిక భద్రతకు అవకాశం లేక అవ్యవస్థిత కార్మికులు ఆర్థికపరమైన ఆటుపోట్లకు లోనవుతుంటారు.

'స్వావలంబన్' పథకాన్ని భారత ప్రభుత్వం 2010 అక్టోబరులో చారిత్రాత్మకంగా ప్రవేశపెట్టింది. అవ్యవస్థిత / అనియత రంగ కార్మికులకు వృద్ధాప్యంలో ఆదాయ భద్రత కల్పించడానికి ఇది ఉద్దేశించబడినది. ఈ పథకం ఉద్దేశ్యం అనియత రంగ కార్మికులు పనిచేసే కాలంలో చిన్న మొత్తాల్లో పొదుపు చేస్తూ వృద్ధాప్యంలో పింఛను పొందేలా చూడడం. 'స్వావలంబన్' పథకం భారత ప్రభుత్వం నుంచి అందే నిధులను కూడా స్వీకరించి ఈ పథకాన్ని ప్రోత్సహించడానికి, పొదుపు సమీకరణకు ఉపయోగిస్తుంది.

**స్వావలంబన్ పథకం ప్రయోజనాలు:**

- ఈ పథకం 18 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న, అనియత రంగంలో పనిచేస్తున్న భారత పౌరులెవరికైనా వర్తిస్తుంది. అనియత రంగంలో పనిచేస్తున్న వారు అంటే పదవీ విరమణ పథకంగాని, ఏ రకమైన సామాజిక భద్రతా పథకంగాని, వర్తించకుండా కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు లేదా స్వయం ప్రతిపత్తిగల సంస్థలలో / సిపిఎస్‌యులలో రెగ్యులర్ ఉద్యోగంలో లేని వ్యక్తులు.
- భారత ప్రభుత్వం ఏడాదికి రూ. 1000 ని కొంత కాలం వరకు అర్హులైన **'ఎన్‌పిఎస్'** స్వావలంబన్ ఖాతాల్లో వేస్తుంది. చందాదారు ఏడాదికి కనీసం రూ. 1000, గరిష్టంగా రూ. 12000 జమ చెయ్యాలి. భారత ప్రభుత్వం ఇచ్చే సహ విరాళం 2016–17 వరకే ఉంటుంది.
- చందాదారు నిర్దిష్ట వయస్సులో బయటికి రావచ్చు. అప్పటివరకు సమకూరిన మూలధనంలో కొంతమొత్తాన్ని చందాదారుకు ఇచ్చి, మిగిలిన దాన్ని వార్షికంగా చెల్లిస్తారు.
- ఈ పథకాన్ని పిఎఫ్‌ఆర్‌డిఎ (పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ) క్రమబద్ధీకరించి నిర్వహిస్తుంది. ఇది పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటైన చట్టబద్ధమైన సంస్థ.
- స్వావలంబన్ తక్కువ ఖర్చుతో నడిచే ఆకర్షణీయమైన విధానం. అధునాతన జాతీయ పింఛను విధానం ద్వారా పనిచేస్తుంది. పూర్తిగా సమాచార సాంకేతిక వ్యవస్థపై ఆధారపడి, వృత్తి నిపుణులైన నిధి మేనేజర్ల సలహాతో నిధుల పెట్టుబడి పెట్టడం, చందాదారుల ప్రయోజనం కాపాడే విచక్షణాత్మక పెట్టుబడి మార్గదర్శకాలను అనుసరించడం చేస్తుంది.
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, జార్ఖండ్, హర్యానా, ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీలోని ఎన్‌సిటి ప్రభుత్వం, అస్సాం, రాజస్థానుల్లోని పలు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు వివిధ సమూహాలకు వివిధ రకాల పథకాలను అమలు

చేశాయి. వీరిలో కొందరు స్వావలంబన్ ఖాతాల లబ్ధిదారుల కోసం అదనపు సహ విరాళాలను కూడా ఇస్తున్నారు.

**స్వావలంబన్‌లో చేరడం ఎలా:**

- **ఎన్‌పిఎస్** / స్వావలంబన్ క్షేత్ర స్థాయి మధ్యవర్తులైన 'అగ్రిగేటర్ల' ద్వారా నిర్వహింపబడుతుంది. వీరు చందాదారుకు, ఎన్‌పిఎస్ వ్యవస్థకు మధ్య ఇంటర్ ఫేస్‌ను అందిస్తారు. వారు పిఎఫ్ఆర్‌డిఎ నిబంధనల ప్రకారం చందాదారులకు ప్రత్యక్షంగా సేవలను అందిస్తారు. 79మంది అగ్రిగేటర్లలో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, పలు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, **ఎంఎఫ్ఐ**లు మొదలైనవి 80,000 పైగా నమోదైన సంప్రదింపుల కేంద్రాలు కలిగి ఉంటారు. వీటిని ఎన్ఎల్‌సిసిలు అంటారు.
- ఈ అగ్రిగేటర్లను అతి నిశితమైన ప్రక్రియ ద్వారా **పిఎఫ్ఆర్‌డిఎ** నమోదు చేస్తుంది.
- **ఎన్‌పిఎస్** / స్వావలంబన్ కింద సేవలను అందించ డానికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారత ప్రభుత్వం భరిస్తుంది.

**ఎన్‌పిఎస్ / స్వావలంబన్ పథకం పనితీరు**

- ఈ పథకానికి బ్రహ్మాండమైన స్పందన వచ్చింది. నాలుగేళ్ళ నిర్వహణ సమయంలో 75 శాతం **సిఎజిఆర్**ను నమోదు చేసింది.
- అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్మికులు, నిర్మాణ కార్మికులు, మహిళా **ఎస్‌హెచ్‌జి**లు పెద్ద సంఖ్యలో ఈ పథకంలో చేరారు.
- ఈ పథకంలో చేరిన విశిష్ట చందాదారుల సంఖ్య 2.7 మిలియన్లు దాటింది.
- 2013-14 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1.6 మిలియన్ చందాదారులు స్వావలంబన్ సహ విరాళాన్ని అందుకున్నారు.
- అర్హులైన చందాదారుల్లో 50 శాతం మంది 40 సంవత్సరాల లోపు వయస్సువారు. 70 శాతం పైగా మహిళలు. అందువల్ల దీర్ఘకాలిక చందా పింఛను పథకంగా ఈ పథకం అర్హులైన చందాదారులను చేర్చుకోగలిగింది.
- 2014 మార్చి వరకు ప్రభుత్వమిచ్చిన సహ విరాళం రూ. 363 కోట్లు కాగా, చందాదారులు జమ చేసినది రూ. 564 కోట్లు. అంటే పథకం అనియత రంగ చిన్న మొత్తాల పొదుపులో ప్రభుత్వ పెట్టుబడికి 1.6 రెట్లు హెచ్చయింది. దీనితో కార్మికులకు వృద్ధాప్య ఆదాయ భద్రత కల్పించుటకు కృషి చేస్తున్నారు.
- 2010-11లో మొత్తం 3,01,980 మంది చందాదార్లు, 2011-12లో 6,43,979 మంది చందాదార్లు, 2012-13లో 11,01,079 చందాదార్లు లబ్ది పొందారు. 2013-14 ఆర్థిక సంవత్సరం నాటికి 15,94,790 మంది చందాదార్లు లబ్ధి పొందగలరు.
- బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంటు) ద్వారా విస్తరణ బాగా చేయవచ్చు.

**ఇంకా ఎక్కువ తెలుసుకొనదానికి / 'ఎన్‌పిఎస్ స్వావలంబన్' లో చేరడానికి**

> **సంప్రదించండి : కాల్ సెంటర్ : 1800110708**
> **ఎస్ఎమ్మెస్ పంపండి : type NPS and SMS it to 56677 (ప్రామాణిక రేట్లు వర్తిస్తాయి)**
> **వెబ్‌సైట్‌ను సందర్శించండి: www.pfrda.org.in**

- **క్రియా సూత్రాల సారాంశం :**
  - స్వావలంబన్ వంటి పింఛను పథకం లక్ష్యాలు నెరవేరుటకు విస్తరణ / పంపిణీ యంత్రాంగాన్ని పూర్తిగా ఉపయోగించండి.
  - దేశంలో 35 కోట్ల మంది అనియత కార్మికు లున్నారు. 31.3.2014 నాటికి వీరిలో 15.94 లక్షల మంది NPS చందాదారులైనారు.

# ఆర్థిక సమ్మిళితత్వంలో సాంకేతిక విజ్ఞానం పాత్ర

## 8. ఆర్థిక సమ్మిళితత్వంలో సాంకేతిక విజ్ఞానం పాత్ర

1. సాంకేతికత, ఆర్థిక సమ్మిళితత్వం బ్యాంకింగు భాషలో ఎక్కువగా మాట్లాడే మాటలయ్యాయి. ఆర్థిక సమ్మిళితత్వంలో ప్రధానమైన అవరోధం ఏమిటంటే తక్కువ టర్నోవర్‌తో ఎక్కువమందికి సేవ చేయాల్సి రావడంవల్ల భరించలేనంత వ్యయం జరుగుతున్నది. ఖర్చుని భరించగలిగేంత స్థాయికి తేవడానికి, దూరంగా / దేశంలో మారుమూల ఉన్న ప్రదేశాలకు చేరేలా చెయ్యాలంటే సాంకేతిక నైపుణ్యాన్ని సమర్థ వంతగా ఉపయోగించుకొనడమే మార్గం.

2. దేశంలోని మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగు సౌకర్యాలు వ్యాప్తి చేయాలంటే, అధునాతనమైన సాంకేతిక సేవలు **ఇ-కెవైసి, ఐఎంపిఎస్, ఎఇపిఎస్,** మొబైల్ బ్యాంకింగు మొదలైనవి అందించాలి. వీటివల్ల ఖర్చులు తగ్గుతాయి. సౌకర్యం, సేవల వేగం పెరుగుతుంది. బ్యాంకుల వ్యాపార నమూనాలు, టెలికం ఆపరేటర్లు, ఇతర భాగస్వాములు కలిసి పనిచేయాల్సి వుంటుంది.

3. **ఆర్‌బిఐ** మార్గదర్శకత్వంలో భారత జాతీయ చెల్లింపుల కార్పొరేషన్ (**ఎన్‌పిసిఐ**), బ్యాంకింగు టెక్నాలజీ అభివృద్ధి & పరిశోధన సంస్థ (**ఐడిఆర్‌బిటి**) మొదలైన సంస్థలు నూతన సాంకేతిక విజ్ఞానంతో కూడిన గణనీయమైన సేవలను అందిస్తున్నాయి.

4. ఎన్నో ఏళ్ళుగా భారత బ్యాంకింగు రంగంలో అభివృద్ధికి రిజర్వుబ్యాంకు చురుగ్గా సాంకేతిక విజ్ఞానాన్ని పెంచి పోషిస్తూ ఉంది. బ్యాంకింగు రంగంలో ప్రధానమైన సాంకేతిక అభివృద్ధి ఏమిటంటే "కీలక బ్యాంకింగు సేవల వ్యవస్థ" (**సిబిఎస్**)ను అనుసరించడం. 'సిబిఎస్' ఎక్కడైనా, ఎప్పుడైనా బ్యాంకింగు లావాదేవీలు నడిపేలా ఖాతాదారుకు సౌకర్యం పెంచడానికి ముందడుగు వేస్తోంది. ఖాతాదారులకు నాణ్యమైన, సమర్థమైన సేవలను అందించడమే కాకుండా, సిబిఎస్ పరిధిలో లేని ప్రాంతాలకు చేరి సమాచారాన్ని సమర్థ వంతంగా నిర్వహించడానికి సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఎంతైనా ముఖ్యం. **సిబిఎస్**ను అనుసరించడం వల్ల వివిధ సాంకేతిక సేవలు, **నెఫ్ట్** (**ఎన్ఇఎఫ్‌టి**), **ఆర్‌టిజిఎస్,** మొబైల్ బ్యాంకింగు, ఇంటర్నెట్ బ్యాంకింగు, **ఎటిఎం** మొదలైనవి సాధ్యమయ్యాయి. సాంకేతికత సహాయంతో అందించే సేవలు బ్యాంకింగును సాధారణ జనానికి అందుబాటులోకి తెచ్చాయి. వీటిలో కొన్ని :



- బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్బి) అన్నీ కీలక బ్యాంకింగు సేవల వ్యవస్థను (సిబిఎస్) అనుసరించడం.
- చేతితో ఉపయోగించే సాధనాలు, మొబైల్స్, కార్డులు, మైక్రో **ఎటిఎం**లు కియోస్క్‌లను ఉపయోగించి బ్యాంకు శాఖ లేకున్నా సేవలు అందించడం.
- ఈ ఫ్రంట్ – ఎండ్ సాధనాల వల్ల జరిగే లావాదేవీలన్నీ బ్యాంకుల **సిబిఎస్**తో అనంతంగా సమీకృతమై ఉంటాయి.
- ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానం **ఆర్‌టిజిఎస్** (రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్) అమలు
- ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ **(ఇసిఎస్)**
- నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ **(ఎన్ఇఎఫ్‌టి)**
- చెక్ ట్రంకేషన్ సిస్టం **(సిటిఎస్)**
- మొబైల్ ఫోనులు ఉపయోగించి బ్యాంకింగు లావాదేవీలు

5. **పిఎంజెడివై** ప్రణాళిక ఆర్థిక సమ్మిళితత్వం అనే జాతీయ మిషన్లో భాగంగా నిర్ణీత కాలంలో లక్ష్య సాధన కోసం టెక్నాలజీని బాగా ఉపయోగించుకోవాలనుకుంటోంది. ప్రధానమైన కొన్ని సేవలు కింద ఇచ్చాము:

**(i) ఎలక్ట్రానికల్లీ నో యువర్ కస్టమర్ (ఇ-కెవైసి)**

ఇ-కెవైసిని కెవైసి పరిశీలనకు సమర్థవంతమైన ప్రక్రియగా 'అక్రమార్జన చెలామణి నివారణ (రికార్డుల నిర్వహణ) నియమాలు (2005)' కింద **ఆర్‌బిఐ** అనుమతించింది. వ్యక్తిగత గుర్తింపులో మోసం, పత్రాల ఫోర్జరీల ప్రమాదాలను నివారించడానికి, కాగితం లేకుండా 'కెవైసి' పరిశీలన కోసం **యుఐడిఎఐ** 'ఇ-కెవైసి' సేవలను ప్రవేశపెట్టింది. ఇ-కెవైసి ప్రక్రియలో ఖాతాదారు సమ్మతిని తెలియజేసిన పిమ్మట అతడి / ఆమె బయోమెట్రిక్ ధృవీకరణ **యుఐడిఎఐ** డేటాబేస్ నుంచి జరిగిన తరువాత, వ్యక్తిగతమైన మౌలిక సమాచారమైన పేరు, వయస్సు, లింగం, ఫోటోలాంటివి బ్యాంకుల వంటి అధీకృత వాడకందార్లు ఎలక్ట్రానికల్‌గా వాడుకోవచ్చు. ఇది కెవైసిలో అంగీకరించదగిన ప్రక్రియ.

పైన చెప్పిన ప్రక్రియ కాగితం లేకుండా జరుగుతుంది. ఆధార్ సంఖ్య ఉన్న వారు ఖాతా తెరవడం కూడా సులువైంది. అన్ని బ్యాంకులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. లేకపోతే ఈ విధానాన్ని అనుసరించే ప్రక్రియలో ఉన్నాయి. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఖాతాలు తెరవడానికి ఇ-కెవైసి ప్రక్రియను ఉపయోగించడం జరుగుతుంది.

**(ii) మొబైల్ బ్యాంకింగు ద్వారా లావాదేవీలు**

మొబైల్ ఫోన్ విప్లవం దేశాన్ని మార్చివేస్తోంది. ఇదేవిధంగా అందుబాటు, లావాదేవీల విషయంలో ఇది బ్యాంకింగు విప్లవమవుతుంది. ఈనాడు భారతదేశంలో 886 మిలియన్ల మొబైల్స్ ఉన్నాయి. మారుమూల గ్రామాల్లో కూడా సామాన్యుడు మొబైల్ వాడడం ఈనాడు సాధారణమైపోయింది. మొబైల్ వాడకందార్లలో 1/4 వంతుల మంది గ్రామాలు / చిన్న పట్టణాల్లో నివసిస్తున్నారు. మొబైల్ ఫోన్ల విస్తృత కవరేజీ, అటువంటి ఉపకరణాల వాడకం అన్ని వర్గాల ప్రజలు చేస్తుండడం దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ సేవలు అందకుండా ఉన్న జనాభాకు ఆర్థిక సేవలు అందించడానికి వీటిని ఉపయోగించుకోవచ్చు. ప్రదేశం, సమయంతో నిమిత్తం లేకుండా వినియోగదార్లు వారి ఆర్థిక లావాదేవీలు (నిధుల బదిలీ) చేసుకొనవచ్చు. వినియోగదారు మొబైల్ నెట్‌వర్క్ రిటైలర్‌ను సంప్రదించి డబ్బు తీయడం / వెయ్యడం చేయవచ్చు. ఈ లావాదేవీ **ఎస్ఎంఎస్**ల ద్వారా జరుగుతుంది. మొబైల్ బ్యాంకింగు సేవలు 'జావా' అప్లికేషన్ ద్వారా బ్లాక్ బెర్రీ, ఆండ్రాయిడ్, ఐఫోన్లు, విండోస్ మొబైల్ ఫోనుల్లో అందుబాటులో ఉన్నాయి. వివిధ బ్యాంకింగు సేవలు-నిధుల బదిలీ, తక్షణ చెల్లింపు సేవలు, విచారణ సేవలు (నిల్వ తెలుసుకొనడం / మిని స్టేట్‌మెంటు) డిమాట్ ఖాతా సేవలు, చెక్‌బుక్ అభ్యర్థన, బిల్లు చెల్లింపులు మొదలైనవి మొబైల్ బ్యాంకింగు ద్వారా చేయవచ్చు. మొబైల్ బ్యాంకింగులో లావాదేవీల పరిమితి ఉంటుంది. ఇవి ఉచిత సేవలు. మొబైల్ బ్యాంకింగు సేవలు **ఎస్ఎంఎస్** ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయి.

బ్యాంకు ఖాతా నుంచి "మొబైల్ బ్యాంకింగు" ద్వారా మొబైల్ ఆధారిత 'పిన్' వ్యవస్థనుపయోగించి మౌలిక ఆర్థిక లావాదేవీలను జరపవచ్చు. 2012లో మొబైల్ వాలెట్ ద్వారా మొబైల్ బ్యాంకింగును ప్రారంభించారు. మొబైల్ టెలిఫోనీ, ప్రిపెయిడ్ వాలెట్లను ఉపయోగించి ఆర్థిక సమ్మిళితత్వ ప్రచారంలో భాగంగా కుటుంబాలకు బ్యాంకు సేవలు అందించవచ్చు.

**(iii) తక్షణ చెల్లింపు వ్యవస్థ (ఐఎంపిఎస్)**

2010 నవంబర్ 22న **ఎన్‌పిసిఐ** తక్షణ చెల్లింపు వ్యవస్థ (**ఐఎంపిఎస్**)ను ఆరంభించడం జరిగింది. వారంలో 7 రోజులూ బ్యాంకుల మధ్య మొబైల్ ఫోన్‌ల ద్వారా ఎలక్ట్రానిక్ నిధుల బదిలీ సేవ, ఇంటర్నెట్ బ్యాంకింగు & **ఎటిఎం**లు దీనిలో ఉంటాయి. బ్యాంకుల్లో చెల్లింపుల ప్రక్రియలో నలుగురు భాగస్వాములు ఉంటారు. అంటే (i) వేసేవారు (పంపేవారు) (ii) లబ్ధిదారు (తీసుకునేవారు), (iii) బ్యాంకులు & (iv) జాతీయ ఆర్థిక స్విచ్ – ఎన్‌పిసిఐ.

**ఐఎంపిఎస్** ద్వారా డబ్బు చెల్లించడానికి, పంపేవారు మొబైల్ బ్యాంకింగును ఉపయోగించాలి. తీసుకునే వారి మొబైల్ నెంబరు వారి బ్యాంకుతో నమోదై ఉండాలి. అప్పుడు తీసుకునే వారి ఖాతాలో డబ్బు తక్షణమే జమ అవుతుంది. నమోదు కోసం డబ్బు వేసేవారు మొబైల్ బ్యాంకింగు కోసం నమోదు చేసుకోవాలి. మొబైల్ మనీ ఐడెంటిఫయ్యర్ (**ఎంఎంఐడి**) & మొబైల్ బ్యాంకింగ్ పిన్ (**ఎంపిఐఎన్**)లను పొందితేనే లావాదేవీ ఆరంభమవుతుంది. **ఎంఎంఐడి** 7 అంకెల సంఖ్య. ఖాతాదారుకు నమోదు తరవాత బ్యాంకు దీనిని ఇస్తుంది. లబ్ధిదారు అతడి / ఆమె మొబైల్ నంబరును బ్యాంకు ఖాతాతో నమోదు చేసి **ఎంఎంఐడి**ని పొందాలి. డబ్బు పంపేవారు తన లబ్ధిదారు మొబైల్ నంబరు, లబ్ధిదారు **ఎంఎంఐడి**, మొత్తాలను **ఎస్ఎంఎస్** ద్వారా టైప్ చేసి బ్యాంకుకు పంపాలి. తీసుకునే వారికి **ఎస్ఎంఎస్** ద్వారా తన ఖాతాలో డబ్బు జమ అయిందని నిర్ధారణ సందేశం అందుతుంది. భారత జాతీయ చెల్లింపుల సంస్థ (**ఎన్‌పిసిఐ**) ఇంటర్ బ్యాంకు మొబైల్ చెల్లింపు సేవ (**ఐఎంపిఎస్**)కు తోడ్పడుతున్నది.

**(iv) సూక్ష్మ – ఎటిఎంలు**

సూక్ష్మ ఎటిఎంలు బయోమెట్రిక్ నిర్ధారణ వ్యవస్థ కలిగిన చేతితో ఉపయోగించగల సాధనాలు. గ్రామీణ / 



చిన్న పట్టణ కేంద్రాల్లో **ఎటిఎం**లు పెట్టగలగడానికి తక్కువ ఖర్చయ్యే సూక్ష్మ – **ఎటిఎం**లను బ్యాంకుమిత్ర ఉండే అన్ని ప్రదేశాల్లో పెడుతున్నారు. ఒక బ్యాంకు మిత్ర / బిజినెస్ కరస్పాండెంట్ ప్రత్యేక బ్యాంకుతో అనుసంధానించి ఉన్నారా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా వ్యక్తులు డబ్బు జమచేయడం గాని, డబ్బు తీయడంగాని చేసుకోవచ్చు. ఈ ఉపకరణం మొబైల్ కనెక్షన్‌తో అనుసంధానమై ఉంటుంది. ప్రతి బ్యాంకు మిత్ర / బిజినెస్ కరస్పాండెంటుకు దీన్ని అందుబాటులో ఉంచుతారు. ఖాతాదార్లు తమ గుర్తింపును ధృవీకరింప చేసుకొని తమ ఖాతాల్లోంచి డబ్బు తీయడం గాని వెయ్యడంగాని చేయవచ్చు. ఈ డబ్బు బ్యాంకుమిత్ర / బిజినెస్ కరస్పాండెంట్ క్యాష్ డ్రాయర్ నుంచి వస్తుంది. ముఖ్యంగా, బ్యాంకు మిత్ర ఖాతాదారులకు బ్యాంకులా వ్యవహరిస్తారు. వారు చేయవలసినది ఖాతాదారు **యుఐడి**ని ఉపయోగించి వారి గుర్తింపును పరిశీలించి ధృవీకరించుకొనడం మాత్రమే. **సూక్ష్మ ఎటిఎం**లు అందించే మౌలిక లావాదేవీల రకాలు–నిధుల జమ, డబ్బు తీయడం, నిధుల బదిలీ, నిల్వ తెలుసుకొనడం. బ్యాంకు శాఖల్లేని ప్రాంతాల జనాభాకు ఆర్థిక సేవలు అందించడానికి అత్యంత ఉపయోగ పడే వాటిలో సూక్ష్మ– ఎటిఎం ఒకటి. **సూక్ష్మ ఎటిఎం**లలో ధృవీకరణకు చాలా మార్గాలుంటాయి. బయోమెట్రిక్, పిన్ మొదలైనవి. అంతేకాక ఖాతాదారు ఇంటి ముంగిటే మొబైల్ **ఎటిఎం**లో దీనిని ఉపయోగించి లావాదేవీలు జరుపు కోవచ్చు.

**సూక్ష్మ ఎటిఎం**లు దేశంలో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్లో లావాదేవీలు జరపడానికి, తక్కువ వ్యయంతో చెల్లింపులు చేసేందుకు మంచి వేదికను అందిస్తాయి.

**(v) జాతీయ ఏకీకృత యుఎస్ఎస్‌డి వేదిక (ఎన్‌యుయుపి):**

సాధారణ ప్రజలకి బ్యాంకింగు సౌకర్యాలు ఎక్కువగా అందేలా చేయడానికి శక్తిమంతమైన పద్ధతి మొబైల్ బ్యాంకింగు. ఈనాడు, భారతదేశంలో ఇంటింటా ఉండే వస్తువులయ్యాయి మొబైల్ ఫోన్లు. ప్రస్తుతం దాదాపు 900 మిలియన్ల మొబైల్ ఫోన్ కనెక్షన్లు ఉన్నాయి.

మొబైల్ బ్యాంకింగు సేవను **ఎస్ఎంఎస్** ఉపయోగించి చేయవచ్చు – ఇది (ఎస్ఎంఎస్) ఎన్‌క్రిప్టెడ్ కాని సర్వీసు కనుక భద్రత లేనిదని భావిస్తారు – లేదా మొబైల్ బ్యాంకింగు యాప్‌ను ఉపయోగించి చేయవచ్చు. ఎంతో ఇంటరాక్టివ్ అయినా, మొబైల్ బ్యాంకింగు యాప్స్‌తో

ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే వీటిని డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్ ఫోన్లో ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. భారతదేశ వాడకందార్లలో 40% కన్న తక్కువమందికి **జె2ఎంఇతో** అనుకూలంగా పనిచేయగల హ్యాండ్‌సెట్లు, ఈ వ్యవస్థకు కావాల్సిన **జిపిఆర్ఎస్ కనెక్షన్** ఉన్నాయి.

పైన చెప్పిన సమస్యలకు యుఎస్ఎస్‌డి వేదిక మీద ప్రత్యామ్నాయ పరిష్కారం ఉంది. ఖాతాదారులు జిఎస్ఎం నెట్‌వర్క్‌లో ఏ మొబైల్ ఫోన్ నుంచైనా యుఎస్ఎస్‌డి సేవను పొందవచ్చు. దీనికి ఫోన్‌లోకి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. జిపిఆర్ఎస్ కనెక్టివిటీ అవసరం లేదు. యుఎస్ఎస్‌డి సులభంగా వాడుకోవడానికి వీలైంది. అంతేకాక ఖాతాదారులకు దీని గురించి వివరించడం సులువు. యుఎస్ఎస్‌డికి అప్లికేషన్ డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. ఎస్ఎంఎస్‌కన్న భద్రమైంది.

బ్యాంకింగు ఖాతాదార్లు ఈ సేవను *99#కు డయల్ చేసి పొందవచ్చు. “టెలికాం సర్వీసునందించేవారు **(టిఎస్‌పి)** అందరి ద్వారా ఈ నంబరుతోనే పొందవచ్చు. మొబైల్ తెరమీద ఇంటరాక్టివ్ మెను ద్వారా లావాదేవీ జరపవచ్చు.

ఖాతాదారు తమ అవసరాన్ని, వీలును బట్టి *99# ను ఉపయోగించి ఆర్థిక, ఆర్థికేతర సేవలు పొందవచ్చు. నిధులు బదిలీ చేయవచ్చు. ఖాతాలోనిల్వ తెలుసుకోవచ్చు. మిని స్టేట్‌మెంటు తీసుకోవచ్చు. **ఎన్‌యుయుపి** అందించే కీలక సేవలలో వివిధ బ్యాంకు ఖాతాల మధ్య నిధుల బదిలీ, ఖాతాలో నిల్వ విచారణ, మిని స్టేట్‌మెంట్, ఇతర సేవలు ముఖ్యమైనవి. ఎన్‌యుయుపిలో కొత్తగా చేరిన సేవ ‘క్వెరీ సర్వీస్ ఆన్ ఆధార్ మ్యాపర్’ **(క్యుఎస్ఎఎం).** దీని ద్వారా ఖాతాదారు తన ఆధార్ సీడింగ్ స్థాయి తెలుసుకోవచ్చు. ప్రభుత్వం నేరుగా రాయితీల చెల్లింపును ఈ సర్వీసు ద్వారా బాగా చేయగలుగుతుంది. ఈ సేవను 2014 ఆగస్టు 28న ఆరంభిస్తారు.

**(vi) రుపే డెబిట్ కార్డులు:**

‘రుపే’ కొత్త కార్డు చెల్లింపు పథకం. భారత జాతీయ చెల్లింపుల సంస్థ **(ఎన్‌పిసిఐ)** దీనిని ఆరంభించింది. అన్ని భారత బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఎలక్ట్రానిక్ చెల్లింపులలో పాల్గొనేలా తోడ్పడుతుంది. దీని ద్వారా డొమెస్టిక్, ఓపెన్ లూప్, మరియు బహువిధాలుగా ఉపయోగపడే విధానమిది. ‘రుపే’ అనే పదంలోనే జాతీయతాభావం ఇమిడి ఉంది. రుపేలో రూపాయి, చెల్లింపు రెండూ ఉన్నాయి. రుపే కార్డులు భారత వినియోగదారులు, వ్యాపారులు, బ్యాంకుల అవసరాలను తీరుస్తాయి. రుపే డెబిట్ కార్డు ప్రయోజనాలు, సేవ, వేదికలో ఉన్న సరళత్వం, ఎక్కువమంది దీనిని అంగీకరించడం, రుపే బ్రాండు శక్తివల్ల ఈ సేవ ఎక్కువ మందికి సంతృప్తినివ్వగలదు. దీనిలో ప్రధానమైన అంశాలు:

- తక్కువ ఖర్చు, భరించగలిగేది.
- వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన సేవ.
- భారత వినియోగదారుల సమాచార పరిరక్షణ.
- ఇంతవరకూ సేవలందని ప్రజలకు ఎలక్ట్రానిక్ సేవల అవకాశాలను అందిస్తుంది.


**(vii) ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం (ఎఇపిఎస్)**

‘ఆధార్’ ధృవీకరణతో ఏ బ్యాంకు బిజినెస్ కరస్పాండెంటు ద్వారా నైనా ఆన్‌లైన్లో ఆర్థిక సమ్మిళితత్వ లావాదేవీని **పిఒఎస్** (మైక్రో ఎటిఎం) లేదా కియోస్క్ బ్యాంకింగు ద్వారా చేయవచ్చు.

ప్రస్తుతం ‘ఆధార్’తో నాలుగు మౌలిక రకాల బ్యాంకింగు లావాదేవీలు అందుబాటులో ఉన్నాయి. అవి (1) ఖాతాలో నిల్వ ఎంతో తెలుసుకొనడం (2) నగదు తీసుకొనడం (3) నగదు జమ చేయడం (4) ఆధార్ నుంచి ఆధార్‌కు నగదు బదిలీ. ఖాతాదారు **ఎఇపిఎస్** లావాదేవీ జరపడానికి – **ఐఐఎన్** (ఖాతాదారుకి ఖాతా ఉన్న బ్యాంకును గుర్తించడం) మరియు ఆధార్ నెంబరు అవసరం.

**(viii) ఆధార్ చెల్లింపుల వంతెన విధానం**

ఆధార్ చెల్లింపుల వంతెన విధానం ద్వారా ప్రభుత్వం నుంచి, ప్రభుత్వ సంస్థల నుంచి ఆధార్ అనుసంధానిత ఖాతాల లబ్ధిదారులకు బ్యాంకులు, పోస్టు ఆఫీసులలో చెల్లింపులు బదిలీ అవుతాయి. వ్యక్తులకు **ఇబిటి, డిబిటి/ డిబిటిఎల్** చెల్లింపులు పంపే ప్రతి ప్రభుత్వ శాఖ లేదా సంస్థ, ఆధార్ నెంబర్‌తో పంపవలసిన మొత్తంతో ఒక ఫైలును తయారు చేసి సంబంధిత బ్యాంకుకు ఆధార్ చెల్లింపుల వంతెన విధానం ద్వారా పంపితే సరిపోతుంది. నిధులు చేరగానే ఆ బ్యాంకు అతడికి / ఆమెకు **ఎస్ఎంఎస్** ద్వారా గాని, మరో మార్గంలోగాని అంటే బ్యాంకుకు, ఖాతాదారుకు మధ్య ఉన్న కమ్యూనికేషన్ మార్గంలో తెలియజేస్తుంది.





# పర్యవేక్షణకు పరిపాలనా వ్యవస్థ

## 9. పర్యవేక్షణకు పరిపాలనా వ్యవస్థ

### 9.1. కేంద్రస్థాయి

| | ఆధ్వర్యం | ఇతర సభ్యులు | పర్యవేక్షణ వ్యవధి |
|---|---|---|---|
| మిషన్ నేతృత్వం | ఆర్థికమంత్రి | కమ్యూనికేషన్స్ మంత్రి<br>గ్రామీణాభివృద్ధి మంత్రి<br>కార్యదర్శి (ఎఫ్ఎస్), ఆర్‌బిఐ గవర్నర్<br>కార్యదర్శి (టెలికం)<br>కార్యదర్శి (ఆర్‌డి),ఛైర్మన్ ఐబిఏ | మూడు నెలలకు ఒకసారి |
| స్టీరింగ్ కమిటీ | కార్యదర్శి (ఎఫ్ఎస్) | డిప్యూటీ గవర్నర్ (ఆర్‌బిఐ)<br>డిజిఎన్ఐసి, సిఇఒ ఐబిఏ, సిఎండి<br>బిఎస్ఎన్ఎల్, బ్యాంకుల సిఎండిలు<br>నాబార్డ్ ఛైర్మన్, ఎన్‌పిసిఐ సిఇఒ | నెలకోసారి |
| మిషన్ సంచాలకులు | సంయుక్త కార్యదర్శి (ఎఫ్ఐ) | బ్యాంకుల నోడల్ అధికారులు<br>నాబార్డు, ఎన్‌పిసిఐ, బిఎస్ఎన్ఎల్ | వారానికోసారి / పక్షం రోజులకోసారి |

**9.1.1. డైరెక్టర్ (ఎఫ్ఐ) అడిషనల్ మిషన్ డైరెక్టర్‌గా ఉంటారు**

### 9.2. రాష్ట్రస్థాయి

| | ఆధ్వర్యం | ఇతర సభ్యులు | పర్యవేక్షణ వ్యవధి |
|---|---|---|---|
| రాష్ట్ర స్థాయి ఆచరణ కమిటీ | వీలైనంతవరకు మిషన్ డైరెక్టర్, ఎన్ఆర్ఎల్ఎం (లేదా) ప్రధాన కార్యదర్శి (ఆర్థిక) ఎన్ఆర్ఎల్ఎమ్‌తో సమన్వయం కొరకు | ప్రధాన బ్యాంకుల అధికారులు, ఆర్‌బిఐ ప్రాంతీయ ప్రధానాధికారులు, నాబార్డ్, బీమా కంపెనీలు మొదలైనవి. | నెలకోసారి |

9.2. రాష్ట్ర ఆచరణ కమిటీకి రాష్ట్ర రాజధానిలో ఉన్న ఎస్ఎల్‌బిసి కన్వీనర్ బ్యాంకు జనరల్ మేనేజర్ కార్యదర్శిగా ఉంటారు. పనిలో సమన్వయం కోసం రాష్ట్రాలు సీనియర్ స్టేట్ అధికారిని ఒకరిని డిప్యూటేషన్‌పై ఎస్ఎల్‌బిసి కన్వీనర్ బ్యాంకుకు ఒక సంవత్సరం పాటు పంపాలని కోరడమైంది.

### 9.3. జిల్లా స్థాయి

| | ఆధ్వర్యం | ఇతర సభ్యులు | పర్యవేక్షణ వ్యవధి |
|---|---|---|---|
| జిల్లాస్థాయి ఆచరణ కమిటీ | జిల్లా కలెక్టర్ (డిసి) | జిల్లాలోని బ్యాంకుల అత్యంత సీనియర్ అధికారులు మరియు నాబార్డు, ఎన్ఆర్ఎల్ఎం సభ్యులు, బీమా కంపెనీలు, జిల్లా పరిపాలనాధికారులు, స్థానిక సంస్థలు | పక్షానికోసారి |

9.3.1. లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్‌డిఎం) ఆచరణ కమిటీకి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

9.3.2. కమిటీ పదిహేను రోజులకోసారి సమావేశమౌతుంది. తొలినాళ్ళలో మౌలిక వసతుల కల్పనలో తరచుగా సమావేశం కావచ్చు. వరుసగా జరిగే రెండు సమావేశాలలో కనీసం ఒకదానిలో **డిసి** హాజరు కావడం తప్పనిసరి.

# పర్యవేక్షణకు యంత్రాంగం / ఎంఐఎస్

## 10. పర్యవేక్షణకు యంత్రాంగం / ఎంఐఎస్:

10.1. బ్యాంక్ మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఏర్పాటును ఆన్‌లైన్‌లో పర్యవేక్షించేందుకు **డిఎఫ్ఎస్** financial services.gov.in అనే వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేస్తుంది. క్షేత్ర స్థాయిలో గ్రామాలకు పూర్తిగా సేవలందించేందుకు ఇది దోహదం చేస్తుంది.

10.2. క్రింద తెల్పిన నివేదికలను జిల్లాలవారీగా / రాష్ట్రాల వారీగా తయారుచెయ్యాలి.

(a) పూర్తి చేసిన గ్రామాలు, సేవలందని కుటుంబాల్లో క్రొత్త ఖాతా అవసరమైనవి.

(b) పూర్తిచేసిన గ్రామాల్లో ఖాతాలేని కుటుంబాలు. కనీసం కుటుంబానికి పనిచేసే ఖాతా ఒకటి లేదా పాత ఖాతాను పునరుద్ధరించడం.

(c) సేవలందని గ్రామాలు, తాజా ఖాతాలు కావలసిన కుటుంబాలు

(d) పట్టణ ప్రాంతాల్లో సేవలందని కుటుంబాలు, తాజా ఖాతా / పాత ఖాతా పునరుద్ధరణ అవసరమైనవి.

(e) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొత్త బ్యాంకు మిత్రుల (బిజినెస్ కరస్పాండెంట్) వివరాలు

10.3. క్షేత్ర స్థాయిలో బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్)ను పర్యవేక్షించడానికి ప్రతి బ్యాంకుకు **ఎంఐఎస్** వ్యవస్థ ఉంటుంది. నివేదికల నమూనా సరళంగా ఉంచడం కోసం, ఏకీకృతంగా ఉంచడం కోసం ప్రమాణీకరిస్తారు. దీనికోసం డిఎఫ్ఎస్ ఏర్పాటు చేసిన పోర్టల్‌లో క్రమం తప్పకుండా దీనిని అప్‌లోడ్ చేస్తారు.

10.4. ఈ **ఎంఐఎస్**కు **డిఎఫ్ఎస్** పోర్టల్‌తో లింకేజ్ ఉంటుంది. అంటే "financialservices.gov.in" పోర్టల్ చూడడానికి కావలసిన ఐడి, పాస్‌వర్డ్ లను అన్ని బ్యాంకులకు ఇప్పటికే ఇచ్చారు.

10.5. పథకం పర్యవేక్షణ కోసం సేకరించే **ఎంఐఎస్** నివేదికలలో రెండు భాగాలుంటాయి. ఒకటి వారాని కోసారి సిబిఎస్ నుంచి బ్యాంకులు తయారుచేసినది, రెండోది **ఎస్ఎల్‌బిసి**లు ఇచ్చిన నివేదికలు. వీటిలో క్షేత్రస్థాయి సర్వేల వివరాలుంటాయి. పథకం ప్రారంభించిన 3 నెలలలోగా క్షేత్రస్థాయి సర్వేలను పూర్తి చెయ్యాలి.

10.6. సిబిఎస్‌లోని ఇతర కుటుంబ సభ్యులతో ఇంటిలోని గృహిణిని ఇంటి పెద్దగా లింక్ చెయ్యాలని, తద్వారా కుటుంబాలలో ప్రచార సమయంలో సేవలందిన వారి సంఖ్య ఖచ్చితంగా తెలుస్తుందని భావించడం జరిగింది.

10.7. వారానికోసారి ప్రగతి సమీక్ష కోసం **ఐబిఎ** పర్యవేక్షణ కమిటీని ఏర్పాటుచేసుకుంటుంది. **డిఎఫ్ఎస్** పోర్టల్ నుంచి పర్యవేక్షణకు సమాచారాన్ని తీసుకుంటారు.

10.8. రోజువారీ పర్యవేక్షణకు **డిఎఫ్ఎస్**లో సెక్టర్ నిపుణులతో ప్రాజెక్టు మేనేజ్‌మెంటు గ్రూప్‌ను ఏర్పాటు చేస్తారు.

10.9. **ఎస్ఎల్‌బిసి**లకు కాల్‌సెంటర్‌తో కనెక్టయిన టోల్‌ఫ్రీ నెంబర్ ఉంటుంది. ఖాతా తెరవడంలో ఇబ్బందులున్న వ్యక్తులు ఈ నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పవచ్చు. వారి ఫిర్యాదు నమోదవుతుంది. దానిని 15 రోజులలోపు తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతూ సంబంధితులకు తెలియజేస్తారు.



# ప్రసార మాధ్యమాలు, ప్రచారం

## 11. ప్రసార మాధ్యమాలు, ప్రచారం:

కేంద్రస్థాయి, రాష్ట్ర స్థాయి, జిల్లా / స్థానిక స్థాయిలలో పటిష్ఠంగా తగినంత ప్రచారం చేయాలి. ప్రచార వ్యవస్థను, యంత్రాంగాన్ని ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (**ఐబిఎ**), నాబార్డు, బ్యాంకులు మరియు ఇతర భాగస్వాముల సహకారంతో రూపొందిస్తారు. ప్రచారం కోసం బ్యాంకుల విరాళంతో ఒక నిధి ఉంటుంది. రాష్ట్రాలలో ప్రచారాన్ని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీలు (**ఎస్ఎల్‌బిసిలు**) **ఐబిఎ/ నాబార్డు** సూచించిన మార్గదర్శకాల ప్రకారం సమన్వయపరుస్తాయి. అయితే స్థానిక స్థాయిలో ప్రచార బాధ్యతను అక్కడున్న లీడ్ జిల్లా మేనేజర్లు కలిగి ఉంటారు. పోస్టర్లు, బ్యానర్లు మొదలగు ప్రచార సామగ్రి అంతా స్థానికభాషలో ఉంటుంది. ప్రచార పద్ధతులు ఇలా ఉండవచ్చు.

- **కేంద్రస్థాయి**
  - ప్రింటు
  - ఎలక్ట్రానిక్
  - రేడియో
- **స్థానిక స్థాయి (ప్రాంతీయ భాష)**
  - పోస్టర్లు
  - బ్యానర్లు
  - కరపత్రాలు
- **వీధుల్లో ప్రచారం**
  - గోడమీద
  - హోర్డింగులు
  - పోస్టర్లు
  - బ్యానర్లు



# మిషన్ అమలులో గుర్తించిన సవాళ్ళు

## 12. మిషన్ అమలులో గుర్తించిన సవాళ్ళు

### 12.1. టెలికాం కనెక్టివిటీ

దేశంలోని గిరిజన, కొండ ప్రాంతాల్లో టెలికం నెట్‌వర్క్ అంత విశ్వసనీయంగా లేదని, అందువల్ల ఈ ప్రాంతాల్లో బ్యాంకు ఖాతాలు తెరవడానికి బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు)ను నియమించడం కష్టంగా ఉందని బ్యాంకులు చెబుతున్నాయి. ఈ విషయానికి సంబంధించి టెలికాం శాఖ **(డిఓటి), బి.ఎస్.ఎన్.ఎల్.** ప్రతినిధులతో సమావేశం జరిపారు. పరస్పర సంప్రదింపులతో టెలికాం కనెక్టివిటీ సమస్యలు పరిష్కరిస్తామని వారు చెప్పారు. **డిఓటి** ఈశాన్య గ్రామాల్లోను, సమస్యాత్మక ప్రాంతాల్లోను టెలికాం కనెక్టివిటీని విడిగా చేపడతానని ప్రభుత్వ అనుమతి కోరుతోంది. ఇది పంచాయతీ స్థాయికి చేరినపుడు నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (**ఎన్ఓఎఫ్ఎన్**)ను ఉపయోగించుకొనడానికి బ్యాంకులు కూడా కృషి చేస్తాయి.

### 12.2. ఖాతాలను "సజీవం"గా ఉంచడం

ప్రభుత్వ ప్రయోజనాలు – కేంద్ర, రాష్ట్ర లేదా స్థానిక ప్రభుత్వాలు ఇచ్చేవి ఏవైనా సరే ఈ ఖాతాల ద్వారా రావాలి. అయితే ఈ విషయంలో కొన్నిసార్లు డూప్లికసీ ఉంటోందని, కొన్నిసార్లు రాష్ట్రాలు సేవా ప్రాంత విధానాన్ని పాటించడం లేదని, సేవా ప్రాంత బ్యాంకులకు కాకుండా ఇతర బ్యాంకులకు కేటాయిస్తున్నాయని దీనివల్ల అయోమయం కలుగుతున్నదని గుర్తించడం జరిగింది. **డిబిటి** పథకాలు, ముఖ్యంగా **ఎంఎన్ఆర్ఇజిఎ**ల వేగం పెంచాలి. **ఎల్‌పిజి** సంబంధిత **డిబిటి**ని పునఃప్రారంభించాలి. ప్రస్తుతమున్న **డిబిటి** పథకాలను అనుబంధం–6లో చూడవచ్చు.

### 12.3. బ్రాండ్ జాగృతి, అవగాహన కలిగించడం

'డిమాండ్'ను పెంచేందుకు బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) నమూనా పట్ల బ్రాండింగు, జాగృతి కలిగించాలి. మౌలిక బ్యాంకింగు సేవలు, బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఔట్‌లెట్ల వద్ద లభించే బ్యాంకు సేవలు, 'రుపే' కార్డుల గురించి జాగృతి పెంచాలి. ఖాతాదారులకు రూ. 5000/– వరకు వారి ఖాతాలో ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం ఉందని, అది రుణ సౌకర్యమని, కొత్త రుణ పరిమితులు పొందడానికి వీలుగా దానిని తిరిగి చెల్లించాలని, అది గ్రాంటు కాదని తెలియజెప్పాలి.

### 12.4. 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ' పై బ్యాంకులకు కమిషన్

'ఆధార్'తో ఏకీకృత చెల్లింపు మౌలిక వసతులపై నియమించిన టాస్క్‌ఫోర్స్‌కు శ్రీ నందన్ నీలేకని ఆధ్వర్యం వహించారు. 2012 ఫిబ్రవరిలో టాస్క్‌ఫోర్స్ ఇచ్చిన నివేదికలో వివిధ **ఇబిటి, డిటిఎస్** మరియు **ఎటిఎం, మైక్రో ఎటిఎం**ల ద్వారా జరిగే చెల్లింపులపై బ్యాంకులకు ఒక లావాదేవీకి 20 రూపాయల పరిమితితో లాస్ట్ మైల్ లావాదేవీ వ్యయానికి 3.14% వరకు బడ్జెట్ పొందుపరచాలని సూచించింది. **డిబిటి**కి వర్తించే కమిషన్ **డిబిటిఎల్ (ఎల్.పి.జి.డి.బి.టి.కి)**కు కూడా వర్తింపచేయాలని చెప్పారు. ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీలో **ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ.**ను కూడ చేర్చాలని సూచించారు.

### 12.5. సమస్యాత్మక ప్రాంతాలలో సేవలందించడం

ఈశాన్య ప్రాంతంలోని కొన్ని భాగాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకాశ్మీర్, 82 వామపక్ష తీవ్రవాద (ఎల్‌డబ్ల్యుఇ) జిల్లాల్లో మౌలిక వసతులతోపాటు టెలికాం కనెక్టివిటీ కూడా సమస్యే. ఈ ప్రాంతాల్లోని కుటుంబాలకు ఈ ఉద్యమం తొలిదశలో పూర్తిగా బ్యాంకు సేవలు అందే అవకాశం ఉండకపోవచ్చు.

అటువంటి ప్రాంతాలకు రెండవ దశలో సేవలందిస్తారు.



# ప్రధాన భాగస్వాముల పాత్ర

## 13. ప్రధాన భాగస్వాముల పాత్ర:

### 13.1. ఆర్థిక సేవల విభాగం

- ఆర్థిక సమ్మిళితత్వ మిషన్ విధాన ప్రాజెక్టుపై యాజమాన్యం.
- మిషన్ పర్యవేక్షణ మరియు అమలు చేయు బాధ్యత.

### 13.2. కేంద్ర ప్రభుత్వంలోని ఇతర శాఖలు

- పూర్తిగా ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించడానికి, సామాజిక ప్రయోజనాలను లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ చేయడానికి కేంద్ర ప్రభుత్వంలో సంబంధిత శాఖలు ఇతర భాగస్వాములందరితో సమన్వయంతో పనిచేస్తాయి.
- ప్రస్తుతం 'డిబిటి' కింద 26 సామాజిక ప్రయోజనాల పథకాలను కేంద్ర ప్రభుత్వంలోని 8 శాఖలు ప్రాయోజితం చేస్తున్నాయి:

i. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ

ii. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, ఉన్నత విద్యా శాఖ

iii. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, పాఠశాల విద్యా మరియు అక్షరాస్యతా విభాగం

iv. గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ

v. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ

vi. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ

vii. ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ

viii. కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వశాఖ

- **ఎంజిఎన్ఆర్ఇజిఎ**ను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ (ఎంఒఆర్డి, జిఒఐ) ప్రాయోజితం చేస్తున్నది. దీనిని 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ'లో చేరుస్తారు.
- గ్రామీణ తపాలా కార్యాలయాలు / గ్రామీణ తపాలా బంట్రోతు (డాక్ సేవక్)లను ఉపయోగించుకోవడానికి తపాలాశాఖ, టెలికాం కనెక్టివిటీకి టెలికమ్యూనికేషన్ శాఖ, ప్రసార మాధ్యమాలలో ప్రచారానికి సమాచార ప్రసార మంత్రిత్వశాఖ మరియు డిఎవిపి; గణాంకాలను తాజాగా ఉంచ డానికి పోర్టల్ తయారీ పర్యవేక్షణకు వ్యూహరచనకు ఎలక్ట్రానిక్ రిపోర్టింగ్ వ్యవస్థ తయారీకి 'డైటీ' **(డిఇఐటివై)**, ఉపయోగపడుతున్నాయి. **ఎన్ఆర్ ఎల్ఎం**తో కలిసి పనిచేయడానికి **ఎంఒఆర్డి, ఎన్యుఎల్ఎం**తో కలిసి పనిచేయడానికి 'హుపా' **(హెచ్యుపిఎ)** సహకరిస్తాయి.

### 13.3. భారత రిజర్వ్ బ్యాంకు (ఆర్బిఐ):

- మిషన్ విధానంలో ఆర్థిక సమ్మిళితత్వానికి సంబంధించి ఇచ్చే నిర్దేశాలను బ్యాంకులకు తెలియ జేయడం.
- **ఎఫ్ఐఎఫ్** నిధుల కేటాయింపుతో మద్దతు
- జమాకర్త అవగాహన, జాగృతి నిధి పథకం 2014 ద్వారా మద్దతు.
- ఆర్థిక సాక్షరతా ఉద్యమంలో బ్యాంకులకు మద్దతు ఇవ్వడం, మార్గదర్శకంగా ఉండడం, **ఎఫ్ఎల్సిసి**ల్లో కొత్త జీవం నింపి వాటిని బ్లాక్ స్థాయి వరకు విస్తరించడం.

### 13.4. బ్యాంకులు : మిషన్ విధాన పత్రంలో నిర్వచించిన విధంగా.

### 13.5. భారతీయ బ్యాంకుల సమాఖ్య (ఐబిఎ)

- బ్యాంకులన్నిటితో ఆర్థిక సమ్మిళితత్వ ప్రయత్నంలో సమన్వయం.



- ఆర్థిక సాక్షరతా ఉద్యమంలో కీలక పర్యవేక్షణ పాత్ర
- ప్రచారానికి, ఉద్యమానికి సమన్వయం కల్పించడం.
- ఖాతాదారుల ఫిర్యాదులు / సమస్యలను బ్యాంకుల సమన్వయంతో టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా కేంద్రీ కృతంగా పరిష్కరించడంలో సమన్వయం.
- ఆర్థిక సమ్మిళితత్వ అమలు పర్యవేక్షణకు అంకిత భావంతో కృషి చేసే బృందాన్ని ఏర్పాటు చేయడం. ఫిర్యాదుల పరిష్కరణకు **ఎస్ఎల్‌బిసి**తో సమన్వయంతో పనిచేయడం.

**13.6. జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు)**

- ప్రచారం, ఉద్యమాల్లో సహకారం, సమన్వయం
- నాబార్డు కింద పనిచేసే సంస్థల్లో ఆర్థిక సమ్మిళితత్వం అమలును పర్యవేక్షణ చేయడం.
- ఆర్థిక సమ్మిళితత్వ నిధి (ఎఫ్ఐఎఫ్) నుంచి నిధులు కేటాయించడం.
- **ఎస్‌హెచ్‌జిలు/జెఎల్‌జిల** లబ్ధిదారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత

**13.7 రాష్ట్ర ప్రభుత్వాలు**

- రాష్ట్రస్థాయిలో మిషన్ డైరెక్టర్‌ను నియమించడం
- **ఎస్ఎల్‌బిసి** మరియు ఇతర భాగస్వాములతో కలిసి ఆర్థిక సమ్మిళితత్వ ఉద్యమ పర్యవేక్షణ.
- రాష్ట్ర పథకాల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నేరుగా ప్రయోజనాల బదిలీ.
- అమలు పథకం పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారిని డెప్యూట్ చేయడం.

**13.8. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి):**

- ఎస్ఎల్‌బిసి కన్వీనర్ జిఎం రాష్ట్ర అమలు కమిటీకి కార్యదర్శిగా ఉంటారు.
- ఆర్థిక సమ్మిళితత్వ కార్యకలాపాలలో అన్ని బ్యాంకులతో సమన్వయం.
- ఆర్థిక సమ్మిళితత్వంలోని వివిధ కార్యకలాపాల పర్యవేక్షణ, ప్రగతి సమీక్ష.

**13.9. జిల్లా పరిపాలన యంత్రాంగం**

- జిల్లాలలో పథకం అమలులో కీలక పాత్ర
- జిల్లా స్థాయి అమలు కమిటీకి జిల్లా కలెక్టరు (డిసి) ఛైర్మనుగా ఉంటారు.

**13.10. లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్‌డిఎం)**

- (ఎల్‌డిఎం) లీడ్ జిల్లా మేనేజర్ పథకం అమలు కమిటీకి కార్యదర్శిగా ఉంటారు.
- **ఎల్‌డిఎం** అన్ని బ్యాంకులతోను జిల్లాలో ఆర్థిక సమ్మిళితత్వ అమలును సమన్వయం చేస్తారు.

**13.11 స్థానిక సంస్థలు**

- శిబిరాల ఏర్పాటు, ఖాతాలు తెరవడం, ఖాతా తెరిచేందుకు వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక సాక్షరతా ఉద్యమం మొదలగు వాటిలో స్థానిక సంస్థల (గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీలు, పట్టణ ప్రాంతాల్లో పురపాలక సంఘాలు) ప్రతినిధులు వివిధ రకాలుగా ఆర్థిక సమ్మిళితత్వ అమలులో సహకరిస్తారు.

**13.12. భారత జాతీయ చెల్లింపుల సంస్థ (ఎన్‌పిసిఐ):**

- 'రుపే' కార్డులను తగిన విధంగా వాడడం, ఏర్పాటు చేయడంలో బ్యాంకులకు మార్గదర్శకత్వాన్ని, మద్దతును ఇచ్చి సమన్వయించడం.
- బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్స్)ల మధ్య లావాదేవీల వెసులుబాటు కల్పించడం.
- యుఎస్ఎస్‌డి ఆధారిత మొబైల్ బ్యాంకింగును తక్కువ రేటు ఫోన్లలో కూడా అందుబాటులోకి తేవడానికి బ్యాంకులకు కావలసిన సాయమందించడం. దీనివల్ల ఖాతాదారుకు మౌలిక బ్యాంకింగు సేవలు అంటే నగదు జమ, నగదు తీయడం, నిధుల బదిలీ, నిల్వ తెలుసుకొనడం మొదలగునవి అందుబాటు లోకి వస్తాయి. ఈ సేవలను బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఔట్‌లెట్లలో కూడా కల్పించాలి.

**13.13. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ):**

- బ్యాంకు ఖాతాలు తెరిచే ప్రక్రియను 'ఆధార్' నమోదుతో సమన్వయపరచడం.
- ఆధార్‌తో చెల్లింపు విధానం (ఎఇపిఎస్) అమలుకు యంత్రాలను కొనడానికి బ్యాంకులకు రాయితీ పథకాలు ఏర్పాటు చేయడం.
- బ్యాంకు ఖాతాల్లో వేగంగా డబ్బు జమచేసేందుకు వీలుగా **ఇఐడి** నుంచి **యుఐడి**కి వేగంగా మార్చడం.
- బహుళ ఖాతాలను ఒకే ఒక 'ఆధార్' సంఖ్యతో గుర్తించడం.



# ప్రారంభోత్సవం

## 14. ప్రారంభోత్సవం

ఎ. ఢిల్లీ, రాష్ట్ర రాజధానులు, జిల్లాలలో ఒకేసారి ఆరంభించడం.

బి. చిహ్నాన్ని ఆవిష్కరించడం, ఉద్యమాన్ని ప్రచారం చేయడం.

సి. అన్ని టెలికం కంపెనీలతో తక్కువ ఖర్చు మొబైల్ బ్యాంకింగు (యుఎస్ఎస్‌డి) ప్రదర్శన

డి. లబ్ధిదారులకు 'రుపే' డెబిట్ కార్డు ఇస్తారని ప్రధానంగా చెప్పడం.

## 15. అమలు చేసే కాలవ్యవధి

| క్ర.సం. | కార్యకలాపాలు | కాలవ్యవధి |
|---|---|---|
| 1. | ఆరంభం | 28/08/2014 |
| 2. | ఎస్ఎస్ఎల కవరేజ్ (గ్రామీణ ప్రాంతాల్లో 50,000 బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఔట్‌లెట్లు, పట్టణ ప్రాంతాల్లో అవసరమైన అదనపు ఔట్‌లెట్లు ఏర్పాటు | |
| | 10,000 | 15/08/2014 |
| | 15,000 (సరాసరి 25,000) | 30/11/2014 |
| | 15,000 (సరాసరి 40,000) | 31/03/2015 |
| | 10,000 (సరాసరి 50,000) | 30/06/2015 |
| 3. | ఖాతాలు తెరవడం (7.5 కోట్లని అంచనా) | |
| | 25% | 30/11/2014 |
| | 50% | 31/03/2015 |
| | 75% | 30/06/2015 |
| | 100% | 14/08/2015 |




## 2000కు పైగా జనాభా ఉన్న, బ్యాంకులు లేని గ్రామాల్లో 'స్వాభిమాన్' ఉద్యమంలో భాగంగా బ్యాంకింగు సౌకర్యాలు కల్పించిన గ్రామాలు రాష్ట్రాల వారీగా

| క్ర.సం. | రాష్ట్రం పేరు | బ్యాంకింగు సేవలందించిన గ్రామాలు |
|---|---|---|
| 1. | అండమాన్ & నికోబార్ దీవులు | 9 |
| 2. | ఆంధ్రప్రదేశ్ | 6640 |
| 3. | అరుణాచల్‌ప్రదేశ్ | 11 |
| 4. | అస్సాం | 2319 |
| 5. | బీహార్ | 9206 |
| 6. | చండీగడ్ | 0 |
| 7. | ఛత్తీస్‌గడ్ | 1050 |
| 8. | దాద్రా & నాగర్ హవేలి | 30 |
| 9. | డామన్ & డయ్యు | 6 |
| 10. | ఢిల్లీ | 110 |
| 11. | గోవా | 41 |
| 12. | గుజరాత్ | 3502 |
| 13. | హర్యానా | 1838 |
| 14. | హిమాచల్‌ప్రదేశ్ | 48 |
| 15. | జమ్ము & కాశ్మీర్ | 789 |
| 16. | జార్ఖండ్ | 1541 |
| 17. | కర్ణాటక | 3395 |
| 18. | కేరళ | 120 |
| 19. | లక్షదీప్ | 0 |
| 20. | మధ్యప్రదేశ్ | 2736 |
| 21. | మహారాష్ట్ర | 4292 |
| 22. | మణిపూర్ | 186 |
| 23. | మేఘాలయ | 39 |
| 24. | మిజోరాం | 14 |
| 25. | నాగాలాండ్ | 196 |
| 26. | ఒడిశా | 1877 |
| 27. | పుదుచ్చేరి | 42 |
| 28. | పంజాబ్ | 1576 |
| 29. | రాజస్థాన్ | 3883 |
| 30. | సిక్కిం | 43 |
| 31. | తమిళనాడు | 4445 |
| 32. | త్రిపుర | 419 |
| 33. | ఉత్తరప్రదేశ్ | 16270 |
| 34. | ఉత్తరాఖండ్ | 226 |
| 35. | పశ్చిమబెంగాల్ | 7452 |
| | **మొత్తం** | **74351** |


* గ్రామాలనే తీసుకొనడం జరిగింది. కుటుంబాలను కాదు.

అనుబంధం-2


## కుటుంబాలపై ఆర్థిక సమ్మిళితత్వ ప్రభావం



## బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఉన్న స్థానం నుంచి సేవలందించే విధానాన్ని చూపే బొమ్మ




**ఆర్థిక ముక్కాలి పీట**



అనుబంధం-4

## దశల వారీగా బిజినెస్ కరస్పాండెంట్ల సేవల లక్ష్యం

| రాష్ట్రం పేరు | దశ-1 (31.8.2014 వరకు) | దశ-2 (15.08.2014 నుంచి 30.11.2014 వరకు) | దశ-3 (01.12.2014 నుంచి 31.3.2015 వరకు) | దశ-4 (01.04.2015 నుంచి 30.06.2015 వరకు) |
|---|---|---|---|---|
| అరుణాచల్‌ప్రదేశ్ | 25 | 25 | 25 | 25 |
| ఆంధ్రప్రదేశ్ | 400 | 600 | 600 | అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |
| అస్సాం | 25 | 50 | 100 | 144 |
| బీహార్ | 1000 | 1500 | 1500 | 101 |
| ఛత్తీస్‌గఢ్ | 150 | 225 | 225 | 66 |
| గోవా | 20 | 20 | 18 | అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |
| గుజరాత్ | 500 | 750 | 750 | 117 |
| హర్యానా | 500 | 500 | 120 | అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |
| హిమాచల్‌ప్రదేశ్ | 200 | 300 | 300 | 78 |
| జమ్ము & కాశ్మీర్ | 100 | 150 | 120 | అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |
| జార్ఖండ్ | 150 | 225 | 225 | 91 |
| కర్ణాటక | 500 | 750 | 750 | 129 |
| కేరళ | 300 | 350 | 350 | 129 |
| మధ్యప్రదేశ్ | 1000 | 1500 | 1500 | 1332 |
| మహారాష్ట్ర | 1000 | 1500 | 1500 | 1172 |
| మణిపూర్ | 25 | 25 | 25 | 25 |
| మేఘాలయ | 25 | 25 | 25 | 25 |
| మిజోరాం | 25 | 25 | 25 | 25 |
| నాగాలాండ్ | 25 | 25 | 25 | 25 |
| ఒడిశా | 500 | 750 | 750 | 198 |
| పంజాబ్ | 400 | 500 | 500 | 3 |
| రాజస్థాన్ | 1000 | 1500 | 1500 | 643 |
| సిక్కిం | 25 | 25 | 25 | 25 |
| తమిళనాడు | 50 | 70 | 70 | 4 |
| తెలంగాణ | 100 | 150 | 150 | అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |
| త్రిపుర | 25 | 25 | 25 | 25 |
| ఉత్తరప్రదేశ్ | 2000 | 3000 | 3000 | 3055 |
| ఉత్తరాఖండ్ | 50 | 50 | 65 | అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |
| పశ్చిమబెంగాల్ | 400 | 700 | 700 | 72 |
| **మొత్తం:** | **10520** | **15290** | **14943** | **7430 మరియు** అదనంగా మిగిలిన ఎస్ఎస్ఏలు |

## 31.05.2014 నాటికి కేటాయించిన సేవలందించిన గ్రామాలు, ఎస్ఎస్ఏలు, కుటుంబాలు

| క్ర. సం. | బ్యాంక్ పేరు | గ్రామాలు (సంఖ్య) | | ఎస్ఎస్ఏలు (సంఖ్య) | | కుటుంబాలు (సంఖ్య) | |
|---|---|---|---|---|---|---|---|
| | | కేటాయించినవి | చేసినవి | కేటాయించినవి | చేసినవి | కేటాయించినవి | చేసినవి |
| 1. | అలహాబాద్ బ్యాంక్ | 17689 | 4787 | 5093 | 2880 | 46,24,622 | 26,63,739 |
| 2. | ఆంధ్రాబ్యాంక్ | 4856 | 3688 | 1954 | 1851 | 24,12,380 | 23,53,325 |
| 3. | బ్యాంక్ ఆఫ్ బరోడా | 21526 | 14729 | 6811 | 5034 | 56,21,924 | 46,28,182 |
| 4. | బ్యాంక్ ఆఫ్ ఇండియా | 18533 | 10866 | 5283 | 3691 | 45,78,361 | 35,37,927 |
| 5. | బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 10235 | 7106 | 3048 | 2128 | 27,06,761 | 20,75,228 |
| 6. | కెనర బ్యాంక్ | 10122 | 5404 | 3547 | 2938 | 32,19,401 | 22,77,980 |
| 7. | సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 30382 | 12788 | 8946 | 4119 | 89,67,061 | 52,82,702 |
| 8. | కార్పొరేషన్ బ్యాంక్ | 1880 | 1402 | 1143 | 1143 | 2,91,804 | 1,02,397 |
| 9. | దేనా బ్యాంక్ | 4309 | 3033 | 2644 | 1882 | 14,96,366 | 10,08,947 |
| 10. | ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ | 998 | 974 | 497 | 491 | 2,47,555 | 1,72,513 |
| 11. | ఇండియన్ బ్యాంక్ | 5902 | 5079 | 159 | 159 | 23,71,454 | 17,31,684 |
| 12. | ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ | 5672 | 3659 | 538 | 538 | 21,52,273 | 15,54,284 |
| 13. | ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ | 4603 | 2608 | 1494 | 1029 | 18,53,027 | 12,94,864 |
| 14. | పంజాబ్&సింద్ బ్యాంక్ | 2716 | 1027 | 1070 | 560 | 14,93,021 | 6,19,560 |
| 15. | పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 38970 | 25147 | 8490 | 5171 | 92,01,800 | 47,15,921 |
| 16. | ఎస్‌బిబిజె | 7590 | 2989 | 1880 | 1350 | 8,08,360 | 2,26,012 |
| 17. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ | 3941 | 3872 | 1504 | 1487 | 18,78,884 | 25,47,393 |
| 18. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా | 47622 | 18201 | 16691 | 9643 | 2,24,14,193 | 50,00,240 |
| 19. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూర్ | 3556 | 1980 | 697 | 438 | 8,41,910 | 6,27,633 |
| 20. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ పాటియాలా | 3612 | 1762 | 1030 | 630 | 5,04,700 | 3,99,837 |
| 21. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్ | 49 | 42 | 426 | 365 | 6,39,000 | 4,30,000 |
| 22. | సిండికేట్ బ్యాంక్ | 6380 | 3547 | 3358 | 2152 | 24,55,945 | 15,23,140 |
| 23. | యు.సి.ఒ. బ్యాంక్ | 17102 | 10198 | 5636 | 3881 | 34,07,505 | 23,03,399 |
| 24. | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 18667 | 7494 | 7650 | 4398 | 47,80,816 | 33,15,536 |
| 25. | యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 12671 | 9949 | 2065 | 2065 | 22,55,159 | 20,13,092 |
| 26. | విజయాబ్యాంక్ | 3170 | 2627 | 1013 | 798 | 5,36,071 | 3,47,329 |
| | **మొత్తం:** | **302753** | **164958** | **92667** | **60821** | **9,17,60,353** | **5,27,52,864** |

అనుబంధం–6

# కేంద్ర రంగ / కేంద్ర ప్రాయోజిత పథకాల పట్టిక

| క్ర సం. | మంత్రిత్వశాఖ/శాఖ | పథకాల సంఖ్య | | పథకం పేరు |
|---|---|---|---|---|
| 1. | సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ | 7 | 1. | ఎస్‌సి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనం |
| | | | 2. | ఎస్‌సి విద్యార్థులకు ప్రిమెట్రిక్ ఉపకారవేతనం |
| | | | 3. | పారిశుధ్య వృత్తుల వారి పిల్లలకు ప్రీమెట్రిక్ ఉపకార వేతనం |
| | | | 4. | ఎస్‌సి విద్యార్థుల ప్రతిభను పెంచడం |
| | | | 5. | ఒబిసిలకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనం |
| | | | 6. | ఉత్తమ శ్రేణి విద్యాపథకం |
| | | | 7. | రాజీవ్‌గాంధీ జాతీయ ఫెలోషిప్ |
| 2. | మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, ఉన్నతవిద్యా శాఖ | 3 | 1. | విశ్వవిద్యాలయాలు/ కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనం |
| | | | 2. | యుజిసి ఫెలోషిప్ పథకాలు |
| | | | 3. | ఎఐసిటిఇ ఫెలోషిప్ పథకాలు |
| 3. | మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, పాఠశాల విద్య మరియు సాక్షరతా విభాగం | 2 | 1. | జాతీయ మీన్స్ కమ్ మెరిట్ ఉపకారవేతనం |
| | | | 2. | మాధ్యమిక విద్యకు జాతీయ బాలికా ప్రోత్సాహ పథకం |
| 4. | గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ | 3 | 1. | పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతన పథకం |
| | | | 2. | ఉత్తమ శ్రేణి విద్యావ్యవస్థ |
| | | | 3. | రాజీవ్‌గాంధీ జాతీయ ఫెలోషిప్ |
| 5. | మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ | 3 | 1. | మెట్రిక్ ఉపకార వేతనం పథకం |
| | | | 2. | మౌలాన ఆజాద్ జాతీయ ఫెలోషిప్ |
| | | | 3. | మెరిట్ కం మీన్స్ ఉపకార వేతన పథకం |
| 6. | మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ | 2 | 1. | ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన (ఐజిఎంఎస్‌వై) |
| | | | 2. | ధనలక్ష్మీ పథకం |
| 7. | ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ | 1 | 1 | జననీ సురక్ష యోజన |
| 8. | కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వశాఖ | 5 | 1. | బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనం |
| | | | 2. | బీడీ కార్మికులకు గృహ రాయితీ |
| | | | 3. | బాల కార్మిక ప్రాజెక్టులోని ప్రత్యేక పాఠశాలల విద్యార్థులకు స్టయిఫండ్ |
| | | | 4. | శిక్షకుల స్టయిఫండ్ – ఎస్‌సి/ఎస్‌టి సంక్షేమం, ట్రైనింగ్ కం గైడెన్స్ అండ్ వృత్తి శిక్షణ |
| | | | 5. | ఎల్‌డబ్ల్యుఇ జిల్లాల్లో శిక్షకులకు స్టయిఫండ్ |
| | **మొత్తం** | **26** | | |

## బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్లు)కు ఆర్థిక సాయం అందించే పథకం

| | |
|---|---|
| స్వభావం సదుపాయం | డిమాండ్ / టర్మ్‌లోన్/ వర్కింగ్ కేపిటల్ |
| ఉద్దేశ్యం | ● కంప్యూటర్లు, విడిభాగాలు, ప్రింటర్లు, సామాను ఫిక్చర్లు మొ॥నవి.<br>● కార్యాలయం బాగు చేయడం కోసం<br>● వర్కింగ్ కేపిటల్ కొరకు<br>● ద్విచక్ర వాహనం కొనుగోలు |
| పరిమితి | ● సామగ్రి కొనుగోలు – రూ. 50,000 వరకు<br>● వర్కింగ్ కేపిటల్ – రూ. 25,000/– వరకు<br>● వాహన రుణం – రూ. 50,000/– వరకు |
| అర్హత | ఈ పథకం బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు) కోసం రూపొందించినది. ఆర్థిక సమ్మిళితత్వంలో భాగంగా బ్యాంకింగు సేవలు అందించడానికి బ్యాంకులతో ఒప్పందం చేసుకున్నవారు. వీరు కియోస్క్ ఆపరేటర్‌గా పనిచెయ్యవలసి ఉంటుంది.<br>వయస్సు : 18 నుంచి 60 సంవత్సరాలు |
| మార్జిన్ | 10% |
| ప్రణాళిక రుసుము | బ్యాంకు మార్గదర్శకాలు |
| పునః చెల్లింపు వ్యవధి | డిమాండు రుణం – ఇచ్చిన ఒక నెల తరువాత నుంచి గరిష్టంగా 35 సమాన వాయిదాలలో తిరిగి చెల్లించాలి.<br>టర్మ్ రుణం – ఇచ్చిన ఒక నెల తరవాత నుంచి గరిష్ఠంగా 65 వాయిదాలలో చెల్లించాలి.<br>ఓవర్‌డ్రాఫ్ట్ – 12 నెలలు – (పన్నెండు నెలలకోసారి సమీక్షతో) |
| పూచీపత్రాలు | ఎ. తగిన డిమాండు ప్రామిసరీ నోట్<br>బి. నెలకొల్పి, పనిచేస్తామనే నిబంధనతో కూడిన లేఖ<br>**సాధారణ పత్రాలు**<br>1. ధృవీకరణ బాధ్యతను ప్రకటించే లేఖ<br>2. వాహనం సంయుక్త హైపోథికేషన్ పత్రం<br>3. వాహన హైపోథికేషన్ పత్రం<br>4. 'సిజిటిఎంఎస్ఇ' బాధ్యత వహిస్తున్నట్టుగా ధృవీకరణ<br>5. బ్యాంకింగు మార్గదర్శకాల ప్రకారం మిగిలిన పత్రాలు |
| ఇతర రుసుములు | బ్యాంకు నియమాల ప్రకారం |
| ఇతర షరతులు | 1. ఓవర్ డ్రాఫ్ట్ ఖాతాను నెలకోసారి క్రెడిట్ బ్యాలెన్స్‌లోకి తీసుకురావాలి.<br>2. వడ్డీరేటును క్రెడిట్ రేటింగ్ నుంచి తీసివేసినా గాని రుణ రేటింగ్‌ను బ్యాంకు వర్తమాన మార్గదర్శకాల ప్రకారం చూడాలి.<br>3. అమల్లో ఉన్న మార్గదర్శకాల ప్రకారం తనిఖీ చెయ్యాలి. తనిఖీ నివేదికలను నమోదు చెయ్యాలి.<br>4. నిధుల వినియోగం సక్రమంగా జరిగిందని బ్యాంకు ధృవపరచుకోవాలి.<br>5. దరఖాస్తుదారు 'కెవైసి' ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.<br>6. అర్హమైన ఖాతాలన్నిటిని 'సిజిటిఎంఎస్ఇ' పరిధిలోకి తేవాలి.<br>7. వర్కింగ్ కేపిటల్ / టర్మ్ రుణం/ డిమాండు రుణానికి వర్తించే అన్ని షరతులు, నిబంధనలు వర్తిస్తాయి. |

| | |
|---|---|
| | 8. దరఖాస్తుదారు ఏ బ్యాంకు / ఆర్థిక సంస్థలో డిఫాల్టరు అయి ఉండరాదు<br>9. అతడు / ఆమె బిసి కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశంలో 3 ఏడేళ్ళకు పైగా నివసించి ఉండాలి.<br>10. బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) పని మానగానే అతడు / ఆమె మిగిలిన రుణం మొత్తాన్ని చెల్లించి వేయాలి.<br>11. ఈ పథకం కింద మంజూరు చేసే రుణం 'సిజిటిఎంఎస్ఇ' పథకంలోని షరతులు, నిబంధనలకు లోబడి ఉండాలి.<br>12. బ్యాంకుమిత్రకు టిఎస్‌పి/ బ్యాంకు ఇచ్చే పారితోషికం బ్యాంకు బిసి ఖాతాలో వెయ్యాలి. ఈ మేరకు యజమాని/ బ్యాంకు మిత్ర ప్రిన్సిపల్ నుంచి లేఖను తీసుకోవాలి. |
| ముందుగా పరిశీలించవలసినవి | 1. అతడు / ఆమె బ్యాంకు కోసం పని చేసే బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్ అయి ఉండాలి.<br>2. 'కెవైసి' మార్గదర్శకాలను క్షుణ్ణంగా పాటించాలి. తగిన విధమైన పరిశీలన/ గుర్తింపు కోసం దరఖాస్తుదారు ఇచ్చిన వివరాలను సక్రమమో కాదో తనిఖీ చేయడం చేయాలి. నివాస ధ్రువీకరణ కోసం సమర్పించిన పత్రాలు అంటే రేషను కార్డు / ఫోటో గుర్తింపు కార్డు/ పాన్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్సు ప్రతులను జాగ్రత్తగా అసలు పత్రాలను చూసి తనిఖీ చేయాలి. అసలు పత్రాలతో ప్రతులను పోల్చి చూసినట్లుగా సంబంధిత పత్రాలపై నమోదు చేసి, నివేదికను రికార్డులో ఉంచాలి.<br>3. దరఖాస్తుదారు గుర్తింపు ధ్రువీకరణకు సిబిల్ (సిఐబిఐఎల్) సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి.<br>4. రుణం మంజూరు చేసే ముందుగా దరఖాస్తుదారుకు చెప్పకుండా నివాస ప్రదేశంలో స్వతంత్రంగా పరిశీలించి, నివేదికను రికార్డు చెయ్యాలి.<br>5. వ్యాపార స్థలంలో బ్యాంకు సహాయంతో సౌలభ్యం లభించినట్లుగా సూచించే బ్యాంకు బోర్డును ఉంచాలి.<br>6. లింకు శాఖ బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంటు) చేసే లావాదేవీలను రోజువారీగా పర్యవేక్షిస్తూ సెటిల్మెంటు ఖాతాలో ఆర్థిక సమ్మిళితత్వ లావాదేవీలు తప్ప ఇతర లావాదేవీలు జరుగలేదని, నిధుల దురుపయోగం లేదని నిర్ధారించుకోవాలి. ఒకవేళ బ్యాంకుమిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఉద్యోగం వదిలిపెడితే, సెటిల్మెంటు ఖాతాలో ఉన్న మొత్తం క్రెడిట్ బ్యాలన్సును రుణ ఖాతాలకు బదిలీ చేసి అకౌంట్లు సెటిల్ చెయ్యాలి. రుణ ఖాతాను సెటిల్ చేయడానికి మరిన్ని నిధులు కావలసి వస్తే బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) నిధులను ఏర్పాటు చేసి మొత్తం రుణ ఖాతాలను సెటిల్ చేసెయ్యాలి. ఒకవేళ బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్) ఉద్యోగం వదిలినా డిఎల్/టిఎల్‌తో కొనసాగుతూ క్రమం తప్పక చెల్లింపులు చేయడానికి సిద్ధంగా ఉంటే మెరిట్లను పరిగణించి లింకు శాఖ దీనికి ఆమోదించవచ్చు. |
| అడ్వాన్సుల వర్గీకరణ | ప్లాంట్‌లో పెట్టిన పెట్టుబడి ఎంఎస్ఎంఇ & యంత్రాలు/ సామాను. |

# వ్యక్తుల ఆర్థిక సమ్మిళితత్వం, ఓవర్‌డ్రాఫ్ట్ ఖాతా తెరిచే దరఖాస్తు

తేది:----------

బ్యాంకు శాఖ -------------- గ్రామం/ పట్టణం ---------- జిల్లా --------- రాష్ట్రం ------------
మొదటి దరఖాస్తుదారు/ ఒకే దరఖాస్తుదారు:
పూర్తిపేరు, విడి అక్షరాలలో (పేరు, ఇంటిపేరు) : శ్రీ /శ్రీమతి / కుమారి ------------------------------------
తండ్రి/భర్త పేరు విడి అక్షరాలలో స్త్రీ ----------------- పుట్టిన తేదీ----/----/----- లింగం : పురుష/ స్త్రీ
వృత్తి : వ్యవసాయం / సర్వీసు / గృహిణి / వ్యాపారం / ఇతరం -----------------------
టెలిఫోన్ నెం --------- మొబైల్ నెం --------- ఇమెయిల్ ఐడి -------- రెండో దరఖాస్తుదారు / సంయుక్త **దరఖాస్తుదారు**:
పూర్తి పేరు, విడి అక్షరాలలో (పేరు, ఇంటిపేరు) శ్రీ /శ్రీమతి / కుమారి ------------------------------------
తండ్రి / భర్త పేరు విడి అక్షరాలలో : శ్రీ ---------- పుట్టిన తేది --------- లింగం: పురుష /స్త్రీ
వృత్తి : వ్యవసాయం / సర్వీసు / గృహిణి/ వ్యాపారం/ ఇతరం --------------------
టెలిఫోన్ నెం --------- మొబైల్ నెం --------- ఇమెయిల్ ఐడి --------
ఖాతా నిర్వహణకు సూచనలు ----------------------------------------------------
ప్రస్తుత చిరునామా ----------------------- పిన్ -------------- శాశ్వత చిరునామా:------------
-------------------------------- పిన్ ---------------------------

**కావలసిన ఇతర సదుపాయాలు (అవసరమైనచోట టిక్ పెట్టండి)**

| క్ర.సం. | వివరాలు | కావాలి | వద్దు | క్ర.సం. | వివరాలు | కావాలి | వద్దు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | పాస్‌బుక్ | | | 4. | రుపే కార్డు/ డెబిట్ కార్డు | | |
| 2. | ఇమెయిల్/పోస్టు ద్వారా ఖాతా స్టేటుమెంట్ | | | 5. | ఇంటర్నెట్ బ్యాంకింగ్ సదుపాయం | | |
| 3. | చెక్‌బుక్ | | | 6. | మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం | | |
| 7. | ఆధార్ సంఖ్యతో అనుసంధానం -------------------------------- | | | | | | |
| | అందుబాటులో ఉంటే ఓటర్ గుర్తింపు నెం. ------------------------- | | | | | | |

**నామ నిర్దేశం (నామినేషన్)**

| డిపాజిట్ | | | నియోజితుడు | | | | |
|---|---|---|---|---|---|---|---|
| డిపాజిట్ రకం | నిర్దిష్ట సంఖ్య | అదనపు వివరాలు | నియోజితుని (నామినీ)పేరు | నియోజితుని (నామినీ) చిరునామా | ఖాతాదారుతో సంబంధం | వయస్సు | నియోజితుడు (నామినీ) మైనర్ అయితే అతడి/ఆమె జనన తేదీ |
| | | | | | | | |
| | | | | | | | |

ఈ తేదీ నాటికి నియోజితుడు మైనర్ కనుక శ్రీ / శ్రీమతి /కుమారి -------------------------- చిరునామా --------------- వయస్సు ----------- వారిని నేను / మేము / మైనర్ చనిపోయిన పక్షంలో డిపాజిట్ చేసిన మొత్తాన్ని తీసుకొనడానికి నేను / మేము నియమిస్తున్నాము.

నేను/మేము బ్యాంక్ ఆఫ్ బరోడ పొదుపు ఖాతా షరతులకు నిబంధనలకు లోబడి ఉంటాము.

పై వివరాలను పరిశీలించడం జరిగింది. 1.----------------- 2.-----------------

బిజినెస్ కరస్పాండెంట్ (బిసి) పేరు దరఖాస్తుదారు(ల) సంతకము (లు)

సంతకం

నా కుటుంబ అత్యవసరాల కొరకు ఓవర్ డ్రాఫ్ట్ పరిమితి రూ. --------------- (రూ. -------------------------) మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో బ్యాంకు నిర్దేశించిన నిబంధనలకు లోబడి ఉంటాను. నా మొత్తం వార్షిక ఆదాయం అన్ని వనరుల నుంచి రూ. ---------------- నా ప్రధాన ఆదాయ మార్గం -----------------

**(దరఖాస్తుదారు సంతకం)**

**దరఖాస్తుకు వెనుకవైపు**

**కార్యాలయ ఉపయోగం కోసం మాత్రమే**

(ప్రాసెసింగ్ కం శాంక్షన్ మెమో)

శాఖ : ------------------ శాఖ ఆల్ఫా -------------------- పథకం కోడ్ : ఎస్‌బి124/150

ఖాతాదారు/ల పేరు/లు -------------------------------------------------------

| ఖాతా సంఖ్య | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

ఖాతాదారు ఐడి నెం. (గుర్తింపు సంఖ్య)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|

దరఖాస్తుదారు(లు)/ ప్రకటించిన వార్షికాదాయం వివిధ వనరుల నుంచి రూ. ----------------------- మంజూరైన ఓవర్‌డ్రాఫ్ట్ పరిమితి రూ. -------------------- (రూ. ---------------------------------)

వడ్డీ రేటు:- బేస్ రేటు + -----% కనీస వడ్డీరేటు -----------%

వ్యవధి : 12 నెలలు

పత్రాలు : 1 - డి పి నోట్; 2 - అప్పు తీసుకునే వారు హామీ కొనసాగిస్తామని సంతకం చేసిన లేఖ

సిఫారసు చేయబడింది　　　　　　　　　　　　　　　　　మంజూరు చేయబడింది

**ఇన్‌ఛార్జి**　　　　　　　　　　　　　　　　　**ముఖ్య/ సీనియర్ / శాఖా నిర్వహణాధికారి**

**పొదుపు ఖాతా విభాగం**

**దరఖాస్తుదారు(లు) సమర్పించవలసిన కెవైసి గుర్తింపు**

**ధ్రువపత్రాలు / పత్రాలు**

**(క్రింది రెండు పట్టికలలో బ్యాంకుకు ఆమోదయోగ్యమైన ఏదేని ఒక పత్రం)**

| | **పట్టిక -1** | | | **పట్టిక -2** | |
|---|---|---|---|---|---|
| **క్ర.సం.** | **(ఇటీవలి/తాజా పత్రాలు గుర్తింపుకోసం)** | **టిక్‌మార్కు** | **క్ర.సం.** | **(ఇటీవలి/తాజా పత్రాలు గుర్తింపుకోసం)** | **టిక్‌మార్కు** |
| 1. | ఫోటోతో డ్రైవింగ్ లైసెన్సు | | 1. | ఫోటోతో డ్రైవింగ్ లైసెన్సు | |
| 2. | ఎంఎన్‌ఆర్‌ఇజిఎ జాబ్ కార్డు | | 2. | టెలిఫోన్ బిల్లు, విద్యుత్తు బిల్లు, రేషన్ కార్డు | |
| 3. | ఓటరు గుర్తింపు కార్డు | | 3. | బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ (చిరునామాతో) ఎంఎన్‌ఆర్‌ఇజిఎ జాబ్ కార్డు | |
| 4. | పాన్‌కార్డు, ప్రభుత్వ ఐడి కార్డు | | 4. | బ్యాంకుకు నివాస చిరునామా రుజువునిచ్చే మరే పత్రమైనా | |
| 5. | 'ఆధార్' కార్డు | | 5. | ఆధార్ కార్డు, ఓటరు కార్డు | |
| 6. | ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మరే ఇతర ధ్రువపత్రమైనా | | 6. | వివాహితులైన స్త్రీలు భర్త చిరునామా ఇస్తే చాలు | |

**దరఖాస్తుదారు గుర్తింపు కోసం ఇచ్చిన పత్రాల వివరాలు:**

ఒకవేళ పైన చెప్పిన కెవైసి పత్రాలు లేని పక్షంలో బ్యాంకులో ప్రస్తుతం ఖాతా ఉన్న ఖాతాదారు (కనీసం ఆరు నెలల పాటు కెవైసి నిబంధనలతో ఖాతాను సంతృప్తికరంగా నిర్వహించినవారు) దరఖాస్తుదారుని పరిచయం చెయ్యాలి.

| | |
|---|---|
| పేరు | ఖాతా నెం. |
| చిరునామా | ఖాతా తెరిచిన తేదీ |
| | ఖాతాదారు ఐడి |
| ఇమెయిల్ | శాఖపేరు |
| మొబైల్ నెం. | ఖాతా స్వభావం ఎస్‌బి/సిఎ/సిసి/ఒడి |

శ్రీ / శ్రీమతి / కుమారి ---------------------- గత -------------- నెలలు / సంవత్సరాలుగా నాకు తెలుసునని, వారు ఖాతా తెరవడానికి దరఖాస్తులో తెలిపిన వృత్తిని, ఫోటోను చిరునామాను నాకు తెలిసినంతవరకు నిజమేనని ధ్రువీకరిస్తున్నాను.

**(పరిచయం చేసే వారి సంతకం)**

## మిషన్ విధాన ప్రణాళికలో ఆర్థిక సమ్మిళితత్వం పర్యవేక్షణకు, పని ప్రగతి పరిశీలనకు నియమితులైన పిఎస్‌బి నోడల్ అధికారుల పేర్లు

| క్ర. సం. | బ్యాంక్ పేరు | మేనేజింగ్ డైరెక్టర్ (ఎస్‌బిఐ) / ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | మేనేజింగ్ డైరెక్టర్ /ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇమెయిల్/సంప్రదించవలసిన చిరునామా |
|---|---|---|---|
| 1. | అలహాబాద్ బ్యాంక్ | శ్రీ జె.కె.సింగ్ ఖార్బ్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edk@allahabadbank.in<br>మొబైల్ : 8334030786<br>లాండ్‌లైన్: 033 22103637 |
| 2. | ఆంధ్రాబ్యాంక్ | శ్రీ ఎస్.కె. కాల్రా<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edsectt@andhrabank.co.in<br>మొబైల్ : 7702642222<br>లాండ్‌లైన్: 040 23240071<br>లాండ్‌లైన్: 040 23240079 |
| 3. | బ్యాంక్ ఆఫ్ బరోడా | శ్రీ బి.బి. జోషి<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | ed.bb@bankofbaroda.co<br>మొబైల్ : 8879973555<br>లాండ్‌లైన్: 022 66985800<br>ఫాక్స్: 022 26525746 |
| 4. | బ్యాంక్ ఆఫ్ ఇండియా | శ్రీ బి.పి. శర్మ<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | ed.sharma@bankofindia.co.in<br>మొబైల్ : 09920424254<br>లాండ్‌లైన్: 022 66685604 |
| 5. | బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | శ్రీ ఆర్.కె. గుప్త<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | ed@mahabank.co.in<br>మొబైల్ : 08698655556<br>లాండ్‌లైన్: 020 25535572 |
| 6. | కెనరా బ్యాంక్ | శ్రీ పి.ఎస్. రావత్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edscrt2@canarabank.com<br>pradyuman_shankar@canarabank.com<br>మొబైల్ : +919686568740<br>లాండ్‌లైన్: 080 22234280<br>080 22116918<br>ఫాక్స్ : 080 22293516 |
| 7. | సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | శ్రీ అనిమేష్ చౌహాన్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edanimesh@centralbank.co.in<br>మొబైల్ : 09167227788<br>లాండ్‌లైన్: 022 22025611 |
| 8. | కార్పొరేషన్ బ్యాంక్ | శ్రీ బిభాస్ కుమార్ శ్రీవాత్సవ<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edbks@corpbank.co.in<br>మొబైల్ : 9900019401 |
| 9. | దేనా బ్యాంక్ | శ్రీ త్రిష్ణ గుహ<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | trishna.guha@denabank.co.in<br>మొబైల్ : 9167002300<br>లాండ్‌లైన్: 022 26545793 |
| 10. | ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ | శ్రీ ఎస్.కె.వి. శ్రీనివాసన్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | s_srinivasan@idbi.co.in<br>మొబైల్ : 09821850501<br>లాండ్‌లైన్: 022 66552039(Direct)<br>022 22151244 |
| 11. | ఇండియన్ బ్యాంక్ | శ్రీ బి. రాజ్‌కుమార్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edsect@indianbank.co.in<br>మొబైల్ : 08754570880<br>లాండ్‌లైన్: 044 28134433 |
| 12. | ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ | శ్రీ అతుల్ అగర్వాల్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | agarwal@iobnet.co.in<br>మొబైల్ : 8939447777<br>లాండ్‌లైన్: 044 28524546 |

| | | | |
|---|---|---|---|
| 13. | ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ | శ్రీ సురేష్ ఎన్. పటేల్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | ed@obc.co.in<br>మొబైల్ : 8527207000<br>లాండ్‌లైన్: 0124 4126553<br>0124 4126554 |
| 14. | పంజాబ్ సింద్ బ్యాంక్ | శ్రీ కిషోర్ సాంసి<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | kishoresansi@psb.co.in<br>మొబైల్ : 08130443335 |
| 15. | పంజాబ్ నేషనల్ బ్యాంక్ | డా. రామ్ ఎస్. సంగపురె<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | ed2@pnb.co.in<br>మొబైల్ : 9810995274<br>లాండ్‌లైన్: 011-26184044 |
| 16. | ఎస్‌బిబిజె | శ్రీ ఎస్. వెంకటరామన్<br>సిజిఎం (ఆర్‌బి) | cgmrb@sbbj.co.in<br>మొబైల్ : 9571888800<br>లాండ్‌లైన్: 0141-5101257 |
| 17. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ | శ్రీ వి. విశ్వనాథన్<br>సిజిఎం (ఆర్‌బి) | sbhcgm2@sbhyd.co.in<br>మొబైల్ : 09945281003<br>లాండ్‌లైన్: 040-23387268<br>040-23387267 |
| 18. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా | డా. ఎం.జి. వైద్యన్<br>డిప్యూటీ ఎండి (ఆర్‌ఎస్) | dmd.rsnbg@sbi.co.in<br>మొబైల్ : 7738456300<br>లాండ్‌లైన్: 022 22741920 |
| 19. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూర్ | శ్రీ కళ్యాణ్ ముఖర్జీ<br>సిజిఎం | cgmrb@sbm.co.in<br>మొబైల్ : 9900039870<br>లాండ్‌లైన్: 080-22251570 |
| 20. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ పాటియాలా | శ్రీ ఎస్. విజయ్‌కుమార్<br>సిజిఎం (ఆర్‌బి) | cgmnb@sbp.co.in<br>మొబైల్ : 08427806666<br>లాండ్‌లైన్: 0175-2209400 |
| 21. | స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కోర్ | శ్రీ సంజీవ్ క్రిష్ణన్<br>(చీఫ్ జనరల్ మేనేజర్-ఆర్‌బి) | sbtcgm@sbt.co.in<br>మొబైల్ : 09567877935<br>లాండ్‌లైన్: 0471-2358139 |
| 22. | సిండికేట్ బ్యాంక్ | శ్రీ టి.కె. శ్రీవాత్సవ<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | coedsec@syndicatebank.co.in<br>లాండ్‌లైన్: 22375706<br>మొబైల్: 07259533888 |
| 23. | యుకో బ్యాంక్ | శ్రీ జె.కె. గార్గ్<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edsec.calcutta@ucobank.co.in<br>మొబైల్ : 08902497848<br>లాండ్‌లైన్: 033 44557830 |
| 24. | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | శ్రీ కె. సుబ్రహ్మణ్యం<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | ed@unionbankofindia.com<br>మొబైల్ : 09167570144<br>లాండ్‌లైన్: 22896903 |
| 25. | యునైటడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | శ్రీ సంజయ్ ఆర్య<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edubi@unitedbank.co.in<br>మొబైల్ : 9163012000<br>లాండ్‌లైన్: 033 22623268/3269 |
| 26. | విజయాబ్యాంక్ | శ్రీ బి.ఎస్. రామారావు<br>ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ | edsecretariat2@vijayabank.co.in<br>మొబైల్ : 09740377222<br>లాండ్‌లైన్: 080 25594412<br>ఫాక్స్ : 080 25584201 |
| 27. | భారతీయ మహిళా బ్యాంకు | శ్రీ అజిత్‌కుమార్<br>జనరల్ మేనేజర్ | ajit.kumar@bmb.co.in<br>మొబైల్ : 09873134400 |



ప్రధానమంత్రి జన-ధన్ యోజన

మేరా ఖాతా భాగ్య విధాత

